ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698



తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

శుక్రవారం 05.09.2025 | సంపుటి :12 సంచిక : 47 | పేజీలు :12 వెల : రూ. 4/-

RNI NO.TELTEL / 2013 /50370






హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్




## సింగరేణికి ఫైవ్‌స్టార్ రేటింగ్

హైదరాబాద్,(జనంసాక్షి): ఉత్తమ ప్రమాణాలు పాటిస్తున్న కంపెనీగా ఉన్న సింగరేణి గత ఆర్థిక సంవత్సరానికి జాతీయ స్థాయిలో 4 బొగ్గు గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్‌ను కై-వసం చేసుకుంది. దీనికి సంబంధించిన కార్యక్రమం గురువారం

మిగతా 2లో..




## ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ విడుదల

**24వ ర్యాంక్ సాధించిన ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** వ్యవసాయ అనుబంధ ఉద్యాన, పశు వైద్య విశ్వవిద్యాలయాల పనితీరు మెరుగుపడుతోంది. ఈ ఏడాది జాతీయ స్థాయి ర్యాంకింగ్‌ల్లో తెలుగు రాష్ట్రాల వ్యవసాయ విశ్వవిద్యాలయాల పని

మిగతా 2లో..




## మద్రాస్ ఐఐటీ ఏడోసారి టాప్‌లో..

**ఎన్ఐఆర్ఎఫ్ జాబితా విడుదల..**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ 2025ను కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ విడుదల చేశారు. ద ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మద్రాస్ ఈ ఏడాది కూడా పలు ర్యాంకులు

మిగతా 2లో..



## ఉత్తమ అధ్యాపకులకు అవార్డులు

**ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం**

**హైదరాబాద్,(జనంసాక్షి):** తెలంగాణ వ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాలు, అనుబంధ ప్రభుత్వ డిగ్రీ

మిగతా 2లో..

# ప్రభుత్వం ఆదుకుంటుంది

"వందేళ్లలో ఎప్పుడూ కామారెడ్డిలో ఇంతటి వర్షపాతం నమోదు కాలేదు. స్థానిక ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు పరిస్థితులను వివరించిన తర్వాత వెంటనే ఇక్కడకు రావాలని అనుకున్నాం. కానీ వాతావరణ పరిస్థితుల వల్ల మెదక్‌లోనే అధికారులతో సహాయక చర్యలపై ఆరా తీశాం. వరదలకు మైనర్, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు దెబ్బతిన్నాయి. మీ కష్టాలను, జరిగిన నష్టాలను చూడటానికే ఇక్కడికి వచ్చాను. శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చేయాలి. వరదల్లో చనిపోయిన వారికి రూ.5 లక్షలు పరిహారం, పశు సంపద, పంటను కోల్పోయిన వారికి కూడా సాయం చేస్తాం." - ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

## వరద బాధితులకు సీఎం రేవంత్ రెడ్డి భరోసా

- నాకు కొడంగల్ ఎంతో కామారెడ్డి కూడా అంతే
- ఇళ్లు కోల్పోయిన వారికి కొత్త ఇళ్లు కట్టిస్తాం
- నష్టపోయిన రైతులను ఆదుకుంటాం
- జలమయమైన కామారెడ్డి వరదప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ముఖ్యమంత్రి రేవంత్



**కామారెడ్డిలో ఇటీవలి భారీ వర్షాలకు సంభవించిన వరదలకు దెబ్బతిన్న ప్రాంతాల్లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్, పొంగులేటి, మహేశ్‌కుమార్**

కామారెడ్డి ప్రతినిధి(జనంసాక్షి): నేను ఆనాడు చెప్పా.. ఈనాడు చెబుతున్నా.. నా సొంత నియోజకవర్గం కొడంగల్ కు ఎంత సాయం చేస్తానో.. కామారెడ్డికి అంతే సాయం చేస్తానన్నారు సీఎం రేవంత్ రెడ్డి. కామారెడ్డి తనకు సొంత నియోజకవర్గం లాంటిదని సీఎం చెప్పారు. ఇటీవల కురిసిన భారీవర్షానికి కామారెడ్డి జిల్లా అతలాకుతలం అయిన విషయం తెలిసిందే. భారీ వరదకు కామారెడ్డిలోని పలు కాలనీలు నీట మునిగాయి. వేల ఎకరాల పంట వరదలకు కొట్టుకుపోయింది. వర్షం, వరదలతో అల్లాడిపోయిన వరద బాధితులను పరామ ర్శించేందుకు గురువారం సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి జిల్లాలో పర్యటించారు. వరదలకు పూర్తిగా జలమయ మైన జీఆర్ కాలనీని సందర్శించారు సీఎం రేవంత్. ఈ సందర్భంగా వరద బాధితులతో మాట్లాడి.. వారి సాదకబాదకాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భారీ వర్షం, వరదలతో కామారెడ్డి జిల్లా ప్రజలు ఇబ్బందులు పడ్డారని అన్నారు. సమస్యను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చామని.. అధికారులు అప్రమత్తంగా ఉండటం వల్లే ఆస్తినష్టం జరిగినా ప్రాణనష్టం తగ్గించగలిగామన్నారు. వరదలు రాగానే క్షేత్రస్థాయికి వెళ్లాల్సిందిగా ఇంచార్జ్ మంత్రి సీతక్కను, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ షెట్కర్‌తో పాటు- స్థానిక ఎమ్మెల్యేలను ఆదేశించానని.. ఎప్పటికప్పుడు అధికారులకు సూచనలు చేశానని చెప్పారు. అయినప్పటికీ ప్రత్యక్షంగా మీ సమస్యలు తెలుసుకోవాలని

మిగతా 2లో..

## నష్టానికి సంబంధించి నివేదికలు సిద్ధం చేయాలి

- కేంద్రం నుంచి సాయం అందేలా చూడాలి
- కామారెడ్డి వరదల్లో అధికారుల కృషి ప్రశంసనీయం
- యూరియా కోసం పడిగాపులు పడకుండా చూడండి
- కామారెడ్డిలో అధికారులతో సీఎం రేవంత్ సమీక్ష

2లో..





## బీహార్‌లో జస్టిస్ సుదర్శన్ రెడ్డికి బ్రహ్మరథం

- వివిధ పార్టీల మద్దతు.. పాట్నాలో అపూర్వ స్వాగతం
- భారీగా హాజరైన ఇండియా కూటమి నేతలు
- ఉపరాష్ట్రపతి ఎన్నిక ఓ భావజాల యుద్ధంగా పునరుద్ఘాటన

పాట్నా, సెప్టెంబర్ 4 (జనంసాక్షి) : ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి దేశవ్యాప్తంగా ప్రచారాన్ని ముమ్మరం చేశారు. అందులో భాగంగా వివిధ రాష్ట్రాల్లో పర్యటించి అన్ని పార్టీల ఎంపీల మద్దతు కోరిన ఆయన.. గురువారం బీహార్ రాష్ట్రంలో పర్యటించారు. పాట్నాకు చేరుకున్న ఆయనకు బీహార్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ కృష్ణ అల్లవారు, బీహార్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్ కుమార్ రామ్, కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకుడు డాక్టర్ షకీల్ అహ్మద్ ఖాన్, ఇతర సీనియర్ నాయకులు సహా ఇండియా కూటమికి చెందిన పలువురు సుదర్శన్‌రెడ్డికి హృదయపూర్వకంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జస్టిస్ బీఎస్ రెడ్డి మాట్లాడుతూ.. ఉపరాష్ట్రపతిగా తాను ఎన్నికైతే రాజ్యాంగాన్ని పరిరక్షిస్తానని అన్నారు. నేడు ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని, ఐక్యంగా దీన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని గుర్తుచేశారు.

మిగతా 2లో..



# వరదలతో నష్టం.. రూ.5వేల కోట్లు

**కేంద్రం ప్రభుత్వం విపత్తు నిధులు మంజూరు చేయాలి**





**తెలంగాణలో వరదలు జాతీయ విపత్తుగా ప్రకటించాలి • అమిత్ షాను కోరిన భట్టి, తుమ్మల**

**పామాయిల్‌పై సుంకాల తగ్గింపుతో రైతులకు తీవ్ర నష్టం • నిర్మలా సీతారామన్ వివరణ**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** ఇటీవలి వర్షాలు వరదలను జాతీయ విపత్తుగా గుర్తించి తగన సాయాన్ని అందించాలని కేంద్రాన్ని తెలంగాణ ప్రభుత్వం కోరింది. ఈ మేరకు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, నిర్మాలా సీతారామన్‌లను కలిసి వినతి పత్రాలు సమర్పించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. ఇటీవల రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురిసిన వర్షాలు, పంట నష్టం గురించి అమిత్ షాకు వీరు వివరించారు. ఆగస్టు 25-28 మధ్య కురిసిన వర్షాలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. తక్షణ, అత్యవసర మరమ్మతులకు నిధులు ఇవ్వాలని కోరారు. పంటలు, ప్రజల ఆస్తులు, రహదారులు, చెరువులకు జరిగిన నష్టంపై వివరణ ఇచ్చారు. దాదాపు రూ. 5,018 కోట్ల విలువైన నష్టం జరిగిందని, రాష్ట్రానికి విపత్తు నిధులు మంజూరు చేయాలని కేంద్ర హోం మంత్రిని కోరారు. గతేడాది సెప్టెంబర్‌లో వరదల వల్ల రూ. 11,713 కోట్ల నష్టం జరిగితే.. రూ. 416.80 కోట్లు మాత్రమే ఇచ్చారని పేర్కొన్నారు. కేంద్రం మరిన్ని విపత్తు నిధులు ఇచ్చి రాష్ట్రాన్ని

మిగతా 2లో..

**మరి ఇంతకాలం బాదిన సంగతేంది?**

# జీఎస్టీ తగ్గింపుతో దీపావళి ముందే వచ్చింది

- జీఎస్టీ 2.0 దేశాభివృద్ధికి డబుల్ డోస్
- మరింత ముందుగానే ఆత్మనిర్భర భారత్
- స్వదేశీ వస్తు వినియోగం, మేడిన్ ఇండియాను విద్యార్థి దశలోనే నేర్పాలి
- ఉపాధ్యాయులకు సూచించిన ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** జీఎస్టీ 2.0 దేశాభివృద్ధికి డబుల్ డోస్ అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఈ సంస్కరణలతో మరింత ముందుగానే ఆత్మనిర్భర భారత్ సాకారం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఢిల్లీలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికైన వారితో సమావేశమైన ప్రధాని మోదీ, టీచర్లు విద్యాబుద్ధులు నేర్పడమే కాకుండా విద్యార్థుల భవిష్యత్తుకు దారి చూపాలని సూచించారు. స్వదేశీ వస్తు వినియోగం, మేడిన్ ఇండియాను విద్యార్థి దశలోనే నేర్పాలని ఉపాధ్యాయులకు సూచించారు. జీఎస్టీ శ్లాబ్‌ల హేతుబద్ధీకరణతో వ్యాపార నిర్వహణ సులభతరమై, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. వోకల్ ఫర్ లోకల్ నినాదాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని ప్రజలను కోరారు. దేశీయ ఉత్పత్తుల వినియోగంతో దేశ రూపురేఖలు మారిపోతాయని ప్రధాని తెలిపారు. స్వదేశీ డే, స్వదేశీ వీక్ ను పండుగగా నిర్వహించుకోవాలని ప్రధాని మోదీ చెప్పారు.



## ఉగ్రవాదంపై పోరాడుతున్నాం


**సింగపూర్ ప్రధానితో భేటీలో మోదీ**

**సింగపూర్(జనంసాక్షి):** ఉగ్రవాదంపై సింగపూర్ తో కలిసి భారత్ పోరాడుతోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. గురువారం ఆ దేశ ప్రధాని లారెన్స్ వాంగ్

మిగతా 2లో..

# ఉక్రెయిన్‌పై యుద్ధం ఆపేందుకే భారత్‌పై సుంకాలు

- ఇరు దేశాల మధ్య శాంతిని నెలకొల్పేందుకే ఈ చర్యలు
- టారీఫ్‌లు విధించడం వల్లే అమెరికా ఆర్థికంగా ముందంజలో ఉంది
- సుప్రీంకోర్టుకు తెలిపిన ట్రంప్



**వాషింగ్టన్(జనంసాక్షి):** ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధాన్ని ఆపి.. ఇరు దేశాల్లో మధ్య శాంతిని నెలకొల్పేందుకు తాను భారత్‌పై టారిఫ్‌లు విధించినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశ సుప్రీంకోర్టుకు తెలిపారు. సుంకాలు విధించడం వల్లే దేశం ఆర్థికంగా ముందంజలో ఉంది.. లేదంటే అంతం అవుతుందని బదులిచ్చారు. భారత్‌తో పాటు ప్రపంచంలో పలు దేశాలపై 1977 ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ ఎకనామిక్స్ పవర్స్ యాక్ట్ నిబంధనలకు మించి ఎక్కువ మొత్తంలో టారిఫ్‌లు విధించడాన్ని క్రిందికోర్టు తప్పుబట్టింది. దీంతో ఆ కేసు సుప్రీంకోర్టులో విచారణకు వచ్చింది. టారిఫ్‌లపై ట్రంప్ ప్రభుత్వం తరుపున సొలిసిటర్ జనరల్ జాన్ సౌర్ తన వాదనల్ని వినిపిస్తున్నారు. తనవాదనల్లో ఉక్రెయిన్‌లో శాంతి కోసం మా ప్రయత్నాల్లో కీలకమైన అంశం. ఉక్రెయిన్‌లో రష్యా యుద్ధం కొనసాగడానికి కారణం భారత్. భారత్.. రష్యా నుంచి చమురును కొనుగోలు చేస్తుంది. అమ్మకాల ద్వారా వచ్చిన నిధుల్ని యుద్ధం కోసం ఖర్చు పెడుతున్నారు. ఇది ఏమాత్రం సమంజసం కాదు. అందుకే రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకుగాను భారత్‌పై

మిగతా 2లో..


## సుంకాలపై ట్రంప్ తీరు సరికాదు

**ఇది కాలం చెల్లిన వలసవాద విధానం**

**అమెరికా టారీఫ్‌లపై పుతిన్ అసహనం**

**బీజింగ్,సెప్టెంబర్4(జనంసాక్షి):** భారత్, చైనాలకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అండగా నిలిచారు. అమెరికా విధిస్తున్న సుంకాలను పరోక్షంగా వ్యతిరేకించారు. ఇరు దేశాలపై అమెరికా అవలంబిస్తున్న ట్రేడ్ టారిఫ్స్ ను పుతిన్ తీవ్రంగా ఖండించారు. ఇటువంటి చర్యలు కాలం చెల్లిన వలసవాద మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తాయని ఆయన అన్నారు. చైనాలో తన నాలుగు రోజుల పర్యటన తర్వాత పుతిన్ మీడియాతో

మిగతా 2లో..






## కన్నతండ్రే కాలయముడు

**ముగ్గురు పిల్లలపై పెట్రోల్ పోసి నిప్పంటించి ఆపై తానూ ఆత్మహత్య చేసుకున్న తండ్రి**

**నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలంలో విషాదం ఘటన**

10లో..

## ఈ మాత్రం మార్పులకు ఇన్నేళ్లా..?

**జీఎస్టీ సంస్కరణలపై కాంగ్రెస్ విమర్శలు**



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** వస్తుసేవల పన్నుపై కేంద్ర ప్రభుత్వం ఇన్నాళ్లూ తప్పుదోవలో వెళ్లిందని కేంద్ర మాజీ మంత్రి చిదంబరం విమర్శించారు. ఆ తప్పును గ్రహించి తాజాగా యూటర్న్ తీసుకుందని అన్నారు. ఈనెల 22 నుంచి 5, 18 శాతాల శ్లాబులు తీసుకొస్తున్నామని ఎన్డీయే ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో చిదంబరం స్పదించారు.

మిగతా 2లో..




2లో..

## గ్రోమోర్ సెంటర్‌పై రైతుల దాడి

## మైనర్‌పై అత్యాచారం.. నిందితుడికి 22 ఏళ్ల జైలు

**నల్గొండ బ్యూరో(జనంసాక్షి):** మైనర్‌పై అత్యాచారం కేసులో నిందితుడికి నల్గొండ కోర్టు 22 ఏళ్ల జైలు శిక్ష విధించింది. 11 ఏళ్ల బాలికపై నిందితుడు తిప్పర్తి యాదయ్య అత్యాచారం చేశాడు. దీనిపై 2016 లో చండూరు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. 2018 నుంచి

మిగతా 2లో..

## ఉత్తమ అధ్యాపకులకు అవార్డులు

కళాశాలల్లో విశేష సేవలు అందించిన 60 మంది అధ్యాపకులకు తెలంగాణ ప్రభుత్వం అవార్డులు ప్రకటించింది. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి నలుగురు, కాకతీయ యూనివర్సిటీ, శాతవాహన వర్సిటీ, పాలమూరు వర్సిటీ, మహాత్మాగాంధీ వర్సిటీ, వీరనారి చాకలిఐలమ్మ మహిళా వర్సిటీ, డా.బి.ఆర్.అంబేద్కర్ వర్సిటీల నుంచి ఒక్కొక్క అధ్యాపకుడి చొప్పున అవార్డులకు ఎంపికయ్యారు. వీరితోపాటు రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీలు, అనుబంధ కళాశాలల్లో విధులు నిర్వర్తిస్తున్న అధ్యాపకులు ఉన్నారు. ఈ మేరకు అవార్డులకు ఎంపికైనవారి జాబితాను ప్రభుత్వ కార్యదర్శి యోగితా రాణా విడుదల చేశారు. మరోవైపు పాఠశాల విద్యాశాఖకు సంబంధించి 49 మందిని ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ప్రభుత్వం ఎంపిక చేసింది. వీరిలో జీహెచ్‌ఎమ్/ ప్రిన్సిపాల్‌లు 10 మంది, స్కూల్ అసిస్టెంట్లు, పీడీలు, ఎల్‌ఎఫ్‌ఎల్‌లు 21 మంది, ఎస్‌జీటీ, పీఈటీ, లాంగ్వేజ్ పండిట్‌లు, టీజీటీలు 12 మంది, ఎయిడెడ్ స్కూల్ టీచర్లు ముగ్గురు, మోడల్ స్కూల్ టీచర్లు ఇద్దరు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ నుంచి ఒకరు ఉన్నారు.

## ఉగ్రవాదంపై పోరాడుతున్నాం

న్యూఢిల్లీలో ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. ఈ సమావేశం సందర్భంగా ఇరు దేశాల సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని విస్తరించేందుకు అవసరమైన రోడ్‌మ్యాప్‌ను విడుదల చేశారు. ప్రస్తుతం ఉన్న భౌగోళిక రాజకీయ ఒడిదొడుకులను తట్టుకోవడానికి ఇరు దేశాల సంబంధాలు మరింత బలోపేతం కావాల్సిన విషయాన్ని లారెన్స్ వాంగ్ నొక్కి చెప్పారు. ఇక ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ ఉగ్రవాదంపై ఇరు దేశాలకు . సమష్టిగా టెర్రరిజంపై పోరాడటం మానవత్వాన్ని నమ్మే ప్రతిదేశం విధి అని రెండు దేశాలు బలంగా విశ్వసిస్తున్నాయని చెప్పారు. సమష్టిగా విశ్వసించే విలువలే పునాదిగా ఇరుదేశాల సంబంధాలు ఉన్నట్లు మోదీ పేర్కొన్నారు. ఇదే పరస్పర ప్రయోజనాలను, శాంతి, సుసంపన్నతకు అవసరమైన సమష్టి దార్శనికత అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా భారత్–సింగపూర్ మధ్య పలు ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. డిజిటల్ అసెట్ ఇన్నోవేషన్‌పై భారత ఆర్‌బీఐ, మానిటరీ అథారిటీ ఆఫ్ సింగపూర్ మధ్య అగ్రిమెంట్ జరిగింది.

## మద్రాస్ ఐఐటీ ఏడోసారి టాప్‌లో

సంపాదించి అగ్రస్థానంలో నిలిచింది. 'ఓవరాల్' కేటగిరీలో వరుసగా ఏడోసారి టాప్ ర్యాంక్ దక్కగా.. ఇంజినీరింగ్ విభాగంలో వరుసగా 10వ ఏడాది తొలి స్థానం సంపాదించుకున్నట్లు విద్యాసంస్థ ప్రతినిధులు తెలిపారు. ఆవిష్కరణల విభాగంలో గతేడాది రెండో స్థానం రాగా.. ఇప్పుడు నంబర్ వన్ స్థానం దక్కించుకొంది. ఈ ఏడాది కొత్తగా ప్రవేశపెట్టిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాల కేటగిరీలోనూ ఐఐటీ మద్రాస్ పైచేయి సాధించింది. 'నిరంతరం టాపర్‌గా నిలవడం సమష్టి, సమన్వయ, బృంద కృషికి దక్కిన ఫలితం. ఇంతటి అద్భుతమైన బృందం మాకు ఉండటం భగవంతుడి దయ. మేమంతా వికసిత్ భారత్ 2047 లక్ష్యసాధనకు కృషి చేస్తాం' అని ఐఐటీ మద్రాస్ ప్రొఫెసర్ వి.కామకోటి తెలిపారు.

## ఈ మాత్రం మార్పులకు ఇన్నేళ్లా..?

'జీఎస్టీ హేతుబద్ధీకరణ, రేట్లు– తగ్గించడాన్ని స్వాగతిస్తున్నాం. కానీ, ఈ నిర్ణయం తీసుకోవడానికి 8 ఏళ్లు పట్టడం చాలా ఆలస్యమేనని పేర్కొన్నారు. జీఎస్టీ రూపకల్పన సరిగా లేదని కాంగ్రెస్ సహా పలువురు ఆర్థికవేత్తలు గతంలోనే ప్రశ్నించారని వ్యాఖ్యానించారు. మధ్యతరగతి, పేద ప్రజలు ఈవిషయంపై గొంతెత్తినా ప్రభుత్వం వినిపించుకోలేదని ఆరోపించారు. జీఎస్టీ ఎల్లప్పుడూ 'గుడ్ అండ్ సింపుల్ ట్యాక్స్'లా ఉండాలని చిదంబరం ఆకాంక్షించారు. తాజా నిర్ణయంతో పేద, మధ్యతరగతి వర్గాలకు కొంత ఉపశమనం లభిస్తుందని అభిప్రాయపడ్డారు.

# ప్రభుత్వం ఆదుకుంటుంది



ఇక్కడికి వచ్చానన్నారు. పూర్తి స్థాయి వరద నష్టంతో పాటు– మళ్లీ ఇలాంటి విపత్కర పరిస్థితులు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించానని తెలిపారు. మీ సమస్యల పరిష్కారానికి వంద శాతం ప్రభుత్వం కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు. వరదల్లో కొట్టుకుపోయిన విద్యార్థుల పుస్తకాలు, ఇతర సామాగ్రిని అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మరణించిన వారి కుటుంబాలకు రూ.5 లక్షలు, పశు సంపదను కోల్పోయిన వారికి సాయం అందించాలని అధికారులను ఆదేశించారు. ధైర్యంగా ఉండండి.. ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని వరద బాధితులకు భరోసా కల్పించారు. భారీ వర్షాలు, వరదల కారణంగా ఇండ్లు కూలిపోయిన వాళ్లకు ఇండ్లిస్తామని హామీ ఇచ్చారు. కామారెడ్డిలోని ఏ కాలనీ, హౌసింగ్ బోర్డ్ కాలనీలో వరద ప్రభావం ఎక్కువగా ఉందని పరిశీలనలో సీఎం గుర్తించారు. తాము పరామర్శించుడు మాత్రమే కాదని సాయం చేస్తామని వరద బాధితుల్లో సీఎం ధైర్యం నింపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సమస్యలన్నీ వంద శాతం పరిష్కరిస్తామని చెప్పారు. ప్రైవేట్ స్కూల్ పిల్లలు నష్టపోయి ఉంటే ఆదుకుంటామని అన్నారు. వందేళ్లలో రానంత వరద వచ్చిందని, ఆదుకుంటామని సీఎం హామీ ఇచ్చారు. కష్టాల్లో ఉన్నప్పుడు ప్రజలకు నాయకులు తోడుగా ఉండాలని, భారీ వరదలకు పోచారం ప్రాజెక్టు తట్టుకుని నిలబడి మిమ్మల్ని కాపాడిందని వరద బాధితులను ఉద్దేశించి సీఎం రేవంత్ ప్రసంగించారు. పంట నష్టంపై నివేదిక రాగానే ఆర్థిక సాయం అందిస్తామని సీఎం రేవంత్ రైతులకు హామీ ఇచ్చారు. బుడిగిడ గ్రామంలో వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను సీఎం పరిశీలించారు. లింగంపేట దగ్గర వరదకు కొట్టుకుపోయిన బ్రిడ్జిని సీఎం పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణానికి పూర్తి స్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. వరద నష్టంపై అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించనున్నారు. బ్రిడ్జిల నిర్మాణంపై నివేదికలు తయారుకు ఆదేశం వందేళ్లలో ఎప్పుడూ రానంత వరద ఈ ఏడాది వచ్చిందని.. తమ ప్రభుత్వం బాధితులను కచ్చితంగా ఆదుకుంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భరోసా కల్పించారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ బాధితులకు అండగా నిలిచి ఆస్తి, ప్రాణ నష్టం జరుగ కుండా చూశారని చెప్పుకొచ్చారు. కష్టం వచ్చినప్పుడు అండగా ఉండే వారే నాయకులని తెలిపారు. బాధితులకు అండగా ఉండి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందించారు. కష్టాల్లో ఉన్నప్పుడు ప్రజలకు తోడుగా ఉండాలని నాయకులకు సూచించారు. గురువారం కామారెడ్డి జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. భారీ వర్షాలతో నష్టపోయిన ప్రాంతాలను పరిశీలించి బాధితులకు ధైర్యం చెప్పారు. బురుగిద్ద వద్ద ఇసుక మేటలు వేసిన పొలాలను ముఖ్యమంత్రి పరిశీలించారు. ఈ క్రమంలో తమకు జరిగిన నష్టాన్ని రైతులు వివరించారు. అలాగే, లింగంపేట్‌లో బ్రిడ్జి పరిస్థితిని పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణానికి పూర్తిస్థాయి ప్రణాళికలు రూపొందించాలని సీఎం ఆదేశించారు. బ్రిడ్జి కమ్ చెక్‌డ్యామ్ తరహాలో నిర్మించేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. వరదలకు మైనర్, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు దెబ్బతిన్నాయి. పోచారం ప్రాజెక్టు వరదలకు తట్టుకుని నిలబడి మిమ్మల్ని కాపాడింది. తక్షణమే తాత్కాలిక మరమ్మతులు చేశాం. ప్రత్యక్షంగా మీ కష్టాలను, జరిగిన నష్టాలను చూడటానికే ఇక్కడకు వచ్చాం. శాశ్వత పరిష్కారం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించాం. పంటపొలాల్లో ఇసుక మేటలు తొలగించడానికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తాం. పంట నష్టపరిహారం అందిస్తాం. రోడ్లు, ప్రాజెక్టులను మరమ్మతులు చేసేందుకు అధికారులు అంచనాలు రూపొందించాలి. అన్ని సమస్యలు పరిష్కరించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. క్షేత్రస్థాయిలో పర్యటించి అధికారులు పూర్తిస్థాయిలో వరద నష్టాన్ని అంచనా వేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. లింగంపేట మండలంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి ప్రస్తుత పరిస్థితిపై ఆరా తీశారు. కుర్దులో వరదలకు దెబ్బతిన్న ఆర్‌అండ్‌బీ వంతెనను పరిశీలించారు. వరదల సమయంలో వంతెన పరిస్థితిపై ఏర్పాటు– చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించి అధికారులతో మాట్లాడారు. తాత్కాలిక మరమ్మతులతో సరిపెట్టకుండా వంతెన నిర్మాణానికి పూర్తిస్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా బ్రిడ్జ్ కమ్ బ్యారేజీ లేదా బ్రిడ్జ్ కమ్ చెక్‌డ్యామ్ తరహాలో నిర్మించేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలన్నారు. పూర్తిస్థాయి అంచనాలతో వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

## నష్టానికి సంబంధించి నివేదికలు సిద్ధం చేయాలి

**కామారెడ్డి(జనంసాక్షి):** వరదలు, విపత్తుల సమయంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఇటీవల కురిసిన వర్షం, వరదలతో కామారెడ్డి జిల్లాకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. పంటలకు, ఆస్తులకు తీవ్ర నష్టం చేకూరిందన్నారు. గురువారం సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి జిల్లాలో పర్యటించారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి కామారెడ్డి వణికిపోయిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కామారెడ్డి జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించడంతో పాటు వరద బాధితులను సీఎం రేవంత్ పరామర్శించారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించి.. పంట, ఆస్తి నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్‌లో మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ప్రభుత్వ యంత్రాంగం వెంటనే స్పందించడం ద్వారా వరదల వల్ల ఎక్కువ నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నామని చెప్పారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, స్థానిక యంత్రాంగం సహాయక చర్యల్లో పాల్గొన్నాయని తెలిపారు. సమస్య వచ్చినప్పుడు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వరదలతో నష్టపోయిన అన్ని నియోజకవర్గాలకు సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ రూల్స్ ప్రకారం వరద నష్టం వివరాలను నమోదు చేయాలని అధికారులకు సూచించారు. పాఠశాలలు, వైద్యం, ప్రాజెక్టులపై ప్రణాళిక ప్రకారం పని చేయాలని చెప్పారు. యూరియా సరఫరాలో అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వరద నష్టం ఎక్కువగా జరగకుండా అప్రమత్తమై, సరైన సమయంలో స్పందించి చర్యలు చేపట్టిన అధికారులను ఆయన అభినందించారు. పరిపాలనా సౌలభ్యం కోసం వివిధ శాఖలను ఏర్పాటు– చేసుకున్నామని తెలిపారు. క్రైసిస్ మేనేజ్మెంట్ సమయంలో శాఖల మధ్య సమన్వయం ఉండాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు వివిధ శాఖలతో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు.

## ఉక్రెయిన్‌పై యుద్ధం ఆపేందుకే భారత్‌పై సుంకాలు

సుంకాలు విధించాం. ఇప్పుడీ టారిఫ్‌ల విషయంలో ఏమాత్రం వెనక్కి తగ్గించినా ఆర్థికంగా అమెరికాకు మరింత నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. సుంకాలతో అమెరికా ధనిక దేశం. సుంకాలు లేకపోతే పేద దేశం. ఇప్పటికే దేశాలపై సుంకాల్ని ఉపసంహరించుకుంటే దేశ రక్షణ–పారిశ్రామిక రంగం బలహీనపడుతుంది. వార్షిక వాణిజ్య లోటులో 1.2 ట్రిలియన్ల డాలర్ల వరకు నష్టం వాటిల్లుతుంది. కొనసాగుతున్న విదేశీ చర్చలపై అనిశ్చితి నెలకొంటుందని' అది వాదించింది. సుంకాల కారణంగా..ఆరు ప్రధాన వాణిజ్య భాగస్వాములు,27 యూరోపియన్ యూనియన్ దేశాలతో కుదుర్చుకున్న ఫ్రేమ్‌వర్క్ ఒప్పందాలు అమెరికాను ప్రపంచ స్థానాన్ని బలోపేతం చేస్తుందని పేర్కొంది. ఏడాది క్రితం అమెరికా అంతమైన దేశం. మరి ఇప్పుడు.. వ్యాపారం చేస్తూ లాభాల్ని అర్జించిన దేశాలు చెల్లించే ట్రిలియన్ల డాలర్ల టారిఫ్‌ల కారణంగా.. అమెరికా మళ్ళీ అన్నీ రంగాల్లో బలమైన,ఆర్థికంగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటుందని తెలిపింది. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు తీర్పును వాయిదా వేసింది.

## సుంకాలపై ట్రంప్ తీరు సరికాదు

మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. దాదాపు 1.5 బిలియన్ల జనాభా కలిగిన భారతదేశం, శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థ కలిగిన చైనా వంటి దేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యవహరిస్తున్న తీరు సరికాదని పుతిన్ అభిప్రాయపడ్డారు. ఇలాంటి చర్యలు.. దీర్ఘకాలంగా ఉన్న ఆయా దేశాల సార్వభౌమాధికారంపై దాడులుగా భావించే అవకాశం కల్పిస్తున్నాయని తెలిపారు. వలస రాజ్యాల యుగం ముగిసిందన్న పుతిన్.. భాగస్వాములతో జాగ్రత్తగా మాట్లాడాలని ట్రంప్‌కు హితవు పలికారు. ప్రస్తుతం ఉద్రిక్త పరిస్థితులు ఉన్నప్పటికీ, చివరికి అన్ని విషయాలూ కొలిక్కివస్తాయని పుతిన్ అన్నారు. మళ్లీ ఆయా దేశాల మధ్య సాధారణ పరిస్థితులు చూస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఉక్రెయిన్ యుద్ధాన్ని కేవలం ఒక సాకుగా మాత్రమే చూపి ట్రంప్ ప్రవర్తిస్తున్నారని పుతిన్ చెప్పారు. దీనికి ఉదాహరణగా ఉక్రెయిన్ యుద్ధానికి ప్రత్యక్ష సంబంధం లేని బ్రెజిల్ దేశంపై అమెరికా అదనపు సుంకాలను విధించడాన్నీ ఆయన ఎత్తి చూపారు. ఈసందర్భంగా మోదీతో కారులో జరిగిన సీక్రెట్ సంభాషణ గురించి ఓ విలేకరి ఆయన్ను ప్రశ్నించారు. దీనికి పుతిన్ బదులిస్తూ.. 'అదేం పెద్ద రహస్యం కాదు. అలాస్కాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో జరిగిన చర్చల గురించి మోదీకి వివరించానని పేర్కొన్నారు. కాగా.. ఉక్రెయిన్‌తో యుద్ధం ముగించే అంశంపై ట్రంప్, పుతిన్‌లు ఇటీవల అలాస్కాలో సమావేశమయిన సంగతి తెలిసిందే. ఈసందర్భంగా ఈ ఇద్దరు నేతలు కారులో ప్రయాణించారు. ఆ కారులో అమెరికా అధినేతతో జరిగిన సంభాషణ వివరాలు కూడా ఇప్పుడు పుతిన్ పంచుకున్నారు. ట్రంప్‌తో తన సంభాషణ బ్రోకెన్ ఇంగ్లీష్‌లోనే జరిగిందని తెలిపారు..

### మైనర్‌పై అత్యాచారం.. నిందితుడికి 22 ఏళ్ల జైలు శిక్ష

వాదనలు కొనసాగుతుండగా.. నేడు కోర్టు తీర్పు వెలువరించింది. నిందితుడికి 22 ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ.35 వేల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చింది. బాధిత కుటుంబానికి రూ.10.50లక్షల పరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది.


తెలంగాణ ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)
యూనిట్–I, నాగర్‌కర్నూల్ జిల్లా

గెజిట్ నెం.130/2025
సంఖ్య.జి2/712/2025 తేది: 21-08-2025

భూసేకరణ, పునరావాస, పున:స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పున:స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

**ఫారం –VII**
(Declaration) రూఢీ ప్రకటన

నాగర్‌కర్నూల్ జిల్లా వంగూర్ మండలములోని అన్నారం గ్రామ పరిధి సందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.2.32 1/2 గుంటలు భూమి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరి కెనాల్–73 (MJR-8/ML-2) నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ౹౹లు ఎ.2.32 1/2 గు౹౹ భూమి డిస్ట్రిబ్యూటరి కెనాల్–73 (MJR-8/ML-2) నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను రూఢీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్
గ్రామము:అన్నారం మండలం:వంగూర్ జిల్లా:నాగర్‌కర్నూల్

| క్ర స. | సర్వే నెం. / ఎస్‌డి నెం. | పట్టా/ ఇనాం etc., | భూ వర్గీకరణ మెట్ట/ ఆరు తడి/ తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణం ఎ. గుంటలు | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు | | నిర్మాణములు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 125 | పట్టా | మెట్ట | 0.05 | కటిక నారాయణరెడ్డి తండ్రి నర్సింహ్మారెడ్డి(0.05)<br>కెతావత్ మంగ భర్త పాండు<br>కెతావత్ రుక్మిణి భర్త లక్ష్మా<br>కెతావత్ హరి తండ్రి కిషన్<br>కెతావత్ పాండు తండ్రి సోమ్లు<br>కటిక ఇందుజా భర్త వెంకట్‌రెడ్డి<br>కటిక వెంకట్‌రెడ్డి తండ్రి నర్సింహ్మారెడ్డి<br>మెర్గు రంగారెడ్డి తండ్రి నారాయణరెడ్డి | 127 | 112 | 126 | 124 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 112 | పట్టా | మెట్ట | 0.22 | కటిక నారాయణరెడ్డి తండ్రి నర్సింహ్మారెడ్డి (0.11)<br>కటిక వెంకట్‌రెడ్డి తండ్రి నర్సింహ్మారెడ్డి (0.05)<br>పులిజాల నర్సింహులు తండ్రి రాములు (0.06)<br>మెర్గు శ్రీనివాస్‌రెడ్డి తండ్రి రంగారెడ్డి<br>మెర్గు చంద్రశేఖర్‌రెడ్డి తండ్రి రంగారెడ్డి<br>కెతావత్ బుజ్జి భర్త కేశ్య<br>కెతావత్ మంగ తండ్రి పాండు<br>కెతావత్ బాలు తండ్రి సోమ్లు<br>కెతావత్ రుక్మిణి భర్త లక్ష్మా<br>కెతావత్ పాండు తండ్రి సోమ్లు<br>కెతావత్ సీతమ్మ భర్త సోమ్లు<br>బొంగుల శ్రీనివాస్‌రెడ్డి తండ్రి బుచ్చిరెడ్డి | 125 | 113 | 110 | 117 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 113 | పట్టా | మెట్ట | 0.07 | పులిజాల ఐలేశ్వర్ తండ్రి నారయ్య (0.07)<br>పులిజాల నర్సింహులు తండ్రి రాములు<br>కటిక వెంకట్‌రెడ్డి తండ్రి నర్సింహ్మారెడ్డి<br>కటిక నారాయణరెడ్డి తండ్రి నర్సింహ్మారెడ్డి<br>కెతావత్ సీతమ్మ భర్త సోమ్లు<br>కెతావత్ హరి తండ్రి కిషన్<br>మెర్గు రంగారెడ్డి తండ్రి నారాయణరెడ్డి<br>కెతావత్ పాండు తండ్రి సోమ్లు<br>కెతావత్ బాలు తండ్రి సోమ్లు<br>కెతావత్ మంగ తండ్రి పాండు<br>కెతావత్ బుజ్జి భర్త కేశ్య | 112 | 114 | 111 | 117 | లేవు | లేవు | లేవు | లేవు |
| 4 | 111 | పట్టా | మెట్ట | 0.00 1/2 | సంగిరెడ్డి మల్లేశరి భర్త రంగారెడ్డి<br>బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి తండ్రి బచ్చిరెడ్డి<br>సంగిరెడ్డి రాజేందర్ రెడ్డి తండ్రి పర్వత్‌రెడ్డి<br>సంగిరెడ్డి వెంకట్‌రెడ్డి తండ్రి రంగారెడ్డి<br>సంగిరెడ్డి అనసూయమ్మ భర్త వెంకట్‌రెడ్డి | 110 | 102 | 103 | 113 | లేవు | లేవు | లేవు | లేవు |
| 5 | 114 | పట్టా | మెట్ట | 0.00 1/2 | మద్దిలేటి తండ్రి జిట్ట రామయ్య (0.00 1/2)<br>గొడుగు లక్ష్మయ్య తండ్రి చంద్రయ్య<br>పులిజాల నిరంజనమ్మ భర్త రాములు<br>పులిజాల ఈశ్వరయ్య తండ్రి నారయ్య<br>దార్ల బ్రహ్మం తండ్రి సూరయ్య<br>కుందేల్ల రాజు తండ్రి యాదయ్య<br>నూనె నారాయణమ్మ భర్త చెన్నయ్య<br>నూనె ఆంజనేయులు తండ్రి రేవతయ్య<br>దర్గ రాంచంద్రయ్య తండ్రి ఈశ్వరయ్య<br>నూనె కృష్ణమ్మ భర్త రేవతయ్య<br>కుందేల్ల మమత భర్త మహేష్<br>నూనె రేవతయ్య తండ్రి రాములు | 113 | 102 | 103 | 115 | లేవు | లేవు | లేవు | లేవు |
| 6 | 102 | పట్టా | మెట్ట | 0.27 | సంగిరెడ్డి వెంకట్‌రెడ్డి తండ్రి రంగారెడ్డి (0.27)<br>సంగిరెడ్డి అనసూయమ్మ భర్త వెంకట్‌రెడ్డి<br>కళ్ళ అపర్ణ భర్త సుచందర్‌రెడ్డి<br>ఏ.ప్రమీళ భర్త జంగారెడ్డి<br>సంగిరెడ్డి సుచెందర్‌రెడ్డి తండ్రి వెంకట్‌రెడ్డి | 111 | 101 | 103 | 114 | లేవు | లేవు | లేవు | లేవు |
| 7 | 101 | పట్టా | మెట్ట | 0.29 | చాకలి లక్ష్మయ్య (0.06)<br>సంగం రాజిరెడ్డి (0.02)<br>రాఘయ్య రెడ్డి (0.01)<br>చాకలి లక్ష్మయ్య (0.11)<br>సంగం వెంకట్‌రెడ్డి(0.02)<br>సంగిరెడ్డి వెంకట్‌రెడ్డి(0.07)<br>మేరెడ్డి మాధవరెడ్డి తండ్రి పర్వత్‌రెడ్డి<br>నిలవెల్ల లత భర్త లక్ష్మారెడ్డి<br>మేరెడ్డి తరుణ్‌రెడ్డి<br>గార్లియన్ వేరెడ్డి<br>సునీత భర్త తిర్పతిరెడ్డి<br>మేరెడ్డి జస్వంత్‌రెడ్డి<br>గార్లియన్ వేరెడ్డి<br>సునీత భర్త తిర్పతిరెడ్డి<br>సంగిరెడ్డి అనసూయమ్మ భర్త వెంకట్‌రెడ్డి<br>మేగిల్ల హర్షవర్ధన్ తండ్రి లక్ష్మయ్య<br>మేగిల్ల లక్ష్మయ్య తండ్రి నర్సయ్య<br>మొగిల్ల భాగ్యమ్మ భర్త లక్ష్మయ్య<br>సంగిరెడ్డి వెంకట్‌రెడ్డి తండ్రి రంగారెడ్డి | 102 | 99 | 100 | 114 | లేవు | లేవు | లేవు | లేవు |
| 8 | 100 | పట్టా | మెట్ట | 0.19 | దారావత్ కాల్యా తండ్రి చందు (0.10)<br>చంప్లా నాయక్ (0.03)<br>చోద్యా (0.03)<br>లక్ష్మణ్ (0.03)<br>కెతావత్ చావలి భర్త కోటేశ్వర్<br>బొగ్గుల సురేందర్‌రెడ్డి తండ్రి శ్రీనివాస్‌రెడ్డి<br>కెతావత్ లక్ష్మా తండ్రి సోమ్లు<br>కాసిరెడ్డి నర్సింహ్మారెడ్డి తండ్రి ముత్యాల్‌రెడ్డి<br>కేతావత్ లోక్యా నాయక్ తండ్రి బోద్య<br>కేతావత్ జమ్లి భర్త చాంప్లా<br>దారావత్ బాలజి తండ్రి చందు<br>దారావత్ రాములు తండ్రి చందు<br>దారావత్ హరిచందర్ తండ్రి కాల్య | 103 | 99 | 166 | 101 | లేవు | లేవు | లేవు | లేవు |
| 9 | 99 | పట్టా | మెట్ట | 0.00 1/2 | గోవర్ధన్‌రెడ్డి (0.00 1/2)<br>ఏమిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తండ్రి జగత్‌రెడ్డి<br>మొరుగు రవిందర్‌రెడ్డి తండ్రి గోవర్ధన్ రెడ్డి<br>మొరుగు రమేష్ రెడ్డి తండ్రి గోవర్ధన్<br>గొడుగు కాశమ్మ భర్త చంద్రయ్య<br>ఎమిరెడ్డి జగత్‌రెడ్డి తండ్రి మల్లారెడ్డి | 101 | [illegible] | 100 | 101 | లేవు | లేవు | లేవు | లేవు |
| 10 | రోడ్డు | రోడ్డు | రోడ్డు | 0.01 1/2 | రోడ్డు (0.01 1/2) | 100 | 166 | 164 | 99 | లేవు | లేవు | లేవు | లేవు |
| 11 | 166 | పట్టా | మెట్ట | 0.01 | దొడ్ల బిచ్చయ్య (0.01)<br>నారిమల్ల గోపాల్ తండ్రి రాములు<br>దెంది రాజిరెడ్డి తండ్రి శేఖర్‌రెడ్డి<br>నారిమల్ల ప్రభాకర్ తండ్రి రాములు<br>నారిమల్ల రంగయ్య తండ్రి రాములు | 165 | [illegible] | 164 | [illegible] | లేవు | లేవు | లేవు | లేవు |
| | మొత్తము | | | ఎ.2.32 1/2 గుం | | | | | | | | | |

భూసేకరణ చట్టం 30/2013లోని సెక్షన్ 15 అనుసరించి పైన కనబరిచిన భూములకు సంబంధించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు / ఆక్షేపణలు లేనందున ఇట్టి రూఢీ ప్రకటన చేయడమైనది.

భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పనివేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ పిమ్మట ఏ ఒక్కరుసూ వారి జీవనోపాధి కోల్పోవడం గానీ, భూమి లేని వారిగా గాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియ నందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే) యూనిట్–I, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్
సం/- అదనపు కలెక్టరు, నాగర్‌కర్నూల్
సం/- జిల్లా కలెక్టర్, నాగర్‌కర్నూల్

DIPR RO.No.563/LA/PP/Advt/Pub/2025-26


## సింగరేణికి ఫైవ్ స్టార్ రేటింగ్

ముంబయిలో వైభవంగా జరిగింది. కేంద్ర బొగ్గు గనులశాఖ మంత్రి కిషన్‌రెడ్డి చేతుల మీదుగా సింగరేణి సీఎండీ బలరామ్ ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులను అందుకున్నారు. ప్రతిష్ఠాత్మక ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులు పొందిన గనుల లో రామగుండం–3 ఏరియాకి చెందిన ఆర్.జి.ఓ.సి–1 ఎక్స్ –టెన్షన్, ఇల్లెందు ఏరియాకి చెందిన జె కే–5 ఓసి, భూగర్భగనుల్లో శ్రీరాంపూర్ ఏరియాకి చెందిన ఆర్కే–6 గని, ఆర్కే న్యూ–టెక్ గనులు ఉన్నాయి. గతంలో ఎప్పుడూ లేని విధంగా నాలుగు గనులకు 5 స్టార్ రేటింగ్ లభించడంపై సీఎండీ బలరామ్ హర్షం వ్యక్తం చేశారు.

## ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ విడుదల

తీరు కనిపిస్తోంది. విద్యా బోధన, పరిశోధన, విస్తరణ, మౌలిక సదుపాయాలు కల్పన వంటి అంశాల ప్రాతిపదికన కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ ప్రకటించిన ర్యాంకింగ్ జాబితాలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం 24వ ర్యాంకు సాధించింది. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం 31వ ర్యాంకు సాధించడం పట్ల వ్యవసాయ విద్యార్థులు, అధ్యాపకులు, శాస్త్రవేత్తల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఎన్ఐఆర్ఎఫ్ ప్రకటించిన ర్యాంకింగ్‌ల్లో తెలుగు రాష్ట్రాల వ్యవసాయ విశ్వవిద్యాలయాల పనితీరు మెరుగుపడింది. 2025 సంవత్సరం సంబంధించి కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ అనుబంధ రంగాలకు చెందిన విశ్వవిద్యాలయాల పనితీరుపై ప్రకటించిన జాతీయ స్థాయి ర్యాంకింగ్‌ల్లో తెలుగు రాష్ట్రాల విశ్వవిద్యాలయాలు పనితీరు కనబరియాయి. న్యూఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం ర్యాంకింగ్ జాబితాలు ప్రకటించింది.

# బీహార్‌లో జస్టిస్ సుదర్శన్ రెడ్డికి బ్రహ్మరథం



**సుదీర్ఘ భేటీలు**

బీహార్ మాజీ ముఖ్యమంత్రి, ఆర్జేడీ అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్ నివాసంలో నిర్వహించిన సమావేశంలో కాంగ్రెస్ ఎంపీ డాక్టర్ సయ్యద్ నసీర్ హుస్సేన్ (రాజ్యసభ ఎంపీ, జమ్మూ, కాశ్మీర్ ఇన్‌చార్జ్ ఏఐసీసీ జనరల్ సెక్రటరీ)తో కలిసి జస్టిస్ సుదర్శన్ రెడ్డి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా తాను ఏ పార్టీతో అనుబంధంగా లేనని, భవిష్యత్తులోనూ చేరబోనని పేర్కొన్నారు. యాభై ఏండ్లకు పైగా రాజ్యాంగంను అనుసరించి తన ప్రయాణాన్ని కొనసాగించానని పునరుద్ఘాటించారు. అనంతరం ఓ ప్రైవేటు హోటల్‌లో సమావేశం నిర్వహించగా.. ఆర్జేడీ నాయకుడు, మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ మాట్లాడారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి రాజ్యాంగ ప్రజాస్వామ్యం పట్ల నిబద్ధత కారణంగా ఆ పదవికి ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు. బీహార్‌ను ప్రజాస్వామ్య తల్లిగా పేర్కొన్న తేజస్వి.. దీనిని ఎన్డీయే బలహీనపరుస్తోందని ఆరోపించారు. ఓట్ చోరీకి పాల్పడి గద్దెనెక్కారని అన్నారు. రాజ్యాంగాన్ని అంతం చేసేందుకు కుట్ర చేస్తున్నారని వికాస్‌షీల్ ఇన్సాన్ పార్టీ (వీఐపీ) చీఫ్ ముఖేష్ సాహ్నీ అన్నారు. సమావేశంలో వివిధ పార్టీల నేతలు జస్టిస్ సుదర్శన్ రెడ్డితో భేటీ అయ్యారు. ఆయన ఉప రాష్ట్రపతిగా ఎన్నికవ్వాలని ఆకాంక్షించారు.



## వరదలతో రూ.5వేల కోట్ల నష్టం

ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని ఆర్థిక పరిస్థితులు, రుణాలు తదితర అంశాలపై కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసి విన్నవించారు. పామాయిల్‌పై తగ్గించిన సుంకాల వల్ల రాష్ట్ర రైతులు తీవ్రంగా నష్టపోతారని వివరించినట్టు– మంత్రులు తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయనున్న విద్యాసంస్థలకు ఆర్థిక సాయం అందించాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చినట్టు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టం అంచనాలను వివరించనున్నట్టు చెప్పారు. తాజా భారీ వర్షాలు, వరదలతో తెలంగాణ రాష్ట్రం అతలాకుతలం అయిన నేపథ్యంలో రాష్ట్ర డిప్యూటీ– ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం ఢిల్లీలో కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్ర పరిస్థితులను వివరించారు. మధ్యాహ్నం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌తో సమావేశమైన భట్టి విక్రమార్క, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, లోన్ రీస్ట్రక్చరింగ్ అంశాలపై చర్చించారు.

## కన్నతండ్రే కాలయముడు

**నాగర్‌కర్నూల్(జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ జిల్లాలో ఘోరం జరిగింది. తన ముగ్గురు పిల్లలపై పెట్రోల్ పోసి నిప్పంటించిన కిరాతక తండ్రి.. ఆపై తానూ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని ప్రకాశం జిల్లా యర్రగొండపాలేం మండలం పెద్దబోయపల్లికి చెందిన గుత్తా వెంకటేశ్వర్లు, దీపిక దంపతులు. వీరికి కుమార్తెలు మోక్షిత (8), వర్షిణి (6), శివధర్మ(4) ఉన్నారు. భార్యతో కలహాల నేపథ్యంలో గత నెల 30న కుమార్తెలు, కుమారుడిని తీసుకుని వెంకటేశ్వర్లు శ్రీశైలం వెళ్లాడు. అక్కడి నుంచి అదేరోజు రాత్రి పిల్లలను తీసుకుని తెలంగాణలోని నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం హాజీపూర్‌కు వెళ్లాడు. 31న ఉప్పునుంతల మండలం సూర్యతండా సమీపంలో చిన్నకుమార్తె వర్షిణి, కుమారుడు శివధర్మపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. ఆ తర్వాత కల్వకుర్తి మండలం తాండ్ర సమీపంలో పెద్దకుమార్తె మోక్షితను కూడా అదే తరహాలో చంపేశాడు. అనంతరం కల్వకుర్తి పట్టణానికి వెళ్లి పురుగుల మందు కొనుగోలు చేసి తాగాడు. వెల్దండ మండలం పెద్దాపూర్ శివారు బూరకుంట వద్ద బుధవారం ఉదయం వెంకటేశ్వర్లు మృతదేహం లభ్యమైంది. వెంకటేశ్వర్లు మృతదేహం లభ్యం కావడంతో అతడి సోదరుడు మల్లికార్జునరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెల్దండ ఎస్సై కురుమూర్తి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ముగ్గురు చిన్నారుల ఆచూకీ కోసం గాలింపు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా హైదరాబాద్–శ్రీశైలం జాతీయరహదారికి ఇరువైపులా ప్రత్యేక బృందాలు గాలింపు కొనసాగించాయి. ఈ క్రమంలో కాలిపోయిన స్థితిలో చిన్నారుల మృతదేహాలు లభ్యమయ్యాయి.

## గ్రోమోర్ సెంటర్‌పై రైతుల దాడి

**మహబూబాబాద్‌లో గ్రోమోర్ సెంటర్‌పై రైతుల రాళ్ల దాడి**

**మహబూబాబాద్(జనంసాక్షి):** మహబూబాబాద్‌లో గ్రోమోర్ సెంటర్‌పై రైతులు రాళ్ల దాడి చేయడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. క్యూలో ఉన్నవారికి మధ్యాహ్నం తర్వాత యూరియా ఇస్తామన్న సిబ్బంది..ఇవ్వకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన రైతులు గోదాంపై దాడి చేసి యూరియా బస్తాలు ఎత్తుకెళ్లారు. యూరియా స్టాక్ ఉన్నప్పటికీ విక్రయించలేదని రైతులు ఆరోపించారు. గ్రోమోర్ సెంటర్ ముందు కర్రలు వేసి నిప్పు పెట్టారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు... యూరియా బస్తాలు తీసుకెళ్తున్న రైతులను అడ్డుకున్నారు. అంతకుముందు 'మన గ్రోమోర్' దుకాణం బోర్డు చించేసిన రైతులు.. దుకాణం ముందు కర్రలకు నిప్పుపెట్టి నిరసన తెలిపారు. గోడౌన్ తాళం పగలగొట్టిన రైతులు.. యూరియా బస్తాలను బయటకు తెచ్చారు. దీంతో పోలీసులు, రైతులకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. యూరియా ఇవ్వాలంటూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు భారీగా చేరుకున్నారు. హుజుర్‌నగర్‌లో యూరియా కోసం క్యూలైన్‌లో నిలబడిన మహిళ.. స్పృహ తప్పి పడిపోయారు. ఉదయం నుంచి లైన్ లో నిలబడటంతో మహిళా రైతు దాసరి రాములమ్మ అస్వస్థతకు గురయ్యారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలో యూరియా కోసం రైతులు రోడ్డుపై బైఠాయించారు. రైతులకు సరిపడా యూరియా అందించాలంటూ డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు.

## ఇంటిని యాదగిరిగుట్ట నరసింహా స్వామికి విరాళం

- ఈవో వెంకట్రావు సమక్షంలో దేవుడి పేరు మీదకి రిజిస్ట్రేషన్ చేసిన దాత ముత్తినేని వెంకటేశ్వర్లు
- దాతను అభినందించిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామాయ్యర్



హైదరాబాద్ (జనంసాక్షి) : హైదరాబాద్ లోని తిలక్ నగర్‌లో దాదాపు నాలుగు కోట్లకి పైగా విలువ చేసే ఇంటిని యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహా స్వామి దేవుడికి విరాళంగా అందజేశారు. గురువారం చిక్కడపల్లిలో సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో దేవుడి పేరు మీదకు యాదగిరిగుట్ట టెంపుల్ ఈవో వెంకటరావు సమక్షంలో ఆ భవంతిని ట్రాన్స్ ఫర్ చేయించారు. ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగి ముత్తినేని వెంకటేశ్వర్లు, తిలక్ నగర్ లోని తన సొంత ప్రాపర్టీ 152 గజాలలో నిర్మితమైన జీం3, పెంట్ హౌస్ కలిపి ఉన్న ఇల్లు దేవస్థానానికి అందజేశారు. రిజిస్ట్రేషన్ అనంతరం సంబంధిత డాక్యుమెంట్లను ఆయన, ఈవో వెంటకరావుకి, టెంపుల్ చైర్మన్ నరసింహమూర్తి, దేవస్థాన అధికారుల సమక్షంలో దేవస్థానానికి అందజేశారు. ఈ సందర్భంగా ఈవో వెంకటరావు, దాత వెంకటేశ్వర్లును స్వామివారి కండువాతో సన్మానం చేశారు. స్వామివారి ప్రసాదం అందజేసి ధన్యవాదాలు తెలిపారు. లక్ష్మీనరసింహ స్వామి మీద భక్తితో విలువల ప్రాపర్టీని ట్రాన్స్ ఫర్ చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎప్పుడైనా టెంపుల్ వచ్చి ఆ స్వామి వారి ఆశీస్సులు పొందవచ్చని చెప్పారు. స్వామివారి అనుగ్రహం ఎల్లవేళలా ఉంటుందని స్పష్టం చేశారు. కాగా, దాత ముత్తినేని వెంకటేశ్వర్లును రాష్ట్ర దేవాదాయ శాఖ కొండా సురేఖ, ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామాయ్యర్ ప్రత్యేకంగా అభినందించారు.

## గణేశ్ ఉత్సవాల్లో లడ్డూల వేలం వెర్రి

- మైహోం భూజాలో రూ.51లక్షలు పలికిన ధర
- కోకాపేట పాలోమి అవంతెలో రూ. 8.5లక్షలు



హైదరాబాద్, సెప్టెంబర్ 4 (జనంసాక్షి): రాయదుర్గంలోని మైహోమ్ భుజాలో వినాయకుడి లడ్డూ భారీ ధర పలికింది. గణేష్ లడ్డూ వేలం పాటలో ఇల్లందుకు చెందిన గణేష్ అనే వ్యక్తి రూ.51,77,77కు దక్కించుకున్నాడు. గత సంవత్సరం ఇక్కడ లడ్డూను రూ.29 లక్షల రూపాయలకు దక్కించుకున్నారు. ఇదిలావుంటే గేటెడ్ కమ్యూనిటీల్లో వేలంలో లడ్డూలను పోటీపడి కొంటున్నారు. లక్షల్లో వేలంపాటలు పాడుతున్నారు. కోకాపేట పాలోమి అవంతెలో వినూత్నంగా రెండు లడ్డూలు, రెండు పంచలకు వేలంపాట పాడారు. పెద్దలడ్డూ ధర 8,50 లక్షలు పలకగా విక్రమ్ అనే స్థానిక నివాసి కొన్నాడు. వేలంలో పాల్గొని అతను లడ్డూను దక్కించుకున్నాడు. ఇక చిన్నలడ్డును 3 లక్షలకు ఇతరులు దక్కించుకున్నారు. అలాగే చిన్నపంచె 20వేలు, పెద్ద పంచె 30 వేలకు, హుండీ లక్షరూపాయాలకు వేలంలో అమ్ముడు పోయాయి. ఈ యేడు ఇక్కడ కొత్తగా వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించారు. అలాగే వర్టెక్స్ పనాచీ కమ్యూనిటీలో లడ్డూ 3లక్షలకు వేలంలో దక్కించుకున్నారు. ఆయా కమ్యూనిటీల్లో ఇదో సెంటిమెంట్‌గా మారింది. గణపతి లడ్డూ దక్కితే పట్టిందల్లా బంగారం అన్న నమ్మకం ఏర్పడింది. ఇకపోతే గత సంవత్సరం రంగారెడ్డి జిల్లా బండ్లగూడ జాగీర్‌లోని గణేశ్ లడ్డూ రూ.1.87 కోట్లు- రికార్డు ధర పలికిన విషయం విదితమే. కీర్తి రిచ్‌మండ్ విల్లాస్‌లో జరిగిన వేలంపాటలో ఒక కోటి 87 లక్షల రూపాయలకు విల్లాలోని కమ్యూనిటీ- వారు వేలంలో దక్కించుకున్నారు. గత సంవత్సరం బాలాపూర్ గణేష్ లడ్డూను కొలను శంకర్ రెడ్డి రూ.30,01000 దక్కించుకున్న విషయం తెలిసిందే.

## అన్నప్రసాద వితరణలో ఉప్పల





హైదరాబాద్ (జనంసాక్షి) : గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ వరసిద్ధి వినాయక మందిరాన్ని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త దర్శించుకున్నారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గాయత్రిపురం కాలనీ కొత్త పేట లో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణపతి మరియు సాయి బాబా దేవాలయంలో దేవాలయ సలహాదారుడు డాక్టర్ ఏఆర్ గుప్తా ఆహ్వానం మేరకు జరిగిన పూజ కార్యక్రమంలో, అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ విగ్నేశ్వరుని ఆశీస్సులతో విఘ్నాలు తొలిగి ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆ విఘ్నేశ్వరుడు ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు ప్రసాదించాలని ప్రార్థించారు. గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రజలంతా భక్తి శ్రద్ధలతో ఆనందంతో జరుపుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గాయత్రి పురం రెసిడెంట్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గారు, వైస్ ప్రెసిడెంట్ బాల రాజు, జితేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్, కోశాధికారి సోమ అనంత రాములు కాలని వాసులు పాల్గొన్నారు.

## బడా గణేశ్ వద్ద పోకిరీ చేష్టలు

### 930 మందిని పట్టుకున్న షీటీమ్స్





హైదరాబాద్, సెప్టెంబరు 4 (జనంసాక్షి) : దేశంలోనే ప్రసిద్ధి చెందిన ఖైరతాబాద్ గణేశ్ మండపం పరిసరాల్లో ఆకతాయిల చేష్టలు హద్దు మీరాయి. 9 రోజుల వ్యవధిలో మహిళలను వేధింపులకు గురి చేసిన 930 మంది ఆకతాయిల్ని షీ టీ-మ్స్ అదుపులోకి తీసుకున్నాయి. వారిలో 55 మంది మైనర్లు కాగా.. మిగతావారంతా మేజర్లే ఉన్నట్లు- పోలీసులు వెల్లడించారు. గణేశ్ ఉత్సవాల నేపథ్యంలో ఖైరతాబాద్ మహాగణపతి మండపం పరిసరాల్లోనే 15 మంది షీ టీమ్స్‌తో నిఘా ఏర్పాటు చేశారు. నిమజ్జనం సమయంలో ఎవరైనా ఆకతాయిలు వేధిస్తే.. డయల్ 100 ద్వారా ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు. మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ క్రమంలో ఖైరతాబాద్ గణేష్ నిమజ్జనం వేడుకల్లో మహిళలు, యువతులపై అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నవారిపై షీ టీం ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించింది. కేవలం ఏడురోజుల వ్యవధిలోనే సుమారు 930 మంది పోకిరీలను షీ టీం రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకోవడం పెద్ద సంచలనంగా మారింది. షీ టీం దృష్టిలో పడిన వారిలో 55 మంది మైనర్లు కూడా ఉన్నారు. వీరిని కౌన్సెలింగ్‌కు హాజరుపరచగా, పెద్దవారి విషయంలో మాత్రం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. కొంతమందిని కోర్టులో హాజరు పరచే విధంగా కేసులు నమోదు చేస్తున్నారు. గణేష్ ఉత్సవాల్లో మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే తప్పించుకోవచ్చని భావించిన పోకిరీలకు షీ టీం షాక్ ఇచ్చింది. గణేష్ మండపాల వద్ద, నిమజ్జనం ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు- చేసి, అనుమానాస్పదంగా ప్రవర్తించే వారిని గుర్తించి పట్టుకున్నారు. షీ టీం ఇన్‌చార్జి లావణ్య మాట్లాడుతూ, మహిళలు, యువతులపై ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. నిమజ్జనం పూర్తయ్యే వరకు మా టీంలు 24 గంటలు నిర్విరామంగా పనిచేస్తాయి. మహిళలు ఎలాంటి భయం లేకుండా వెంటనే 100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఉత్సవ వాతావరణంలో సురక్షిత వాతావరణం కల్పించడం తమ బాధ్యత అని పోలీసులు స్పష్టం చేశారు. మహిళల భద్రత కోసం నిరంతర నిఘా కొనసాగుతుందని, ఇలాంటి చర్యల వల్ల పోకిరీలు వెనకడుగు వేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

### ఖైరతాబాద్ మహాగణపతి వద్ద భక్తజనసంద్రం

ఖైరతాబాద్ మహా గణపతిని దర్శించుకునేందుకు లక్షలాదిగా భక్తులు పోటెత్తారు. దర్శనానికి చివరి రోజు కావడంతో గురువారం సాయంత్రం భక్తులు తరలివస్తుండటంతో ఖైరతాబాద్ పరిసరాలు భక్త జనసంద్రంగా మారాయి. ముందస్తు నిమజ్జన ఏర్పాట్లలో భాగంగా బడా గణేశ్ దర్శనానికి గురువారం రాత్రి 11 గంటల వరకు క్యూలైన్‌లో ఉన్న భక్తులను మాత్రమే అనుమతించారు. శుక్రవారం నిమజ్జన ఏర్పాట్లు చేసేయాల్సి ఉన్నందున దర్శనానికి అవకాశం లేదని ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు. దర్శనానికి కొన్ని గంటల సమయం మాత్రమే ఉండటంతో భక్తులు భారీగా తరలివచ్చారు. దీంతో వీఐపీ దర్శనాలు నిలిపివేశారు. క్యూలైన్‌లో ఉన్న వారినే అనుమతించారు. ఈ ఏడాది రికార్డు స్థాయిలో భక్తులు ఖైరతాబాద్ గణపతిని దర్శించుకున్నారు. బుధవారం తోపులాట జరిగి పలువురు స్పృహ కోల్పోయిన విషయం తెలిసిందే. భక్తుల రద్దీ దృష్ట్యా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు- చేశారు. ఈ క్రమంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరించారు.

## నిరుపేదల జీవన శైలిని మార్చడమే కాంగ్రెస్ లక్ష్యం

- స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- కల్యాణలక్ష్మి చెక్కులు,గీతాకార్మికులకు కాటమయ్య సురక్షా కిట్స్ పంపిణీ



స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 04 (జనం సాక్షి ) : రాష్ట్రంలోని నిరుపేద ప్రజల జీవన శైలిని మార్చాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉపముఖ్య మంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, కాటమయ్య సురక్షా కిట్స్ పంపిణి కార్యక్రమానికి జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య , ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణి, 7 మండలాలకు సంబందించిన 300మంది గీతా కార్మికు లకు కాటమయ్య సురక్షా కిట్స్ ను అందజేశారు.

ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య,ఎమ్మెల్యేకడియం శ్రీహరి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని, కళ్యాణ లక్ష్మి - షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో అక్రమాలు చోటు చేసుకుంటే సంబంధితులపై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కల్లుగీత కార్మికుల భద్రత కోసం కాటమయ్య కిట్స్ అందజేస్తున్నామని చెప్పారు. ప్రజా సంక్షేమపథకాలను అమలుచేస్తూ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా తెలంగాణ నిలుస్తుందని అన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత తమదని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావణ్య శిరీష్ రెడ్డి,ఆర్డీవో వెంకన్న, తాహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో విజయశ్రీ ఏక్సైజ్ సిఐ భాస్కర్ రావు, జిల్లా ఎక్సైజ్ అధికారులు, జిల్లా బిసి వెలార్ ఆఫీసర్,ఇతర అధికారులు, ప్రజాప్రతినిధు లు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీకార్యాలయంలో నియోజకవర్గానికి సంబంధించిన వివిధ మండలాలలోని పలు గ్రామాలలో ఎంపీ నిధుల ద్వారా మంజూరు అయిన కమ్యూనిటీ భవనాల మంజూరు పత్రాలను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య , మాజీ ఉపముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గురువారం ఆయా కులసంఘాలు, మహిళా సంఘాల ప్రతినిధులకు అందజేశారు. ఈకార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, వైస్ చైర్మన్ ఐలయ్య, పీఏసీఎస్ చైర్మన్ కరా?కర్ రావు, నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి,బెలిదె వెంకన్న, బూర్ల శంకర్, బొమ్మిశెట్టి బాలరాజు, పోలపల్లి రంజిత్ రెడ్డి, పోగుల సారంగపాణి, సమ్మయ్య, సింగపురం వెంకటయ్య,కొలిపాక సతీష్, గట్టు రమేష్,కిషన్ రాజు, జీడి రమేష్, మేకల నరేందర్, ప్రభాకర్ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వెలిచాలను వెలివేయండి

- దళిత సంఘాల జెఎసి డిమాండ్

కరీంనగర్, సెప్టెంబరు 4 (జనంసాక్షి) : జిల్లా కాంగ్రెస్‌లో మరోసారి అంతర్గత విభేదాలు బహిర్గతమయ్యాయి. మానకొండూరు నియోజకవర్గానికి చెందిన దళిత సంఘాల జేఏసీ, కరీంనగర్ పార్లమెంట్ ఇన్‌ఛార్జి వెలిచాల రాజేందర్ రావును కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసింది. గత ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ- చేసిన రాజేందర్ రావు, ఎస్సీలను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నాడని పలువురు నేతలు ఆరోపించారు. జిల్లాలో జరిగే కాంగ్రెస్ కార్యక్రమాల్లో ప్రోటోకాల్‌ను ఉల్లంఘిస్తూ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఫొటోలు ఫ్లెక్సీలలో ముద్రించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ఆగ్రహం వ్యక్తం చేసిన ఎస్సీ సంఘాలు తెలంగాణ చౌక్‌లో నిరసన తెలిపాయి. కాంగ్రెస్ నేత రాజేందర్ రావు ఫ్లెక్సీని తగలబెట్టేందుకు ప్రయత్నించగా, పోలీసులు అడ్డుకున్నారు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణను అణగదొక్కే ప్రయత్నం జరుగుతోందని ఆరోపిస్తూ, వెంటనే వెలిశాల రాజేందర్ రావును కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేయాలని ఎస్సీ దళిత సంఘాల జేఏసీ డిమాండ్ చేసింది.

## స్కూలు బస్సు కిందపడి చిన్నారి మృతి

నల్గొండ, సెప్టెంబర్4 (జనంసాక్షి) : నల్గొండలో విషాదం చోటు-చేసుకుంది. స్కూల్ బస్సు కిందపడి ఎల్‌కేజీ చదువుతున్న చిన్నారి మృతిచెందింది. దేవరకొండ రోడ్డులోని ఓ ప్రైవేట్ స్కూల్ ప్రాంగణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మృతిచెందిన బాలికను జస్మిత (4)గా గుర్తించారు. బస్సును డ్రైవర్ రివర్స్ చేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. తీవ్రగాయాలపాలైన చిన్నారిని పాఠశాల సిబ్బంది ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు.. అప్పటికే మృతిచెందినట్లు- నిర్ధరించారు. దీంతో బాలిక తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.

## గిరిజన ఆశ్రమ వసతి గృహంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



మహబూబాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 4 (జనం సాక్షి): మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ జిల్లాలోని కురవి మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన వసతి గ ృహంలోని పరిసరాలు కంప్యూటర్ ల్యాబ్ తరగతి గదులు టాయిలెట్స్ కిచెన్ షెడ్ డైనింగ్ హాల్ లను పరిశీలించి ల్యాబ్లో పిల్లలు కంప్యూటర్ విద్యను అభ్యసిస్తున్న విధానాన్ని (కంప్యూటర్ తరగతులను) పరిశీలించారు ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన డిజిటల్ తరగతులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తరగతులను ఉపయోగించి విద్యార్థినిల యొక్క ప్రతిభలను వెలికి తీయాలన్నారు సబ్జెక్టులో ప్రతిభ కనబరచడానికి టైం టేబుల్ ప్రకారం తరగతులు నిర్వహించాలన్నారు స్వచ్ఛమైన త్రాగునీరు నాణ్యమైన వేడి వేడి ఆహారాన్ని అందించాలని పిల్లలకు వైద్య పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహించాలని విద్యార్థిని విద్యార్థుల యొక్క హాజరు శాతం పెంచాలని అలాగే ఉపాధ్యాయుల బయోమెట్రిక్ విధానం ద్వారా తరగతి లకు క్రమం తప్పకుండా హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. భోజనం సిద్ధం చేసే సిబ్బంది సరియైన పద్ధతులను పాటిస్తూ భోజనం సిద్ధం చేసి వడ్డించాలని సూచించారు. నూతనంగా నిర్మించే ఆశ్రమ పాఠశాల భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వార్డులు ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్, సాధారణ ప్రసవాల వివరాలు స్టోర్ గది సిబ్బంది హాజరు పట్టిక లను పరిశీలించారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు, షెడ్యూల్ ప్రకారం క్షేత్రస్థాయిలో జరిగే వైద్య కార్యక్రమాలు శిబిరాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, మాతా శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు, ఏఎన్ఎం,ఆశా, అంగన్వాడి, కార్యకర్తలు కలిసి సమిష్టిగా క్షేత్రస్థాయిలో పనిచేసి వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ స్త్రీ శిశు సంక్షేమాల శాఖ ల ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు కృషి చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక తహసిల్దార్ విజయ ఎంపీడీవో వీరబాబు మండల వైద్యాధికారి విరాజిత ఏఎంఓ రాములు తదితరులు ఉన్నారు.

## నేడు రేషన్ దుకాణాల బంద్

### రాష్ట్రవ్యాప్త బంద్‌కు డీలర్ల పిలుపు



హైదరాబాద్, సెప్టెంబరు4 (జనంసాక్షి) : తెలంగాణలో రేషన్ దుకాణాలు మూతపడనున్నాయి. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఆరోపిస్తూ రేషన్ డీలర్లు శుక్రవారం రాష్ట్రవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చారు. దీంతో రాష్ట్రంలోని అన్ని రేషన్ దుకాణాలు మూత పడనున్నాయి. ఎన్నికలకు ముందు తమకు నెలకు రూ. 5 వేల గౌరవ వేతనం ఇస్తామని, కమిషన్ పెంచుతామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చి 21 నెలలు గడుస్తున్నా వాటిని పట్టించుకోవడం లేదని తెలంగాణ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆరోపించింది. వీటితో పాటు- డీలర్ల కుటుంబాలకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, దుకాణాల అద్దె, బియ్యం దిగుమతి ఛార్జీలను కూడా ప్రభుత్వమే చెల్లించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఐదు నెలలుగా కమిషన్ బకాయిలతో పాటు గన్నీ బ్యాగుల బిల్లులను కూడా ప్రభుత్వం చెల్లించక పోవడంపై డీలర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యల పట్ల ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు బత్తుల రమేశ్ బాబు విమర్శించారు. తాము ప్రకటించిన ఒకరోజు బంద్‌తోనైనా ప్రభుత్వం స్పందించాలని, లేనిపక్షంలో తమ ఆందోళనను ఉధృతం చేస్తామని డీలర్లు హెచ్చరించారు. తమ డిమాండ్లను వెంటనే నెరవేర్చకపోతే, రాష్ట్రవ్యాప్తంగా నిరవధికంగా బియ్యం పంపిణీ నిలిపివేస్తామని స్పష్టం చేశారు. పెండింగ్ బకాయిలు చెల్లించకపోతే త్వరలోనే సచివాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరికలు జారీ చేశారు.

## నానోయూరియా వాడకంతో అధిక దిగుబడి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి



నర్సంపేట, సెప్టెంబర్ 4 (జనం సాక్షి) : నర్సంపేట మండలం గురజాల గ్రామంలో గురువారం డ్రోన్ ద్వారా నానో యూరియా పిచికారీ చేసే ప్రదర్శన, అవగాహన కార్యక్రమంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిధులు గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ రైతులు వివిధ పంటలకు నానో యూరియా వాడకం వల్ల పంటలకు కావలసిన నత్రజని అందడంతో పాటు రైతులకు ఖర్చు, శ్రమ తగ్గుతుందని అన్నారు. యూరియా కంటే నానో యూరియా మెరుగ్గా పనిచేస్తుందని, కాబట్టి అధికారులు కూడా రైతులకు నానో యూరియా పై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని అన్నారు. నానో యూరియాను డ్రోన్ల ద్వారా పిచికారి చేయొచ్చు కావున తక్కువ సమయం తక్కువ నీటితో, సమయం వ ృధా కాకుండా ఉపయోగపడుతుందని అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ రైతులు నానో యూరియా వినియోగించడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో ఉమారాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
5 సెప్టెంబర్ 2025

# మార్క్సియన్ ఎకనామిక్స్ అంటే ఏమిటి?


ప్రస్తుతం యావత్ ప్రపంచంలో కమ్యూనిస్టు ఉద్యమం వెనుక పట్టుపట్టి ఒడిదుడుకులతో నడుస్తోంది. అదే సమయంలో పచ్చి మితవాద శక్తులు యావత్ ప్రపంచాన్ని పెను భూతంలా ఆవరి స్తున్నాయి. భారత దేశంలో కూడా పచ్చి మితవాద శక్తులు పాలన పగ్గాలు చేపట్టి ఫాసిజం దిశగా ప్రయాణం సాగిస్తున్నాయి. భారతదేశంలో ప్రత్యేకించి తెలుగు నాట, కమ్యూనిస్టు ఉద్యమం చిన్నాభిన్నమై చుక్కాని లేని నావలా సాగుతోంది. కమ్యూనిస్టు శ్రేణుల్లో సైద్ధాంతిక అధ్యయనం కొరవడింది. ఉద్యమం దాదాపు సామాజిక మాధ్యమానికే పరిమితమౌతుంది. గత చరిత్రకు సంబంధించిన పత్రాలను సామాజిక మాధ్యమంలో చిన్నచిన్న భాగాలుగా అందిస్తే అయినా కమ్యూనిస్టు శ్రేణులు అధ్యయనం చేస్తారేమో, ఆ చారిత్రక అనుభవాల నుంచి గుణపాఠాలు తీసుకుని గతంలో జరిగిన తప్పులను సరిదిద్దుకుని ఐక్యమై, మితవాద పాలకవర్గాలను ప్రతిఘటిస్తాయనే చిరు ఆశతో, నవ శకం ప్రచురణలు తరఫున చారిత్రక పాత్రలను అందించటంలో భాగంగా, వెంకటేష్ ఆత్రేయ రచించిన మార్క్సిస్టు రాజకీయ అర్థ శాస్త్రం పెట్టుబడి మొదటి సంపుటి పరిచయ పుస్తకాన్ని ధారావాహికంగా అందిస్తున్నాము.

మార్క్సిజం అనేది వర్గ సంఘర్షణ సిద్ధాంతం, మార్క్సియన్ ఆర్థిక శాస్త్రాన్ని కలిగి ఉన్న ఒక సామాజిక, రాజకీయ సిద్ధాంతం . మార్క్సిజం మొదట 1848లో కార్ల్ మార్క్స్, ఫ్రెడరిక్ ఎంగెల్స్ రాసిన "ది కమ్యూనిస్ట్ మ్యానిఫెస్టో" అనే కరపత్రంలో బహిరంగంగా రూపొందించబడింది, ఇది వర్గ పోరాటం మరియు విప్లవం యొక్క సిద్ధాంతాన్ని వివరిస్తుంది.

1867లో ప్రచురించబడిన "దాస్ కాపిటల్"లో, మార్క్స్ మార్క్సియన్ ఆర్థిక శాస్త్రం ద్వారా పెట్టుబడిదారీ విధానంపై తన విమర్శను వివరించాడు. పెట్టుబడిదారీ విధానం లోపభూయిష్టమైనదని, చివరికి ఆర్థిక వ్యవస్థగా విఫలమవుతుందని మార్క్సిజం సాధారణంగా వాదిస్తుంది. పెట్టుబడిదారీ విధానంలో, వ్యాపార యజమానులు కర్మాగారాలు, పనిముట్లు, ముడి పదార్థాలు, తుది ఉత్పత్తులు మరియు లాభాలతో సహా అన్ని ఉత్పత్తి మార్గాలను నియంత్రిస్తారు. కార్మికులు – శ్రమ – వేతనాల కోసం నియమించబడతారు మరియు వారికి యాజమాన్య వాటా ఉండదు మరియు లాభాలలో వాటా ఉండదు. అంతేకాకుండా, కార్మికులకు చెల్లించే వేతనాలు పెట్టుబడిదారునికి వారి పని సృష్టించే ఆర్థిక విలువ కంటే తక్కువగా ఉంటాయి. ఈ లాభ వనరు శ్రమ మరియు మూలధనం మధ్య వర్గ పోరాటాన్ని సృష్టిస్తుంది.

మార్క్సియన్ ఆర్థిక శాస్త్రం 19వ శతాబ్దపు తత్వవేత్తలు, ఆర్థికవేత్తలు అయిన కార్ల్ మార్క్స్ ,ఫ్రెడరిక్ ఎంగెల్స్ నుండి ఉద్భవించిన ఆర్థిక ఆలోచనా విధానాన్ని సూచిస్తుంది. మార్క్సియన్ ఆర్థిక శాస్త్రం శాస్త్రీయ రాజకీయ ఆర్థిక వ్యవస్థ యొక్క విమర్శగా, తరువాత పెట్టుబడిదారీ విధానం యొక్క విమర్శగా ఉద్భవించింది.

పెట్టుబడిదారీ విధానంపై మార్క్సియన్ ఆర్థిక శాస్త్ర విమర్శ ప్రధానంగా మిగులు ఉత్పత్తులు, మిగులు విలువ పంపిణీపై దృష్టి పెట్టింది. మరింత ప్రత్యేకంగా చెప్పాలంటే, పెట్టుబడిదారీ వర్గం ఇతరుల దోపిడీ ద్వారా తనకోసం సంపదను పొందుతుందని మార్క్స్ వాదించాడు. నేడు మార్క్సియన్ ఆర్థిక శాస్త్రం అంత విస్తృతంగా ఉపయోగించబడలేదుబీ అయితే, 20 వ శతాబ్దంలో, తూర్పు ఐరోపాలో, అంటే మాజీ యు ఎస్ ఎస్ ఆర్ లో మార్క్సియన్ ఆర్థిక శాస్త్రం యొక్క అంశాలు ఉపయోగించబడ్డాయి. మార్క్సియన్ ఆర్థిక శాస్త్రానికి మూలస్తంభాలలో ఒకటి కార్ల్ మార్క్స్ యొక్క శ్రమ సిద్ధాంతం గురించిన ఆలోచనలు. శ్రమ సిద్ధాంతం విలువ ఒక వస్తువు యొక్క విలువను ఆ వస్తువును ఉత్పత్తి చేయడానికి అవసరమైన సగటు సమయం ద్వారా నిర్ణయించబడుతుందని వాదిస్తుంది. శ్రమ విలువ సిద్ధాంతానికి ఉదాహరణ ఏమిటంటే, ఒక టీ–షర్టు టోపీగా తయారు చేయడానికి సగం సమయం తీసుకుంటే, టోపీ టీ–షర్టు ధర కంటే రెండు రెట్లు ఎక్కువ ఉంటుంది. ఆడమ్ స్మిత్, డేవిడ్ రికార్డో వంటి ఇతర ఆర్థికవేత్తలలో కూడా విలువ యొక్క శ్రమ సిద్ధాంతం ప్రజాదరణ పొందింది. అయితే, కార్ల్ మార్క్స్, మార్క్సియన్ ఆర్థిక శాస్త్రం విలువ యొక్క శ్రమ సిద్ధాంతంపై మరింత దృక్పథాన్ని తీసుకున్నారుబీ అతను శ్రమకు విలువ యొక్క శ్రమ సిద్ధాంతాన్ని అన్వయించాడు, దీనిని శ్రమశక్తి అని పిలుస్తారు. శ్రమశక్తి అంటే ఒక కార్మికుడు వస్తువును ఉత్పత్తి చేయగల సామర్థ్యం.



కార్ల్ మార్క్స్ ఇంకా వాదిస్తూ, శ్రమశక్తి ఖర్చు అంటే అవసరమైన సామర్థ్యం ఉన్న కార్మికుడు పని చేయడానికి సమాజం భరించే మొత్తం గంటలు, ఖర్చు అని వాదించాడు. ఉదాహరణకు, ఇందులో కార్మికులకు ఆహారం పెట్టడం కూడా ఉంటుంది. కార్మికుల వేతనం కార్మికుడి శ్రమశక్తికి నేరుగా అనులోమానుపాతంలో ఉండాలని మార్క్స్ తేల్చిచెప్పారు. శ్రమశక్తి అనే భావన పెట్టుబడి దారీ సమాజంలో మిగులు విలువ పంపిణీని ప్రశ్నించడానికి దారితీసింది. పెట్టుబడిదారులు లాభాలను సాధించడానికి ఉద్యోగులను అధికంగా పని చేయించుకుంటారని, ఫలితంగా ఉద్యోగులు తమకు చెల్లించబడుతున్న దానికంటే ఎక్కువ విలువను ఉత్పత్తి చేస్తారని ఆయన వాదించారు. కార్ల్ మార్క్స్, మార్క్సియన్ ఆర్థిక శాస్త్రం ఒక వస్తువు యొక్క ధర లేదా విలువ రెండు విషయాలలో ఒకదానిపై ఆధారపడి ఉంటుందని నమ్ముతారు – దాని విలువ లేదా దాని ఉపయోగ విలువ. విలువ ఇతర వస్తువులతో పోలిస్తే వస్తువు యొక్క విలువను సూచిస్తుంది. ఉపయోగ విలువ అనేది వస్తువు యొక్క ఉపయోగాన్ని లేదా తదుపరి పనులు లేదా పనిని పూర్తి చేయగల సామర్థ్యాన్ని సూచిస్తుంది. ఉదాహరణకు, కారు యొక్క ఉపయోగ విలువ అనేది పాయింట్ ఏ నుండి పాయింట్ బి కి ఒకరిని తీసుకెళ్లగల సామర్థ్యం.

వస్తువులలోని అన్ని విలువలు మానవ శ్రమ నుండే ఉద్భవించాయని మార్క్స్ వాదించాడు. విలువ అన్ని వస్తువులలో సాధారణం అనే ఆలోచనను అంచనా వేయడం ద్వారా అతను ఈ నిర్ణయానికి వచ్చాడు మరియు మానవ శ్రమ ప్రధానంగా వస్తువులను సృష్టిస్తుంది. అలాగే, ఒక వస్తువు విలువ ఆ వస్తువులో పెట్టబడిన మానవ శ్రమ పరిమాణంపై ఆధారపడి ఉంటుందని ఆయన తేల్చారు. విలువ పెరిగితే, అది శ్రమ పెరుగుదల ఫలితంగా ఉండేది. అందుకే కార్ల్ మార్క్స్ మరియు మార్క్సియన్ ఆర్థిక శాస్త్రం విలువ యొక్క శ్రమ సిద్ధాంతాన్ని స్వీకరించారు.

3.మార్క్సియన్ అర్థశాస్త్రం పెట్టుబడిదారీ విధానంపై విమర్శ పెట్టుబడిదారీ విధానంపై మార్క్సియన్ ఆర్థిక శాస్త్రం యొక్క రెండు ప్రధాన విమర్శలు ఏమిటంటే, పెట్టుబడిదారీ విధానం కార్మికులను దూరం చేస్తుంది. మిగులు ఉత్పత్తి, మిగులు విలువ న్యాయంగా పంపిణీ చేయబడవు. పెట్టుబడిదారీ విధానం ప్రజలను దూరం చేస్తుందని కార్ల్ మార్క్స్ వాదించాడుబీ ఇంకా, స్వేచ్ఛా మార్కెట్‌లో సరఫరా, డిమాండ్ కారణంగా ఇది జరుగుతుందని ఆయన వాదించాడు.

స్వేచ్ఛా మార్కెట్ యొక్క ఆకస్మిక స్వభావం ప్రజలను అధిక పనిలో పడవేసి, వారు చేయకూడని పనులపై పనిచేయమని బలవంతం చేస్తుందని మార్క్స్ సూచించాడు. సరఫరా, డిమాండ్ వంటి మార్కెట్ శక్తులు ప్రజలు ఎంత పని చేస్తారో నియంత్రిస్తాయి కాబట్టి, ప్రజలు యంత్రాలలా భావిస్తారని ఆయన వివరించాడు. అదనంగా, పెట్టుబడిదారీ విధానం మిగులు ఉత్పత్తిని, మిగులు విలువను న్యాయంగా పంపిణీ చేయలేదని, ఎందుకంటే యజమానులు, యజమానులు లాభాలను పొందేందుకు తమ కార్మికులపై అధిక పని చేయించుకుంటారని ఆయన వాదించారు.

**మార్క్సియన్ అర్థశాస్త్రం విమర్శ**

మార్క్సియన్ ఆర్థిక శాస్త్రంపై విమర్శకు ప్రధాన అంశాలలో ఒకటి దాని అస్థిరత. అలాగే, సోషలిస్ట్ సమాజాన్ని సాధించడానికి విప్లవం అవసరం అనే మార్క్సిజం ఆలోచనలతో ఆధునిక సోషలిస్టులు విభేదిస్తున్నారు. అదనంగా, స్వేచ్ఛా మార్కెట్లు మరియు మార్పిడులు గణనీయమైన దీర్ఘకాలిక ఆర్థిక వృద్ధిని చూపుతున్నాయని నిరూపించబడ్డాయ. సిఎఫ్ఐ అనేది గ్లోబల్ కమర్షియల్ బ్యాంకింగ్ ,క్రెడిట్ అనలిస్ట్ ( సి బిసిఎ) సర్టిఫికేషన్ ప్రోగ్రామ్ యొక్క అధికారిక ప్రొవైడర్, ఇది ఎవరైనా ప్రపంచ స్థాయి ఆర్థిక విశ్లేషకుడిగా మారడానికి సహాయపడటానికి రూపొందించబడింది. మీ కెరీర్‌ను ముందుకు తీసుకెళ్లడానికి, దిగువన ఉన్న అదనపు వనరులు ఉపయోగకరంగా ఉంటాయి.

4.మార్క్సియన్ ఆర్థిక శాస్త్రం అనేక విభిన్న సిద్ధాంతాలను కలిగి ఉంటుంది బహుళ ఆలోచనా విధానాలను కలిగి ఉంటుంది, ఇవి కొన్నిసార్లు ఒకదానికొకటి విరుద్ధంగా ఉంటాయిబీ చాలా సందర్భాలలో మార్క్సియన్ విశ్లేషణ ఇతర ఆర్థిక విధానాలను పూర్తి చేయడానికి లేదా భర్తీ చేయడానికి ఉపయోగించబడుతుంది. సోవియట్ యూనియన్‌లో సోషలిస్ట్ నిర్మాణం యొక్క లక్ష్యాలు, అవసరాలు , రాజకీయ పరిస్థితులకు మార్క్సిస్ట్ ఆర్థిక సిద్ధాంతాన్ని వర్తింపజేయడానికి ప్రయత్నించిన లెవ్ గాటోవ్స్కీ వంటి సోవియట్ ఆర్థికవేత్తల రచనలలో ఒక ఉదాహరణను చూడవచ్చు , సోవియట్ రాజకీయ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి దోహదపడిందిహా


పెట్టుబడిదారీ విధానంలో సంక్షోభంహా, వివిధ రకాల ఆర్థిక వ్యవస్థలలో మిగులు ఉత్పత్తి, మిగులు విలువహాయొక్క పాత్ర పంపిణీ, ఆర్థిక విలువ యొక్క స్వభావం, మూలం, ఆర్థిక, రాజకీయ ప్రక్రియలపై తరగతి , వర్గ పోరాట ప్రభావం, ఆర్థిక పరిణామ ప్రక్రియ వంటి అంశాలను మార్క్సియన్ ఆర్థిక శాస్త్రం విభిన్నంగా పరిశీలిస్తుందిహా. మార్క్సియన్ ఆర్థిక శాస్త్రం – ముఖ్యంగా విద్యారంగంలో – మార్క్సిజం నుండి రాజకీయ భావజాలంగా, అలాగే మార్క్సిస్ట్ ఆలోచన యొక్క సాధారణ అంశాల నుండి వేరు చేయబడింది: ఆర్థిక శాస్త్రం, ఆర్థిక అభివృద్ధిని అర్థం చేసుకోవడానికి మార్క్స్ యొక్క అసలు విధానం విప్లవాత్మక సోషలిజంహాయొక్క తన స్వంత వాదన నుండి మేధోపరంగా స్వతంత్రంగా ఉందనే అభిప్రాయాన్ని ఇది ప్రతిబింబిస్తుంది. మార్క్సియన్ ఆర్థికవేత్తలు మార్క్స్, విస్తృతంగా తెలిసిన ఇతర మార్క్సిస్టుల రచనలపై పూర్తిగా ఆధారపడరు, కానీ మార్క్సిస్ట్, మార్క్సిస్ట్ కాని మూలాల నుండి తీసుకుంటారు. ఒక భిన్న సంప్రదాయవాద పాఠశాలగా పరిగణించబడుతున్నమార్క్సియన్ పాఠశాల, అస్థిరత, విఫలమైన అంచనాలు మరియు 20వ శతాబ్దంలో నామమాత్రంగా కమ్యూనిస్ట్ దేశాల ఆర్థిక ప్రణాళిక యొక్క పరిశీలనకు సంబంధించిన వాదనల ద్వారా విమర్శించబడింది. జార్జ్ స్టిగ్లర్, రాబర్ట్ సోలో వంటి ఆర్థికవేత్తల ప్రకారం, మార్క్సిస్ట్ ఆర్థిక శాస్త్రం ఆధునిక ఆర్థిక శాస్త్రానికి సంబంధించినది కాదు, "వాస్తవంగా ఎటువంటి ప్రభావాన్ని చూపదు" "ఆధునిక ఆర్థికవేత్తలలో కొద్దిమందిని మాత్రమే సూచిస్తుంది". అయితే, మార్క్సియన్ పాఠశాల యొక్క కొన్ని ఆలోచనలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ప్రధాన స్రవంతిలో అర్థం చేసుకోవడానికి దోహదపడ్డాయి. మార్క్సియన్ ఆర్థిక శాస్త్రంలో అభివృద్ధి చేయబడిన కొన్ని భావనలు, ముఖ్యంగా మూలధన సంచితం, వ్యాపార చక్రానికిసంబంధించినవి, పెట్టుబడిదారీ వ్యవస్థలలో ఉపయోగం కోసం అమర్చబడ్డాయి. అలాంటి ఒక ఉదాహరణ జోసెఫ్ షుంపీటర్ యొక్క సృజనాత్మక విధ్వంసం భావన.

రాజకీయ ఆర్థిక వ్యవస్థ విమర్శపై మార్క్స్ రాసిన గొప్ప రచన దాస్ కాపిటల్ (రాజధాని: రాజకీయ ఆర్థిక వ్యవస్థపై విమర్శ) మూడు సంపుటాలుగా ప్రచురించబడింది, వీటిలో మొదటి సంపుటి మాత్రమే అతని జీవితకాలంలో (1867) ప్రచురించబడిందిబీ మిగిలినవి ఫ్రెడరిక్ ఎంగెల్స్ మార్క్స్ నోట్స్ నుండి ప్రచురించబడ్డాయి. మార్క్స్ ప్రారంభ రచనలలో ఒకటైన క్రిటిక్ ఆఫ్ పొలిటికల్ ఎకానమీ ఎక్కువగా దాస్ కాపిటల్‌లో చేర్చబడింది, ముఖ్యంగా వాల్యూమ్ 1 ప్రారంభంలో. దాస్ కాపిటల్ రాయడానికి సన్నాహకంగా మార్క్స్ చేసిన గమనికలు 1939లో గ్రండ్రిస్సే పేరుతో ప్రచురించబడ్డాయి.



డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి
కాకతీయ విశ్వవిద్యాలయం

# ఎవరు గురువు?



మన సంస్కృతిలో "గురువు" అన్న మాటకు అత్యంత గౌరవం ఉంది. "మాతా, పితా, గురు, దైవం" అనే పదక్రమం ఈ మాటలోని స్థానం ఎంత ఉన్నతమో చాటుతుంది. గురువు అంటే కేవలం పాఠాలు చెప్పేవాడు మాత్రమే కాదు, జీవన విద్యను బోధించేవాడు. జీవితాన్ని సమర్థంగా గడిపే నైపుణ్యాన్ని, విలువలను, ధ్యేయాన్ని విద్యార్థిలో నాటే అతి పవిత్ర పాత్రగలవాడు గురువు. అంతేకాదు గురువు యొక్క మార్గ దర్శనం – కేవలం విద్య మాత్రమే కాదు, జీవన ధ్యేయం సామాన్యంగా "చదువు" అనగానే మనకు పాఠశాలలో నేర్పించే విషయాలు గుర్తొస్తాయి. కానీ నిజంగా విద్య అనేది జీవనానికి మార్గనిర్దేశం చేయాలి. దీనికి మొదటి మెట్టు – గురువు బోధన.

పుస్తకాల్లో ఉండే అక్షరాలను పాఠంగా చెప్పడమే కాకుండా, వాటి వెనుక ఉన్న జీవన భావనను, అన్వయాన్ని, అవసరాన్ని విద్యార్థికి అర్థమయ్యేలా బోధించగలగడమే నిజమైన గురువు ప్రత్యేకత.

ఉదాహరణకి, చాణక్యుడు చంద్రగుప్తుని రూపాంతరం చేసి చక్రవర్తిగా తీర్చిదిద్దాడు. తాత్కాలికంగా చూశారంటే, అది కేవలం రాజకీయ బోధన కాదు – అది ధైర్యం, ధ్యేయనిర్ధారణ, ధర్మాన్ని బోధించడమే. అలాంటి మార్గదర్శకులు కాలాన్ని మార్చగలరు. గురువు–జ్ఞానాన్ని వెలిగించే దీపం..గురు అనే పదం సంస్కృతంలో "గు" అంటే చీకటి, "రు" అంటే తొలగించేవాడు అని అర్థం. అంటే చీకటిని తొలగించి వెలుగు చూపించేవాడు గురువు. విద్యార్థి చిన్న నాటి నుంచి కాలుష్యం లేని మనస్సుతో ముందుకు సాగాలంటే, గురువు మొదటి దీపం."జ్ఞానమే శక్తి" అనే మాట బహుళంగా వినిపిస్తుంది. కానీ ఆ శక్తిని విద్యార్థికి అందించగలది గురువు మాత్రమే. గురువు విద్యార్థికి సంకల్పబలం, ఆత్మవిశ్వాసం, మరియు విజ్ఞానబలం అందించే మహోన్నత వ్యక్తి.

గురువు పాత్ర – శ్రమతో, సృజనతో..ఒకే తరగతిలో 40 మంది పిల్లలుంటారు. వారిలో కొంతమందికి చదువు త్వరగా అర్థమవుతుంది, ఇంకొంతమందికి తేడాగా అర్థమవుతుంది. మరికొంతమంది అస్సలు ఆసక్తి చూపించకపోవచ్చు. ఇలాంటి విభిన్న మేధస్సులను, అభిరుచులను గుర్తించి వారికి అనుగుణంగా బోధించాలంటే గురువుకి సృజనాత్మకత, ధైర్యం, సహనం తప్పనిసరి. ఇలాంటి పరిస్థితుల్లో: పాఠాలను కథలుగా మార్చడం,ప్రాక్టికల్‌గా చూపించడం, ఆటల ద్వారా నేర్పడం,ప్రతి విద్యార్థిని అర్థం చేసుకునే భాషలో వివరించడం – ఇవన్నీ ఒక కళ. ఈ కళను అభ్యసించడమే ఉపాధ్యాయుని సాధన.

**నేటి టెక్నాలజీ యుగంలో గురువు అవసరం ఇంకెంత?**

చాలామంది టెక్నాలజీ వల్ల గురువుల అవసరం తగ్గిపోతుందేమో అనుకుంటున్నారు. కానీ ఇది అపోహ. యూట్యూబ్, ఆన్‌లైన్ కోర్సులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇవన్నీ ఓ హంతకుడు ఖడ్గం వలె కారాదు! దాన్ని ఎలా ఉపయోగించాలో తెలియాలి. అర్థం చేసుకునే మార్గాన్ని గురువు చూపించాలి. ఎవరైనా యూట్యూబ్ వీడియో చూస్తారు. కానీ అది నిజంగా వారికి ఉపయోగపడిందా?వారు ఆ సందేహాన్ని ఎవరితో పంచుకుంటారు?అది సరైనదా కాదా ఎలా తెలుస్తారు?అక్కడే ఒక సజీవ గురువు అవసరం.ప్రశ్నల ప్రాధాన్యత – బుద్ధిని మేల్కొలుపు ప్రశ్నించడం అనేది జిజ్ఞాసకి అద్దం. మంచి గురువు ఎప్పుడూ విద్యార్థిని ప్రశ్నించమని ప్రోత్సహిస్తాడు. ఎందుకు? ఎలా? అనే ప్రశ్నలు తలెత్తినప్పుడే ఆలోచన మొదలవుతుంది. ఆలోచనతోనే జ్ఞానం పెరుగుతుంది. "నేర్పించడం" కన్నా "ఆలోచింపజేయడం" గొప్పతనం.

**గురువు ఒక ఆత్మవిశ్వాస దాత..**

పిల్లల పుట్టుపూర్వోత్తరాలను, సామాజిక పరిస్థితులను చూసి వారిని చిన్నచూపు చూడకుండా, "నీ వల్ల కాదు" అనే మాట చెప్పకుండా, "నీ వల్లే అవుతుంది" అనే విశ్వాసాన్ని నూరిపోసేవాడు గురువు. విద్యార్థిలో నాలాంటి వాడికి ఏమవుతుందిలే! అనే నమ్మకాన్ని "నేనూ చేయగలను" అనే ధైర్యంగా మల్చేవాడు గురువు.

**ఉపాధ్యాయ వృత్తి - గౌరవనీయమైన బాధ్యత..**

ప్రపంచ దేశాల్లో ఉపాధ్యాయ వృత్తికి గౌరవం తగ్గిపోతుందని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కానీ మన దేశం మాత్రం ఇప్పటికీ ఉపాధ్యాయునికి దేవతల స్థానమిస్తోనే ఉంది. గురుపౌర్ణమి రోజున "గురువుకు నమస్కారం" అనే మాటలు వేదాలు చెప్పిన రోజులనుంచి, నేటి స్కూల్ డైరీలలో "గురువు మాటే శాసనం" అని రాసే స్థితి వరకూ మన దేశ సంస్కృతి గురువు గౌరవాన్ని కొనసాగిస్తూనే ఉంది. **సమాజం.. గురువుని ఎదగనివ్వాలి? విద్యా విధానంలో మార్పులు తప్పనిసరి. పాఠ్యపుస్తకాల భారాన్నితగ్గించాలి.** ఉపాధ్యాయ శిక్షణలో నైపుణ్యాలను కూర్చాలి. బోధనకు స్వేచ్ఛ ఇవ్వాలి. ఒక్కో విద్యార్థి ప్రత్యేకత గుర్తించేందుకు తగిన వనరులు అందించాలి. విద్యార్థుల భవిష్యత్తు, దేశ భవిష్యత్తు గురువుల చేతిలోనే ఉంది. గురువులు జ్ఞానం మాత్రమే కాక, విలువలు, నైతికత, జవాబుదారితనాన్ని బోధించాలి. విద్యార్థి విజ్ఞానం సంపాదిస్తే, వ్యక్తిత్వం కూడా పుష్టిపడాలి. సత్ప్రవర్తన, నిజాయితీ, కృషి, గౌరవం, దయ – ఇవన్నీ కూడా విద్యలో భాగమే. ఈ లక్ష్యంతో ముందుకు సాగే గురువులు, దేశానికి వెలుగులు నింపుతారు. అలాంటి గురువు లక్షల మందికి మార్గం చూపుతాడు. గురువు ఒకరు మారితే, ఒక తరం మారుతుంది. ఒక తరం మారితే, ఒక సమాజం మారుతుంది.

సమాజం మారితే దేశం మారుతుంది.



మేకిరి దామోదర్
సామాజిక విశ్లేషకులు
వరంగల్ 9573666650

## హాజరవుతూనే ఉన్నాం

తన అంగి ముడతలుపడ్డ ఆ జేబుకు
"కలం"..లేనిదే కడప దాటని మొండితనం మా
గురువుది...
తన కడుపున పుట్టినోళ్ళ కంటే తనెక్కువ సార్లు
చంకనేస్కోని తిరిగింది ఆ పుస్తకాలనే..
వయసు మీదపడ్డ తనకు బాగా
యాదికున్న తొవ్వ మా బడిదే....
ఎన్ని జాగలు సంపాదించిన ఆ చెక్క కుర్చీల
కూకుంటనే తను శ్రీమంతుడు...
మసకబారిన కండ్లతో చీకట్లో కూడా
తను మాత్రమే చూడగలిగేది ఆ నల్లబల్లను...
అరవైలో కూడా తన కాళ్ళకి
బలాన్నిచ్చి ఉర్కిచ్చేది ఆ బడి గంట సప్పుడే....
తనకెంత బల్గమున్న అడుగేస్తే
పలకరిచ్చేది ఆ వేల విద్యార్థులే....
పిల్లల అల్లరి లేని నిశ్శబ్దం కూడా
తనకొక చెరసాల లాంటిదే...
తన చేతిలో బెత్తం మా "కాకిరి బికిరి"
రాతను మార్చితే...
మా సార్ బడికి రావద్దని కోరుకున్న
రోజుల నుండి తనని మరిచిపోలేని
రోజులుగా మారాయి...
తన రూపాన్ని మేము అక్షరాలతో చెక్కుకుంటే...
మా స్థాయిని తను ఆకాశంలో
చూసుకుంటాడు.
తన పాఠమెప్పుడు సంపాదన గురించి
చెప్పలేదు.
సంస్కారాన్ని మాత్రమే నేర్పించింది...
మార్కులేయలేని బంధం మా గురుశిష్యులది.....
అదెప్పుడు హాజరవుతూనే ఉంటది..
ఒకసారి కలలో...
ఇంకోసారి కన్నీళ్లలో..
మరోసారి మాటల్లో...
ఎప్పటికి జ్ఞాపకాల్లో....
తరగతి గది దాటితే తనెంత
ఒంటరో ఆ నాలుగ్గోడలకే తెలుసు..
ఆ ఒంటరి మనసుకి ఔషధమే తన విద్యార్థులు....
పాఠాలు చెప్పిన గురువులను పలకరిస్తూ ఉంటే
అది మన పిల్లలకి మనం నేర్పుతున్న ఒక
పాఠమవుతుంది....
వాళ్ళెక్కడున్న సరస్వతి పుత్రులే....
మేమెక్కడున్న వారి ప్రియ శిష్యులమే...

తుమ్మల కల్పన రెడ్డి
9640462142

# భారత్‌లో "ఇథనాల్" రాజకీయాలు

ఇథనాల్‌ను పెట్రోల్‌లో కలిపి వాడటం, ఇటీవలి సంవత్సరాలలో ప్రపంచ వ్యాప్తంగా ప్రజాదరణ పొందిన ఒక ధోరణి. ఈ పద్ధతిని ప్రధానంగా శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించడానికి, పర్యావరణ సమస్యలను పరిష్కరించడానికి, ఇంధన ధరలను నియంత్రించడానికి ఉపయోగిస్తున్నారు. ఈ వ్యాసం ఇథనాల్–పెట్రోల్ మిశ్రమ ఇంధనం (ఎథనాల్ బ్లెండెడ్ పెట్రోల్) యొక్క లాభాలు మరియు నష్టాలను విశ్లేషిస్తుంది. అలాగే ఈ పద్ధతి యొక్క ఆర్థిక, పర్యావరణ, సాంకేతిక ప్రభావాలను పరిశీలిస్తుంది.

ఇథనాల్ అనేది చెరకు, మొక్కజొన్న, గోధుమలు వంటి వ్యవసాయ ఉత్పత్తుల నుండి తయారు చేయబడే ఒక రకమైన ఆల్కహాల్. ఈ ఇథనాల్‌ను పెట్రోల్‌తో కలిపి ఈ–10 (10 శాతం ఇథనాల్, 90 శాతం పెట్రోల్), ఈ– 20 (20 శాతం ఇథనాల్, 80 శాతం పెట్రోల్) వంటి మిశ్రమ ఇంధనాలను తయారు చేస్తారు. ఈ పద్ధతి ప్రపంచవ్యాప్తంగా, ముఖ్యంగా భారతదేశం, బ్రెజిల్, మరియు అమెరికా వంటి దేశాలలో విస్తృతంగా అమలు చేయబడుతోంది. భారతదేశంలో, ప్రభుత్వం 2030 నాటికి ఈ–20 ఇంధనాన్ని సమగ్రంగా అమలు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది, దీని ద్వారా శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించడం మరియు పర్యావరణ రక్షణను ప్రోత్సహించడం జరుగుతుంది.

**ఇథనాల్‌తో లాభాలు: పర్యావరణానికి ప్రయోజనకరం:**

ఇథనాల్ ఒక పునరుత్పాదక ఇంధనం, ఇది వ్యవసాయ ఉత్పత్తుల నుండి తయారవుతుంది. ఇథనాల్‌ను పెట్రోల్‌తో కలిపినప్పుడు, కార్బన్ డై ఆక్సైడ్ (సీఓ2) అలాగే ఇతర హానికరమైన వాయువుల ఉద్గారాలు తగ్గుతాయి. ఇథనాల్ దహనం సమయంలో శిలాజ ఇంధనాల కంటే తక్కువ కాలుష్యాన్ని విడుదల చేస్తుంది. ఇది గ్లోబల్ వార్మింగ్‌ను తగ్గించడంలో సహాయపడు తుంది. ఉదాహరణకు, ఈ–10 ఇంధనం సాధారణ పెట్రోల్ కంటే 4-7 శాతం తక్కువ సీఓ–2 ఉద్గారాలను ఉత్పత్తి చేస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి.

**శిలాజ ఇంధనాలపై ఆధారపడటం తగ్గించడం:**

ఇథనాల్ ఉత్పత్తి స్థానిక వ్యవసాయ ఉత్పత్తులపై ఆధారపడి ఉంటుంది. ఇది దిగుమతి చేసుకునే చమురుపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది. భారతదేశం వంటి దేశాలు, ఇవి పెద్ద మొత్తంలో చమురును దిగుమతి చేస్తాయి. ఇథనాల్ బ్లెండింగ్ ద్వారా ఆర్థిక భారాన్ని తగ్గించవచ్చు. ఇది దేశ ఇంధన భద్రతను మెరుగుపరుస్తుంది.

**వ్యవసాయ రంగానికి ఉపయోగం:**

ఇథనాల్ ఉత్పత్తి చెరకు, మొక్కజొన్న వంటి పంటలపై



ఆధారపడి ఉంటుంది. ఇది రైతులకు అదనపు ఆదాయ మార్గాన్ని అందిస్తుంది. భారతదేశంలో చెరకు రైతులు ఇథనాల్ ఉత్పత్తి ద్వారా మంచి ఆదాయాన్ని పొందుతున్నారు. ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుంది.

ఇథనాల్ ఉత్పత్తి స్థానికంగా జరుగుతుంది కాబట్టి, ఇంధన ధరలు అంతర్జా తీయ చమురు మార్కెట్‌లోని హెచ్చుతగ్గులపై తక్కువగా ఆధారపడతాయి. ఇది ఇంధన ధరలను స్థిరంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇథనాల్‌లో ఆక్సిజన్ శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది ఇంజిన్‌లో దహన ప్రక్రియను మెరుగుపరుస్తుంది. ఇది ఇంజిన్ యొక్క సామర్థ్యాన్ని కొంత వరకు పెంచుతుంది. అలాగే హానికరమైన వాయువుల ఉద్గారాలను తగ్గిస్తుంది. ఇథనాల్ ఒక హైగ్రోస్కోపిక్ పదార్థం. అంటే ఇది నీటిని సులభంగా గ్రహిస్తుంది. ఇది ఇంధన వ్యవస్థలో తుప్పు (కొరోషన్) సమస్యలను కలిగిస్తుంది. ముఖ్యంగా పాత వాహనాలలో అంటే ... 2020 కంటే ముందు తయారు అయిన వాహనాలలో అధిక ఇథనాల్ శాతం (ఉదాహరణకు ఈ–20 లేదా అంతకంటే ఎక్కువ) ఉన్న ఇంధనం, ఇంజెక్షన్ లో గల రబ్బరు ఇతర ప్లాస్టిక్ భాగాలను దెబ్బతీస్తుంది. ఇది వాహన నిర్వహణ ఖర్చులను పెంచుతుంది.

**ఆహార భద్రతపై ప్రభావం:**

ఇథనాల్ ఉత్పత్తికి మొక్కజొన్న, చెరకు వంటి ఆహార పంటలు ఉపయోగించబడతాయి. ఇది ఆహార ఉత్పత్తుల ధరలను పెంచడానికి దారితీస్తుంది. ఇది ఆహార భద్రతను ప్రభావితం చేస్తుంది. ఉదాహరణకు, మొక్కజొన్నను ఇథనాల్ ఉత్పత్తికి ఎక్కువగా ఉపయోగిస్తే, ఆహారం కోసం దాని లభ్యత తగ్గుతుంది. ముఖ్యంగా ప్రపంచంలోనే అత్యంత అధిక జనాభా కలిగిన భారత దేశంలో ఇప్పటికే ఆహార భద్రత సమస్య ఉంది. వాహనాల ఇంధనం కోసం ఆహార ధాన్యాలను త్యాగం చేయలేం. జనాభా తక్కువగా కలిగిన దేశాలకు ఇథనాల్ వాడకం కలిసివస్తుంది.

**ఇంధన సామర్థ్యం తగ్గడం:**

ఇథనాల్‌లో శక్తి సాంద్రత (ఎనర్జీ డెన్సిటీ) సాధారణ పెట్రోల్ కంటే తక్కువగా ఉంటుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. కనుక ఇథనాల్ వల్ల ఈ–10 లేదా ఈ -20 ఇంధనం ఉపయోగించే వాహనాలు తక్కువ మైలేజీని ఇస్తాయి. ఉదాహరణకు, ఈ–10 ఇంధనం సాధారణ పెట్రోల్ కంటే 3-5 శాతం తక్కువ మైలేజీ ఇస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. కనుక మనదేశంలో ఉపయోగించే వాహనాలు అందుకు అనుగుణంగా లేకపోవడం వల్ల వినియోగదారులపై అదనపు ఆర్థిక భారం పడుతుంది.

ఇథనాల్ ఉత్పత్తి ప్రక్రియకు పెద్ద మొత్తంలో నీరు, శక్తి, మరియు ఇతర వనరులు అవసరం ఉంటుంది. ఇది ఉత్పత్తి ఖర్చులను బాగా పెంచుతుంది. మరి కొన్ని సందర్భాల్లో ఇంధన ధరలను కూడా పెంచవచ్చు. అదనంగా, ఇథనాల్ ఉత్పత్తి కోసం భూమి వినియోగం పెరగడం వల్ల అడవుల నిర్మూలన సంభవిస్తుంది. దానితో పర్యావరణ సమస్యలు తలెత్తవచ్చు.

**సాంకేతిక సవాళ్లు:**

అన్ని వాహనాలు అధిక ఇథనాల్ శాతం ఉన్న ఇంధనాన్ని ఉపయోగించడానికి అనుకూలంగా ఉండవు. ఫ్లెక్స్–ఫ్యూయల్ వాహనాలు మాత్రమే ఈ–85 వంటి అధిక ఇథనాల్ శాతం ఉన్న ఇంధనాన్ని సమర్థవంతంగా ఉపయోగించగలవు. సాధారణ వాహనాలలో అధిక ఇథనాల్ శాతం ఉన్న ఇంధనం ఉపయోగించడం వల్ల ఇంజిన్ దెబ్బతినే ప్రమాదం ఉంటుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. భారతదేశంలో, ఇథనాల్ బ్లెండింగ్ కార్యక్రమం దేశ ఇంధన విధానంలో ముఖ్యమైన భాగం. 2025 చివరి నాటికి ఈ–20 ఇంధనాన్ని అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇది చమురు దిగుమతులను తగ్గించడంలో, రైతులకు ఆర్థిక ప్రయోజనాలను అందించడంలో, మరియు పర్యావరణ రక్షణలో సహాయపడుతుంది. అయితే, ఈ కార్యక్రమం అమలు చేయడంలో అనేక సవాళ్లు ఉన్నాయి. వీటిలో ఇథనాల్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం, వాహనాల అనుకూలతను నిర్ధారించడం, అలాగే ఆహార భద్రతపై ప్రభావాన్ని తగ్గించడం వంటివి ముందుగా చేపట్టవలసి ఉంది. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో అది సాధ్యమేనా అన్నది సందేహాలు కలుగిస్తున్నాయి .

ఇథనాల్‌ను పెట్రోల్‌లో కలిపి ఉపయోగించడం వల్ల గణనీయమైన లాభాలు అలాగే నష్టాలు రెండూ కూడా ఉన్నాయి. పర్యావరణ సౌహార్దత, శిలాజ ఇంధనాలపై ఆధారపడటం తగ్గించడం, అలాగే రైతులకు ఆర్థిక ప్రయోజనాలు వంటి లాభాలు ఈ పద్ధతిని ఆకర్షణీయంగా ఉన్నాయి. అయితే, ఇంజిన్ లో సాంకేతిక సమస్యలు, ఆహార భద్రతపై ప్రభావం,ఇంధన సామర్థ్యం తగ్గడం వంటి నష్టాలు ఈ పద్ధతి అమలులో సవాళ్లను విసురుతున్నాయి. ఈ సమస్యలను పరిష్కరించడానికి, సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగుపరచడం, ఇథనాల్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం, మరియు ఆహార భద్రతను నిర్ధారించడం అవసరం. ఈ సమతుల్య విధానంతో, ఇథనాల్ బ్లెండెడ్ పెట్రోల్ భవిష్యత్తులో స్థిరమైన ఇంధన పరిష్కారంగా మారవచ్చు. ఈ సమస్యల పరిష్కారం వైపు భారత ప్రభుత్వం ముందుగా దృష్టి పెట్టాలి.

**రాజకీయాలు:**

**కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కుమారులు** నిఖిల్ గడ్కరీ పెద్ద కుమారుడు. ఇతను వ్యాపారవేత్త. ఇతను సియాన్ ఆగ్రో ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ ఉన్నాడు. అతనికి చక్కెర, ఇథనాల్, (ఎఫ్.ఎమ్.సీ.జీ),(ఎల్.పీ.జీ), అలాగే డీజిల్ వంటి దిగుమతులతో సహా వివిధ పరిశ్రమలుఉన్నాయి.

నితిన్ గడ్కరీ రెండో కుమారుడు "సారంగ్ గడ్కరీ"ఇతను కూడా ఒక వ్యాపారవేత్త. మానస్ ఆగ్రో ఇండస్ట్రీస్, సియాన్ ఆగ్రో ఇండస్ట్రీస్‌లో తన సోదరుడితో కలిసి పనిచేస్తున్నాడు. నిఖిల్ మరియు సారంగ్ ఇద్దరూ తమ కంపెనీల ద్వారా ఇథనాల్ ఉత్పత్తిలో పాల్గొంటున్నారు.

–ఇథనాల్ ప్రొడక్షన్ వారి కంపెనీ మానస్ ఆగ్రో ఇండస్ట్రీస్ చక్కెర కర్మాగారం నుండి ఉత్పత్తి చేయబడిన మొలాసిస్ నుండి ఇథనాల్‌ను ఉత్పత్తి చేస్తుంది. వారు సీఓ–2 నుండి ఇథనాల్‌ను ఉత్పత్తి చేయాలని కూడా యోచిస్తున్నారు. నిఖిల్ నడుపుతున్న సియాన్ ఆగ్రో ఇండస్ట్రీస్, ఇథనాల్ పరిశ్రమలో గణనీయమైన పెట్టుబడులు కలిగి ఉంది. వారు ఉత్పత్తిని పెంచే ప్రణాళికలతో. ఇద్దరు సోదరులు నడుపుతున్న మానస్ ఆగ్రో ఇండస్ట్రీస్, ఉమ్రేడ్ తహసీల్‌లో ఒక చక్కెర కర్మాగారాన్ని కలిగి ఉన్నారు. ఇది ఇథనాల్ ఉత్పత్తికి మొలాసిస్‌ను ఉత్పత్తి చేస్తుంది.

వీరి వ్యాపార టర్నోవర్ దాదాపు రూ. 1,100 కోట్ల కలిగి ఉంది, దానిని రూ. 5,000 కోట్లకు తీసుకెళ్లాలని ప్రణాళికలు వేస్తున్నారు. (ఈ సమాచారం స్వయంగా నితిన్ గడ్కరీ ఇన్ కం టాక్స్ డిపార్ట్మెంట్ కు వెల్లడించిన వివరాలు)

ఈ నేపథ్యంలో భారత వినియోగదారులకు (పాత వాహనాల రద్దు వల్ల) నష్టం కలిగించే నిబంధనలు తన కుమారుల వ్యాపారాలకు లాభం చేకూర్చే చర్యలుగా.. భారత వినియోగదారుల సమాఖ్య ఆరోపిస్తుంది. ఇంజెన్ అప్ గ్రేడ్ కాకుండానే ఈ నిబంధనలు అమలు చేయాలి అని తీర్మానించటం కోట్లాది మంది వాహనదారులకు, రైతులకు, పర్యావరణానికి నష్టం కలుగుతుంది.



డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్
9849328496.

# విజ్ఞాన భాండాగారంగా అందోల్ నియోజకవర్గం

- విద్యాసంస్థలలో మౌలిక వసతుల కల్పన కు కృషి
- రూ.31.24 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 4 (జనం సాక్షి) :** రాష్ట్రంలో అందోల్ నియోజకవర్గాన్ని విజ్ఞాన భాండాగారంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. గురువారం సంగారెడ్డి జిల్లా ఆందోల్, చౌటకూర్ మండలాల లోని పలు అభివృద్ధి, సంక్షేమ, ప్రభుత్వ విద్యాసంస్థలలో రూ. 31.24 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో అందోల్ నియోజకవర్గాన్ని విజ్ఞాన భాండాగారంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. అన్ని రకాల విద్యాసంస్థలు రానున్న మూడు సంవత్సరాల్లో దశల వారీగా పటిష్టమైన ప్రణాళికతో ముందుకెళ్తున్నట్లు మంత్రి తెలిపారు. విద్యాసంస్థలలో కావలసిన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. అందోల్, చౌటకూర్ మండలాలలో రూ. 31.24 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ముందుగా చౌటకూర్ మండలం సుల్తాన్పూర్ లో కోట్లతో నిర్మించనున్న కేజీబీవీ పాఠశాల భవనం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు అనంతరం సుల్తాన్పూర్ లో రూ .2.56కోట్ల తో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆందోల్ - జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో రూ.రెండు కోట్లతో నిర్మించనున్న స్వాగత తోరణం నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. అందంలోని మహిళా నర్సింగ్ కళాశాల మహిళా పాలిటెక్నిక్ కళాశాల కేజీబీవీ విద్యాసంస్థల వద్ద లక్షలతో నూతనంగా నిర్మించిన బస్సు షెల్టర్ను మంత్రి ప్రారంభించారు. అందోల్ కేజీబీవీ రూ.2.20 కోట్లతో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన పేరెంట్స్ వెయిటింగ్ హాల్ టాయిలెట్ బ్లాక్ లను మంత్రి ప్రారంభించారు. ఆందోల్ లో రూ.5.75 కొట్లతో నిర్మించనున్న రెవెన్యూ డివిజనల్ నూతన కార్యాలయ నిర్మాణం పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు . ప్రభుత్వ విద్యాసంస్థలు శానిటేషన్ కార్యక్రమాలలో మున్సిపల్ సిబ్బంది సహకారం తీసుకొని విద్యాసంస్థల్లో శానిటేషన్ సమస్య తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా సిబ్బందికి మంత్రి దామోదర్ రాజనర్సింహ సూచించారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ ఇళ్లను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేదలకు గౌరవప్రదమైన వసతి కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి సొంత ఇంటి కలలు నెరవేర్చేలా ప్రభుత్వ ప్రత్యేక దృష్టి సాధించిందని తెలిపారు. కొత్త మోడల్ ఇళ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలకు ప్రాధాన్యతనిస్తూ, లబ్ధిదారుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని అన్ని సౌకర్యాలతో కూడిన గృహాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఆర్డిఓ పాండు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రంథాలయ చైర్మన్ అంజయ్య, పిసిసి ఉపాధ్యక్షులు మరెల్లి సంగమేశ్వర్, మార్కెట్ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లయ్య సురేందర్ గౌడ్, ప్రదీప్ గౌడ్ పద్మనాభరెడ్డి పెద్దపట్ల వినయ్ గౌడ్ మధుసూదన్ రెడ్డి మాజీ సర్పంచులు , మాజీ ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదుగుతేనే సమాజంలో అభివృద్ధి

- రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 4 (జనం సాక్షి) :** మహిళలు ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్వయం ఉత్పత్తులను ప్రోత్సహిస్తుందని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు.100 రోజుల ప్రణాళిక ఒక్క మార్పు అభివృద్ధికి మలుపు కార్యక్రమంలో భాగంగా గురువారం బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ కార్యక్రమంలో మహిళ సంఘాల సభ్యుల స్వయం ఉత్పత్తుల ప్రదర్శన

**వీధి తినుబండారాల వ్యాపారుల ప్రదర్శన**

కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ కమిషనర్ శరత్ చంద్ర తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నేటి ఆధునిక జీవన శైలిలో కల్తీలతో ప్రజలు అనారోగ్యాల పాలు కాకుండా ఆరోగ్యమైన ఆర్గానిక్ ఫుడ్స్ కు ప్రజలు మక్కువ చూపడంతో వాటిని తయారు చేసి అందించాలని ఆయన అన్నారు. మహిళలు రాణించేలా వీధి విక్రయదారుల యొక్క చిరు వ్యాపారులు అభివృద్ధి పరుచుకొనే దిశగా ముందడుగు వేయాలని, ఆర్థిక పరిపుష్టి వారి కుంటుంబ పోషణ మెరుగుపర్చుకోవాలని, వారికి కావాల్సిన ఆర్థిక సహాయం ప్రభుత్వం ద్వార బ్యాంకుల ద్వారా అందించే విదంగా వీది విక్రయ దారులను ప్రోత్సహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మునిసిపల్ కమీషనర్ డి. చంద్రశేఖర్ రెడ్డి , ఆర్వో కె. శివకుమార్ , టిపిఓ. రాకేష్ , టి.ఎం.సి శ్రీలత , మునిసిపల్ అధికారులు మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఉత్తమ సేవా పురస్కార్ అవార్డుల ప్రదానం



**శివ్వంపేట, సెప్టెంబర్ 4 (జనంసాక్షి) :** లయన్స్ క్లబ్ అఫ్ బాలానగర్ ఏలైట్ 320 సంస్థ ముఖ్య ప్రతినిధి డాక్టర్ వీ. సులబహ్మణ్యం ఆధ్వర్యంలో చంద్రశేఖర్, ఎల్ ఎన్ సులేఖ, ఎల్ ఎన్ దహరాగిలు, దివంగత విశ్వనాథ్ (లింగోజి) కుటుంబసభ్యులు దొంతి గ్రామంలోని వేణుగోపాల నగర్ ప్రాథమిక పాఠశాలలో గురువారం ఘనంగా ఉపాధ్యాయ ధినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత విశ్వనాథ్ (లింగోజి) పేరిట సేవా పురస్కార్ అవార్డులను పలువురు ఉత్తమ ఉపాధ్యాయులకు అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో డాక్టర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సమాజంలో తమ తండ్రిగారి పేరిట మరిన్ని సామాజిక సేవ కార్యక్రమాలకు శ్రీకారం చుడతామన్నారు. గతంలో ఉపాధ్యాయ దినోత్సవం, మహిళా దినోత్సవం, బాలల దినోత్సవం, ఇంజనీర్స్ డే, హెల్త్ క్యాంపు వంటి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. పుట్టిన ఊరికి సేవ చేయడం అంటే తల్లిదండ్రులకు సేవతో సమానమన్నారు. ఆ తర్వాత సుబ్రహ్మణ్యం సుభక్తితో పూర్వ విద్యార్థులు పానగారి శ్రీను, వంజరి రాహుల్ దాతలుగా ముందుకు వచ్చి పాఠశాలకు సౌండ్ సిస్టమ్, ర్యాక్ విరాళంగా ప్రకటించడం ఎంతో అభినందనీయమన్నారు. ఉపాధ్యాయలు, సేవా పురస్కార్ అవార్డు గ్రహీతలు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 30 మందికి ఉపాధ్యాయులకు డాక్టర్ సుబ్రహ్మణ్యం మెమెంటోలు అందజేసి, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అమరేందర్ రెడ్డి, ముత్యాలు, నర్మాద, డాక్టర్ అవంతి రెడ్డి, నాయకులు లక్ష్మికాంతారావు, వంజరి రాహుల్, చిగుళ్లపల్లి శ్రీనివాస్ లతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వాసుపత్రుల అభివృద్ధి

- రూ.186 కోట్లతో సంగారెడ్డిలో మెడికల్ కళాశాల
- రూ.23.75 కోట్లతో క్రిటికల్ కేర్ వార్డ్
- మంత్రి దామోదర రాజనర్సింహ



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 4 (జనం సాక్షి) :** కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. గురువారం సంగారెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో రూ . 23. 75 కోట్లతో 50 బెడ్ల క్రిటికల్ కేర్ బ్లాక్ ను , రూ.186 కోట్లతో మెడికల్ కాలేజీ , హాస్టల్స్ లను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. రూ. 273.4 కోట్ల వ్యయం తో నిర్మించనున్న 500 పడకల సామర్థ్యం గల నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం, సంగారెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాల విద్యార్థులతో కళాశాల ఆడిటోరియంలో ముఖాముఖీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వైద్య వృత్తికి ఎంతో పవిత్ర మైన వృత్తిగా ప్రజలు భావిస్తారని వైద్యుడిని దేవునితో సమానంగా చూస్తారని మంత్రి అన్నారు. ప్రభుత్వ వైద్యశాలల్లో గతంలో సరైన సౌకర్యాలు లేక ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించి అప్పుల పాలు అయ్యేవారని అలాంటి పరిస్థితిని మార్చేందుకు కోసం ప్రభుత్వ వైద్యశాలలను కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాలలో నాణ్యమైన వైద్య విద్యను విద్యార్థులకు అందజేయడం కోసం ప్రభుత్వం ఎన్ని కోట్లయినా ఖర్చు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెనుకడుగు వేసే ప్రసక్తి లేదని మంత్రి అన్నారు. సంగారెడ్డి ప్రభుత్వం వైద్య కళాశాలలో ప్రభుత్వం అదునాతన వసతులతో కూడిన 50 పడకల క్రిటికల్ కేర్ వార్డును ప్రారంభించింది అన్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజల్లో గుర్తింపు పొందాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగామెడికల్ కాలేజీ విద్యార్థుల ఉద్దేశించి మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు మాట్లాడుతూ... యువ డాక్టర్లు అందరు రాజకీయాలకు రావాలని, రాజకీయాలను ప్రక్షాళన చేయాలని, విద్యావంతులు రాజకీయాలకు వస్తే దేశం మరింత పురోగతి చెందుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమములో హెల్త్ సెక్రటరి డా. క్రిస్టినా, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, ఎమ్మెల్యే లు చింతా ప్రభాకర్, డా. సంజీవ రెడ్డి , మాణిక్ రావు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. ప్రకాష్ రావు, వైద్య కళాశాల అధికారులు, వైద్యశాఖాధికారులు , విద్యార్థులు, సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# యూరియా లారీ పట్టివేత

- ముంబాయి నుండి పరిగికి యూరియా తరలింపు
- యూరియా నమూనాల సేకరించిన వ్యవసాయ అధికారులు
- పరీక్ష కోసం ల్యాబ్‌కు తరలింపు
- రిపోర్టు వచ్చేవరకు పోలీస్ అదుపులో యూరియా లారీ



**వికారాబాద్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 4 (జనం సాక్షి) :** ముంబాయి నుండి పరిగికి యూరియా లోడుతో పరిగి కి వెళుతున్న లారీని పోలీసులు బుధవారం రాత్రి పట్టుకున్నారు. పరిగి మండలం మాదారం దగ్గర వాహనాలు తనిఖీ చేస్తుండగా ఈ లారీ పట్టుబడింది. యూరియా బస్తాలతో నిండిన లారీని పూడూరు మండలం చనుగోముల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ విషయమై పోలీసులు జిల్లా వ్యవసాయ అధికారులు సంయుక్తంగా విచారణ జరుపుతున్నారు. లారీలోని యూరియా బస్తాల నుంచి నమూనాలను సేకరించి పరీక్ష నిమిత్తం వ్యవసాయ శాఖ ఆధీనంలో ఉన్న ల్యాబ్ కు పంపించారు. నమూనా సేకరించిన యూరియా ఫలితాలు ల్యాబ్ నుంచి మూడు రోజుల్లో వచ్చే అవకాశం ఉంది. అప్పటివరకు యూరియా లారీని పోలీస్ కస్టడీకి ఇస్తూ వ్యవసాయ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయమై జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాజారత్నం మాట్లాడుతూ పరిగి మండలం మాదారం దగ్గర వాహనాల తనిఖీలు భాగంగా యూరియా లారీ అనుమానాస్పదంగా పట్టుబడినట్లు తెలియజేశారు. లారీలో 3 టన్నుల యూరియా 600 బస్తాల్లో నింపి లారీని లోడ్ చేసినట్లు తెలియజేశారు. ముంబాయి నుండి పరిగి లోని ఓ ప్లై వుడ్ కంపెనీకి తరలిస్తున్నట్లు పోలీసులు వ్యవసాయ అధికారులు గుర్తించారు. ఈ యూరియాకు సంబంధించి అన్ని బిల్లులు డ్రైవర్ నుంచి స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు. యూరియాలో రెండు రకాలుగా ఉంటాయని మొదటిది నిమి కోటెడ్ సబ్సిడీ యూరియాను వ్యవసాయానికి ఉపయోగిస్తారని తెలియజేశారు. మరో రకం యూరియా టెక్నికల్ గ్రేడ్ దీనిని పరిశ్రమల్లో ఉపయోగిస్తారని వివరించారు. లారీలో పట్టుబడిన యూరియా ఏ రకానికి చెందినదని నిర్ధారించుకోవడానికి నమూనాలను సేకరించి పరీక్ష నిమిత్తం ల్యాబ్ కు పంపించినట్లు వివరించారు. ల్యాబ్ నుంచి పరీక్ష రిపోర్టర్ రాగానే తదుపరి చర్యలు ఉంటాయని వివరించారు. అప్పటివరకు యూరియా లారీని భద్రత కోసం చనుగోలు పోలీసులకు అప్పగించినట్లు ఆయన తెలియజేశారు. కాగా ఇదే విషయమై రకరకాల కథనాలు వినిపిస్తున్నాయి .పరిగి మండలం మాదారం సమీపంలోని ఓ ప్లైఉడ్ కంపెనీ వద్ద పోలీసులు అర్థరాత్రి యూరియా లోడ్ తో ఉన్న లారీని పట్టుకున్నారు. లారీ నుండి ట్రాక్టర్ ల ద్వారా యూరియా కాలీ చేస్తుండగా పోలీసులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. యూరియాకు సంభందిచి సరైన వివరాలు లేకపోవడంతో లారీని అదుపులోకి తీసుకొని చన్గోముల్ పోలీసు స్టేషన్ కు తరలించారు.కంపెనీలో ప్లైఉడ్ పాలిమారైజేషన్ కోసం యూరియా వాడుతారని తెలుస్తోంది. ఒక వైపు రైతులు యూరియా దొరకక రోడ్లపై ఎక్కి ఆందోళనలు, ఆర్తనాదాలు చేస్తుంటే లోడుల కొద్ది యూరియా కంపేనీలకు తరలించుకుపోవడం పై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.మొయినాబాద్, చేవెళ్ల, పరిగి ప్రాంతాల్లోని ఫర్టిలైజర్ షాపుల నుండి సబ్సిడీ యూరియా చవకగా కొనుగోలు చేసి ప్యాకింగ్ బ్యాగులు మార్చి యధేచ్చగా తరలిస్తున్నట్టు సమాచారం. పట్టుబడ్డ యూరియా ఎక్కడిది అనే వివరాలు వ్యవసాయ శాఖ అధికారులు, పరిగి సిఐ శ్రీనివాస్ రెడ్డి సేకరించే పనిలో పడ్డారు.

## పత్తికొండ నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 4 (జనం సాక్షి) :** గణేష్ నవరాత్రుల నిమజ్జనం సందర్భంగా రాజేంద్రనగర్ పత్తికొండ గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లను సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి స్వయంగా విచ్చేసి జరుగుతున్న వినాయక నిమజ్జనాలను రాజేంద్రనగర్ డిసిపి చింతమనేని శ్రీనివాస్, ఇన్స్పెక్టర్లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సర్కిల్ పరిధిలోని అధిక సంఖ్యలో వినాయక నిమజ్జనాలు శుక్ర, శనివారాల్లో జరగనున్న నేపథ్యంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పగడ్బందీ చర్యలు తీసుకోవాలని కిందిస్థాయి అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్, ఏసిపి శ్రీనివాస్, జాయింట్ కన్వీనర్ బొక్క బాల్ రెడ్డి, సిఐ క్యాస్ట్రో, ఉత్సవ సమితి నాయకులు జి. బాబురావు, బి. బాలకృష్ణ, ఈ. వేణుగోపాల్ రఘురామిరెడ్డి పాల్గొన్నారు.

## బొంరాస్ పేట మండల అభివృద్ధికి నిధులు కేటాయించాలని సీఎంను కలిసిన నాయకులు



**బొంరాస్‌పేట, సెప్టెంబర్ 4 (జనం సాక్షి) :** మండల అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించాలని కోరుతూ వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డితో కలిసి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గురువారం హైదరాబాదులో కలిశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జయకృష్ణ,రాష్ట్ర ఉపాధి హామీ కౌన్సిల్ సభ్యుడు నర్సింలు గౌడ్,ఎంపీడీవో వెంకన్ గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్, మల్లేష్ తదితరులు ఉన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**నాచారం, సెప్టెంబర్ 4 (జనంసాక్షి) :** మీర్పేట్ హెచ్‌బి కాలనీ డివిజన్ లోని ఇంద్రనగర్ ఫేజ్-2, మంగాపురం కాలనీలలో 24 లక్షల అంచనా వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో అవసరమైన సహకారం అందిస్తూ ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని, ఉప్పల్ నియోజకవర్గం యొక్క అభివృద్ధికి పూర్తీ స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తామని అలాగే డివిజన్ అభివృద్ధి విషయంలో సహకారం అందిస్తున్న ఎమ్మెల్యేకి, డివిజన్ నాయకులకు కార్పొరేటర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ ప్రెసిడెంట్ వంజరి ప్రవీణ్ కరిపే, వాటర్ వర్క్స్ ఏఈ వేణుగోపాల్, కాలనీ ప్రెసిడెంట్ అశోక్ రెడ్డి, సతీష్ రెడ్డి, మల్లేష్ గౌడ్, రవీందర్ రెడ్డి, కృష్ణమూర్తి, కనకయ్య, అలీముద్దీన్, సలీముద్దిన్, ఉల్లెం బాలరాజు, సాయి కుమార్, బాలయ్య గౌడ్, చారి, రామకృష్ణ, హరినాథ్ రెడ్డి, భూపాల్ గౌడ్, శేఖర్ గౌడ్, శివ, దండెం నరేందర్, నిసార్ అహ్మద్ గోరి, బ్రహ్మయ్య, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ



**నాగిల్‌గిద్ద, సెప్టెంబర్ 4 (జనం సాక్షి) :** నారాయణఖేడ్ నియోజికవర్గం యువ తరానికి మార్గదర్శకుడు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రాకేష్ శెట్కార్ జన్మదిన వేడుకల సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని ప్రభుత్వ ఆసుపత్రి లొ రోగులకు పండ్లను, బ్రెడ్, అలాగే మనూరు,నాగల్గిద్ద మండలంలోని ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు పండ్లు,బ్రెడ్ పంపిణి చేశారు. అన్ని మండలాల్లో కూడలి వద్ద కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహిర్ అలీ, మాణిక్ రావు పటేల్, సుభాష్ రావు పాటిల్, పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు సాయిలు పటేల్, ఎస్టీ సెల్ అధ్యక్షులు నెహ్రు నాయక్, నియోజికవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివకాంత్ పటేల్,మండలాల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సంగమేశ్వర పాటిల్, సంతోష్ పాటిల్, సోఫి రహిమాన్, కౌన్సిలర్ రామకృష్ణ, మజీద్, నర్సింలు, పాండు,మనోజ్ పటేల్, మాజీ సర్పంచ్ గంగయ్యస్వామి, మాజీ సర్పంచ్ శంకర్, బస్వారాజ్ పిఎసియస్ డైరెక్టర్,కన్నయ్య, సాయి పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

- స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణం
- 39,000 మందికి నూతన రేషన్ కార్డులు పంపిణీ
- 500 పడకల కొత్త ఆసుపత్రికి శంకుస్థాపన
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 4 (జనంసాక్షి) :** పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. గురువారం పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో గల పి ఎస్ ఆర్ గార్డెన్ లో సంగారెడ్డి నియోజకవర్గానికి సంబంధించి నూతన రేషన్ కార్డుల పంపిణీ, షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి, జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్, మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు, సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్, నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డి, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి,లతో కలిసి పంపిణి చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి పేదలకు రుణ సహాయం బిసి, ఎస్సి కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ అందించడం సహాయక సంఘాల మహిళలకువడ్డీ లేని రుణాలు ఇవ్వడం ఇలాంటి పథకాల ద్వారా ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 39,000 మందికి నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసినట్లు మంత్రి తెలిపారు. జిల్లాలో వైద్య సేవల మెరుగు కోసం సంగారెడ్డి లో వైద్య కళాశాల స్థాపన 500 పడకల కొత్త ఆసుపత్రి శంకుస్థాపన వంటి అభివృద్ధి పనులు చేపట్టబోతున్నట్లు మంత్రి ప్రకటించారు.

**213 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ**

కళ్యాణ లక్ష్మి పథకంలో భాగంగా సంగారెడ్డి నియోజకవర్గంలో 213 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.

**6000 మందికి నూతన రేషన్ కార్డులు..**

సంగారెడ్డి నియోజకవర్గంలో 6000 మందికి నూతన రేషన్ కార్డులు పంపిణి చేసినట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య తెలిపారు. జిల్లాలో రేషన్ కార్డుల కోసం 68 వేల దరఖాస్తులు ఇప్పటివరకు వచ్చినట్లు వీటిలో 39 వేల మందికి నూతన రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. సంగారెడ్డి నియోజకవర్గంలో 6000 మందికి నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసినట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య తెలిపారు.

**160 సంఘాలకు రూ.25,21,97,000 నిధులు పంపిణీ**

సంగారెడ్డి నియోజకవర్గంలోని 160 సంఘాలకు మెప్మా ద్వారా మొత్తం రూ.25,21,97,000- నిధులు పంపిణీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.,ఈ నిధులు మహిళా సంఘాల ఆర్థిక బలోపేతానికి, స్వయం ఉపాధి కార్యక్రమాల అభివృద్ధికి ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అనంతరం సంగారెడ్డి చౌరస్తాలో ఏర్పాటుచేసిన ఆటోమేటిక్ సిగ్నల్ వ్యవస్థను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సప్లై నిబంధనల ప్రకారం రైస్‌మిల్లు ఏర్పాటు చేయాలి

- అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్



**వనపర్తి బ్యూరో, సెప్టెంబర్ 4 (జనంసాక్షి) :** ఘణపురం మండలంలో ఎస్వీఎస్ ఇండస్ట్రీస్ కొత్త రైస్ మిల్లును ఏర్పాటు చేసేందుకు దరఖాస్తు చేసుకోగా గురువారం అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ మిల్లుకు సంబంధించిన అనుమతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిబంధనల ప్రకారం మిల్లును ఏర్పాటు చేయాలని యజమానికి తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు.అనంతరం వనపర్తి మండలంలో ఉన్న ఆంజనేయ ట్రేడర్స్ ను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. రైస్ మిల్ లో ఉన్న నిల్వ దాన్యాన్ని పరిశీలించారు . ధాన్యంలో కొనుగోలు నిలువలకు సంబంధించిన అధికరణం క్షుణంగా పరిశీలించి ధ్యానం విలువల లభ్యత గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మిల్లర్లతో మాట్లాడుతూఎట్టి పరిస్థితుల్లో కూడా రైతులను కొనుగోలు విషయంలో మోసగించద్దని అన్నారు.జిల్లాలో ఉన్న మిల్లులో నిల్వ ఉన్న ధాన్యాన్ని ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉంటుందని అన్నారు. రెవెన్యూ కలెక్టర్ ఖీమ్యా నాయక్ వెంట సివిల్ సప్లై అధికారి కాశి విశ్వనాథం సిబ్బంది ఉన్నారు.

## రక్తదానం చేసి ప్రానదాతలు కావాలి

- ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 4 (జనం సాక్షి) :** ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్నిక రెడ్డి, బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ, భీష్మరాజ్ ఫౌండేష న్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డిపిలుపునిచ్చారు. నారాయణపేట ఉర్దూ భవన్ లో హయత్ కేర్ ఎడ్యుకేష నల్, చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు ఇలాంటి రక్తదాన శిబిరాలు ఎంతగానో ఉపయోగప డతాయని తెలిపారు. ప్రతిఒక్కరూ విధిగా రక్తదానం చేసేలా అవగాహన కల్పించా లని కోరారు.ఈ కార్యక్ర మంలో ఆల్ మక్క ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు ఖలీల్ అహ్మద్ తాజ్, మోడ్రన్ స్కూల్ కరస్పాండెంట్ అబ్దుల్ ఖదీర్, హెడ్ మాస్టర్ జకీర్ హుస్సేన్ తాజ్, హయత్ కేర్ ఫార్మసి డిగ్నటరీస్ డాక్టర్ రెహమ తుల్లా, సయ్యద్ అహ్మద్, సయ్యద్ సోహైల్, ఫయాజ్ తాజ్, ఫయాజ్ ఖురేషీ, అబు దక్కర్, సిద్దిఖీ, ఫౌండేషన్ సభ్యులు మధుసూదన్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లాలో యూరియా కొరత లేదు

- రైతులకు ప్రస్తుత అవసరాల మేరకు ఇవ్వండి
- కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి బ్యూరో, సెప్టెంబర్ 4 (జనంసాక్షి) :** వనపర్తి జిల్లాలో గత సంవత్సరం కంటే ఎక్కువ యూరియా అందుబాటులో ఉందని, రైతులు అనవసర అనుమానంతో పంటకు రెండవసారి వేయాల్సిన యూరియా సైతం ఇప్పుడే కొని పెట్టుకోవాలి అనుకోవడం వల్ల మిగతా రైతులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అన్నారు.గురువారం వనపర్తి మండలం పెద్ద గూడెం గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదామును కలెక్టర్ తనిఖీ చేశారు.రికార్డుల ప్రకారం, వాస్తవిక యూరియా నిల్వలను పరిశీలించారు. పి. ఏ.సి.ఎస్ చైర్మన్లు సకాలంలో యూరియా కొరకు డి.డి.లు కట్టి రైతులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు. అనంతరం అక్కడే రైతులతో మాట్లాడారు. ఇంకా ఒక లోడ్ యూరియా తెప్పిస్తే ఈ ప్రాంతంలో అందరికీ సరిపోతుందని రైతులు కలెక్టర్ కు సూచించారు.స్పందించిన కలెక్టర్ వనపర్తి జిల్లాలో గత సంవత్సరం కంటే ఎక్కువ యూరియా వచ్చిందని, పాత నిల్వలు సైతం ఉన్నాయన్నారు. కేవలం మళ్ళీ యూరియా దొరుకుతుందో లేదో అనే భద్యాందోళనతో కొంతమంది రైతులు ప్రస్తుత అవసరానికి మించి కొనడం వల్ల ఇతర రైతులకు ఇబ్బందులు కలుగుతుందన్నారు. మలి దఫా వేయాల్సిన యూరియా సైతం ఇప్పుడే కొని పెట్టుకోవడం సరి కాదన్నారు.యూరియా నిరంతరం వస్తూనే ఉంటుంది కాబట్టి రైతుకు అనవసర ఆందోళన పడి ఉదయాన్నే లైన్లో వేచి ఉండాల్సిన పని లేదన్నారు. జిల్లాలో గత సంవత్సరం ఇంతకన్నా తక్కువ యూరియా ఉండిందని కానీ ఎక్కడ సమస్య తలెత్తలేదన్నారు.ఇప్పుడు ఎక్కువ యూరియా అందుబాటులో ఉన్నప్పటికీనీ సమస్యలు రావడం ఏమిటని అన్నారు. ఇప్పుడు ఎంత అవసరమో అంత మాత్రమే తీసుకెళ్లాలని తర్వాత మళ్ళీ తీసుకోవచ్చని రైతులకు భరోసా కల్పించారు.జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్, వనపర్తి తహసీల్దార్ రమేష్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి, పి. ఎ సి.ఎస్ సిబ్బంది, రైతులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## గణేష్ నిమజ్జనం పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలి

- డీఎస్పీ లింగయ్య



**మక్తల్, సెప్టెంబర్ 4 (జనంసాక్షి) :** గణేష్ నిమజ్జనం పూర్తయ్య వరకు పోలీసులు అప్రమత్తంగా ఉండాలని డిఎస్పి ఎన్ లింగయ్య తెలిపారు. గురువారం ఉట్కూర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో గణేష్ నిమజ్జనం సందర్భంగా బందోబస్తుకొచ్చిన పోలీసు అధికారులు సిబ్బందికి డీఎస్పీ భద్రతాపరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ గణేష్ నిమజ్జనం సజావుగా జరిగేలా చూడాలని ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. గణేష్ నిమజ్జన సమయంలో శాంతి భద్రతలకు విఘాతం కలవకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిమజ్జనం పూర్తి అయ్యేవరకు పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలని తెలిపారు. ఉట్కూరు గణేష్ మార్కు రూట్ లో మొత్తం 28 అధునాతన సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని డిఎస్పి తెలిపారు. విధుల్లో ఉండే పోలీస్ లు అలసత్వం వహించరాదని గణేష్ ఊరేగింపు సమయంలో వీడియో రికార్డింగ్ చేయాలని సూచించారు. విధుల్లో ఉండే పోలీసులు తమ కేటాయించిన ప్రదేశంలో ఉంటూ అప్రమత్తంగా ఉంటూ సంయమనం పాటించాలని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూడాలని ట్రాఫిక్ జామ్ లేకుండా చూడాలని డీఎస్పీ తెలిపారు. ఉట్కూర్ గణేష్ నిమజ్జనంలో 150 మంది పోలీస్ అధికారులు సిబ్బందితో పటిష్ట బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని డీఎస్పీ తెలిపారు. ఉట్కూరు నిమర్జనం సమయంలో చెరువు దగ్గర అప్రమత్తంగా ఉండాలని, చెరువు దగ్గర చిన్న పిల్లలు వృద్దులు రాకుండా చూడాలని, నిమజ్జనం సజావుగా జరిగేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ రామ్ లాల్, అర్ ఐ నరసింహ, ఉట్కూరు ఎస్సై రమేష్, ఎస్సై లు అశోక్ బాబు, రాజా శేఖర్, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రసార వ్యవస్థ ప్రజలకు ఎంతో అవసరం

- మంత్రి సిలారపు దామోదర రాజనర్సింహ
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 4 (జనంసాక్షి) :** ప్రజా ప్రసార వ్యవస్థ ప్రజలకు ఎంతో అవసరమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. సంగారెడ్డి పట్టణంలోని ఐబి, పోతిరెడ్డిపల్లి చౌరస్తాలలో ఏర్పాటు చేసిన ప్రజా ప్రసార వ్యవస్థ ను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సిలారపు దామోదర రాజనర్సింహ గురువారం ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కర్, టిజి.ఐ.ఐ.సి చైర్మెన్ తూర్పు నిర్మలజగ్గారెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. జిల్లా ప్రజలను చైతన్యపరచాలని జిల్లా పోలీసు యంత్రాంగం చేపటిన ఈ ప్రజా ప్రసార వ్యవస్థ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రజలు ఈ ప్రజా ప్రసార వ్యవస్థ నుండి అవగాహన పొంది వివిధ రకాల ఆన్లైన్ మోసాలు, ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ.. సైబర్ నేరాల, రోడ్డు ప్రమాదాల నుండి రక్షణ పొందాలని జిల్లా ప్రజలకు సూచించారు. ఎస్పీ మాట్లాడుతూ... ఈ ప్రజా ప్రసార వ్యవస్థ ద్వారా మన చుట్టూ జరుగుతున్న వివిధ రకాల ఆన్లైన్ మోసాలు, ట్రాఫిక్ రూల్స్, రోడ్డు సేఫ్టీ వంటి విషయాలపై జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడం జరుగుతుందని అన్నారు. అధునిక సాంకేతికతతో కూడిన ప్రజా ప్రసార వ్యవస్థ ఉదయం, సాయత్రం ప్రజలు రద్దీగా ఉండే సమయంలో వివిధ రకాల ఆన్లైన్ మోసాలు, రోడ్డు సేఫ్టీ వంటి విషయాలపై అవగాహన కల్పిస్తూ.. ప్రజలను చైతన్యం చేయడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి డియస్పి సత్యయ్య గౌడ్, సంగారెడ్డి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్స్ రామకృష్ణ రెడ్డి, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, రూరల్ ఇన్స్పెక్టర్ క్రాంతి, ఎస్సై రవీందర్ స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## జగదీశ్వర్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 4 (జనం సాక్షి) :** పార్టీ పటిష్టతకు ఈ ప్రాంత అభివృద్ధి కోసం దివంగత మాజీ ఎమ్మెల్సీ జగదీశ్వర్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివి అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీ, గ్రీన్ బెల్ట్ లో దివంగత నేత జగదీశ్వర్ రెడ్డి విగ్రహాన్ని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీ హరి , రాష్ట్ర ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అందరినీ కలుపుకొని పోయే వారని, రాజకీయాలు చేసేవారికి పెద్దన్న అని చెప్పారు. 2004 నుంచి ఆయనతో నాకు వ్యక్తిగతంగా పరిచయం ఉందన్నారు. స్వయంగా తెలంగాణ ఉద్యమకారుడని, అందుకే తెలంగాణ ఉద్యమం సమయంలో తెరవెనుక ఉండి సహకరించారని చెప్పారు. మహబూబ్ నగర్ అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేశారని గుర్తు చేశారు. అడుగుజాడల్లో నడిచి వారి ఆశయాలను ముందుకు తీసుకుపోవడమే వారికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి ప్రత్యేక ఆహ్వానితులు వంశీ చంద్ రెడ్డి, హన్మంతు రావు, నాగర్ కర్నూల్ ఎంపి మల్లు రవి,తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షుడు చిన్న రెడ్డి, ఎమ్మెల్యేలు వంశీ కృష్ణ, జి.మధుసూదన్ రెడ్డి ,ఓబేదుల్లా కోత్వాల్,మిథున్ రెడ్డి, టి. ముదిరాజ్, మల్లు నర్సింహారెడ్డి,లక్ష్మణ్ యాదవ్,బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, ఎన్ పి వెంకటేష్, ఆనంద్ గౌడ్, షబ్బీర్ అహ్మద్, వినోద్ కుమార్, చంద్రకుమార్ వసంత, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ , సిజే బెనహర్, సాయి బాబా,రఘు తదితరులు పాల్గొన్నారు.

## తైక్వాండో పోటీలో జాతీయస్థాయికి ఎంపికైన వెంకటేష్




**నిజాంపేట్, సెప్టెంబర్ 4 (జనం సాక్షి) :** గత నెలలో హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలో రాణించి జాతీయస్థాయికి వెంకటేష్ ఎంపికయ్యాడు. సంగారెడ్డి జిల్లా నిజాంపేట్ మండలంలోని బల్కం చల్క తండాకు చెందిన మూడ్ వెంకటేష్ తైక్వాండో పోటీలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన వెంకటేష్ ను తెలంగాణ టైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, వ్యవస్థాపక అధ్యక్షులు మహేష్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ వాజిద్ అలీలు అభినందించారు. నారాయణఖేడ్ ప్రాంతం నుండి తొలిసారిగా సీనియర్ నేషనల్ లో వెంకటేష్ పాల్గొనడంపై ఈ ప్రాంత వాసులు ఆయనను ప్రశంసించారు.

## జడ్చర్ల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత

- హామీ ఇచ్చిన మంత్రి వాకిటి శ్రీహరి..



**జడ్చర్ల, సెప్టెంబర్ 4 (జనంసాక్షి) :** నేను రాష్ట్ర మంత్రి కావాలని అందరికంటే ముందుగా కోరుకున్న జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి మంత్రి అయితే తన శాఖలకు సంబంధించిన నిధుల్లో ముందుగా జడ్చర్లకు ప్రాధాన్యతను ఇస్తానని హామీ ఇచ్చానని రాష్ట్ర పశు సంవర్ధక, క్రీడలు, యువజన సర్వీసుల శాఖామంత్రి వాకిటి శ్రీహరి వెల్లడించారు. ఇచ్చిన మాట ప్రకారంగానే తన శాఖలకు సంబంధించిన పనుల్లో జడ్చర్లకు అత్యంత ప్రాధాన్యత ఇస్తానని ప్రకటించారు. జడ్చర్లలో నూతనంగా ఏర్పాటు చేసిన సెట్విన్ సాంకేతిక శిక్షణా కేంద్రాన్ని మంత్రి వాకిటి శ్రీహరి గురువారం ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీహరి మాట్లాడుతూ సెట్విన్ శిక్షణలో కంప్యూటర్ ట్రైనింగ్ కోర్సులు, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్, లేడీస్ టైలరింగ్, ఎలక్ట్రికల్ కోర్సులు లాంటి వాటికి ఇందులో శిక్షణ ఇవ్వడం జరుగుతుందనీ వెల్లడించారు. ఇప్పటికే ఇందులో 250 సభ్యులు చేరారని, వారిలో ప్రతి బ్యాచ్ కు 3నెలల శిక్షణ ఉంటుందని చెప్పారు. ప్రస్తుతం మొదటి బ్యాచ్ శిక్షణకు సంబంధించిన ఖర్చు రూ. 4.50 లక్షలు తానే భరిస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, యువత, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రతకు ఆధునిక సదుపాయాలు

- మంత్రి వాకిటి శ్రీహరి
- పట్టణ అభివృద్ధిలో మరో ముందడుగు
- ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి
- జడ్చర్లలో అగ్నిమాపక కేంద్రం నూతన భవనం ప్రారంభం



**జడ్చర్ల, సెప్టెంబర్ 4 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రజల భద్రతకు ప్రభుత్వం అగ్నిమాపక కేంద్రాలకు ఆధునిక సదుపాయాలను కల్పిస్తుందని పశుసంవర్ధక, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. జడ్చర్ల కేంద్రంలో 44వ జాతీయ రహదారి పక్కన శ్రీ బంగారు మైసమ్మ దేవాలయం సమీపంలో ఉన్న అగ్నిమాపక కేంద్రానికి నూతనంగా నిర్మించిన భవనాన్ని గురువారం రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీహరి మాట్లాడుతూ ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షించే అగ్నిమాపక విభాగానికి ప్రభుత్వం తగిన సదుపాయాలు కల్పిస్తుందని, జడ్చర్ల అగ్నిమాపక కేంద్ర సిబ్బంది అత్యవసర పరిస్థితుల్లో తక్షణమే స్పందించేలా ఆధునిక పరికరాలు, తగిన సిబ్బందిని ఏర్పాటు చేశామని, పరిసర ప్రాంతాలకు కేంద్రం భద్రతాపరంగా ఎంతో తోడ్పాటును అందిస్తుందని అన్నారు. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ జడ్చర్ల పట్టణం అభివృద్ధిలో మరో ముందడుగుగా ఈ అగ్నిమాపక కేంద్రం నిలుస్తుందని, పట్టణంలో వేగంగా పెరుగుతున్న జనాభా, వాణిజ్య కార్యకలాపాల దృష్ట్యా, ప్రజలకు అత్యవసర సర్వీసులు అందించడంలో కీలకంగా ఉపయోగపడుతుందని, నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో డిఐజి నాగిరెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, ఏఎంసీ చైర్ పర్సన్ జ్యోతి రెడ్డి, జిల్లా అధికారులు, అగ్నిమాపక శాఖ అధికారులు, హేటిరో సిబ్బంది, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# రాత్రి వేళలో యూరియా కోసం..

- రైతన్నకు తప్పని తిప్పలు!
- పాపయ్యపేటలో రాత్రి నుండి తెల్లవారుజామున వరకు బారులు తీరిన రైతన్నలు..

చెన్నారావుపేట, సెప్టెంబర్ 4(జనం సాక్షి): యూరియా కోసం రైతన్నకు రాత్రి వేళలో కూడా తిప్పలు తప్పడం లేదు. పాపయ్య పేట సొసైటీ గోదాం వద్దకు బుధవారం సాయంత్రం యూరియా బస్తాలతో కూడిన లారీ వచ్చిందని తెలియడంతో చుట్టుప్రక్కల గ్రామాల రైతులు బుధవారం రాత్రి నుండి గురువారం తెల్లవారుజామున వరకు బారులు తీరి నిలబడ్డారు. రాత్రి వేళలో కూడా గోదాం వద్దనే యూరియా బస్తాల కోసం బిక్కు బిక్కుమంటూ వేచి ఉన్నారు. 444 బస్తాల యూరియా రావడంతో గురువారం తెల్లవారుజామున గోదాం సేల్స్ మెన్ మహమ్మద్ సలీం ఒక్కొక్క రైతుకు ఒక్కొక్క బస్తా చొప్పున పోలీస్ బందోబస్తు నడుమ పంపిణీ చేశారు. క్యూ లైన్ లో నిలబడ్డ కూడా రైతులకు యూరియా బస్తాలు దొరకకపోవడంతో నిరాశతో వెనుతిరిగి వెళ్ళిపోయారు. యూరియా బస్తాలను సరిపడా తెప్పించి అందించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# విశ్వబ్రాహ్మణ విశ్వకర్మల అభ్యున్నతికి కృషి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



గణపురం, సెప్టెంబర్ 04 (జనంసాక్షి) : విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘ అభ్యున్నతికి కృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం గణపురం మండల చెల్పూర్ గ్రామంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం గణపురం నూతన మండల కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వకర్మలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రతి మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తానని అర్హులైన విశ్వబ్రాహ్మణులకు ప్రభుత్వ పథకాలలో అవకాశం కల్పిస్తామని, రెండో విడతలో పేద విశ్వకర్మలకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చేలా చూస్తానని ఎమ్మెల్యేతెలిపారు. విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటుకు చేసేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఈ సందర్భంగాహామీ ఇచ్చారు. పెండింగ్లో ఉన్న సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారమయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రోజు బిక్షపతి మాట్లాడుతూ అనాదికాలంగా విశ్వబ్రాహ్మణులు కుల వృత్తినే నమ్ముకొని జీవనం సాగిస్తున్న విశ్వబ్రాహ్మణులు నేడు పనులు లేక జీవితం దుర్భరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కుల వృత్తుల నడవక అనేక మంది విశ్వబ్రాహ్మణులు రోడ్డున పడే దుస్థితి దాపురించిందని తెలిపారు. ప్రభుత్వం స్పందించి విశ్వబ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని కోరారు. ఎన్నికల సమయంలో విశ్వబ్రాహ్మణులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలుపరిచి ఆదుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు ఆకునూరి సతీష్ చారి మాట్లాడుతూ కార్పొరేట్ మాయాజాలంతో విశ్వబ్రాహ్మణులు తమ చేతివృత్తులను కోల్పోవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విశ్వబ్రాహ్మణులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం రాష్ట్ర కార్యదర్శి కలకోటి శ్రీధర్ చారి,,హన్మకొండ జిల్లా అధ్యక్షులు శృంగారపు వేంకటేశ్వర్లు, ములుగు జిల్లా మహిళా అధ్యక్షురాలు గుంటోజి పావని, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి వీణవంక శ్రీనివాస్ చారి , జిల్లా కార్యదర్శి చీర్లవంచ రమేష్ చారి, గణపురం మండల అధ్యక్షుడు ములుగోజు హయగ్రీవ చారి,టేకుమట్ల,మలహర్ మహా ముత్తారం, మహాదేవపూర్ కాటారం, చిట్యాల, రేగొండ మండలాల విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘ మండల అధ్యక్షులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే 29 కోట్లతో కుడి కాలువ మంజూరు

- బినామీలకు బిల్లులు ఇప్పియడం కోసమే పనులు ప్రారంభం
- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య



స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 4 (జనం సాక్షి) : బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడే మంజూరు అయినా 29 కోట్ల కుడి కాలువ పనులను నేనే తీసుకొచ్చిన అని చెప్పి ఆగ మేఘాల మీద పనులు ప్రారంభించడానికి సిగ్గుఉండాలని, మంది కి పుట్టిన బిడ్డను నా బిడ్డ అని ముద్దు పెట్టుకున్నట్టు కడియం శ్రీహరి వైఖరి ఉందని తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ రాజయ్య మాట్లాడుతూ నిన్నటి రోజు బుధవారం మండలంలోని తాటికొండ గ్రామ శివారులోని పోతరాజుగండి వద్ద కడియం శ్రీహరి చేసింది ప్రారంభోత్సవమా, శంకుస్థాప న అని ప్రశ్నించారు. ప్రారంభోత్సవం అయితే నీళ్ళు కుర్సపల్లి నుండి అటు రాఘవపూర్ మీదుగా ఛాగల్ గోవర్ధనగిరి వరకు రావాలి కాని, యెందుకు రావడం లేదని, దేనికి భయపడి కడియం ఇలాంటి అబద్ధపు ప్రచారాలు చేస్తూ ప్రజలను మోసంచేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు మంజూరు అయినా పనులను తానే తీసుకొని వచ్చాను అని చెప్పుకుంటూ కడియం శ్రీహరి తిరుగుతున్నాడని అన్నారు. బినామీలకు బిల్లులు ఇప్పియ్యడానికే ఆగ మేఘాల మీద పనులు ప్రారంభిస్తున్నారని తెలిపారు. కడియం శ్రీహరి 20 సంవత్సారాలు గా స్టేషన్ ఘనపూ ర్ నియోజకవర్గంలో కనీసం కొబ్బరికాయ కూడా కొట్ట లేదని, నేనేఅభివృద్ధి చేశాను అని ఎలా చెప్పుకుంటు తిరుగుతున్నాడని అన్నారు.ఈ 20 నెలలలో కడియం శ్రీహరి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి చేసిందేమీ లేదని, అబద్ధపు మాటలు చెప్తే ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. తాటికొండ రోడ్డు పనులకు శంకు స్థాపనచేసి నాలుగు నెలలు కావస్తున్న నేటికీ పనులు మొదలు పెట్టలేదని అన్నారు.గతంలో లోనే దేవాదుల ప్రాజెక్టు మంజూరు అయిందని తానే తెచ్చానని కడియం శ్రీహరి చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఒక పక్క రైతులు యూరియా దొరకక ఇబ్బందులు పడు తుంటే, యూరియా కొరత లేదని కడియం మాట్లాడు తున్నారు అని రోజు షాపుల ముందు రైతులు నిరసన వ్యక్తం చేస్తున్న సంఘటనలు కడియం కు కనపడడం లేదా అని అన్నారు. సోషల్ మీడియా లో ఘనపూర్ నియోజకవర్గం లో రైతులు పడుతున్న బాధలు రోజు పెడుతున్నారని, కనీసం యూరియా కొరత గురించి రైతుల కోసం ఒక సమీక్ష కూడా జరపలేదని అన్నారు. కడియం శ్రీహరికి ప్రజల కష్టంతో పని లేదని,ఆయనకు కావలసింది, పద వులు,బిడ్డ భవిష్యత్ అంతేనని, కడి యంను ప్రజలు నమ్మేపరిస్థితిలోలేరని సరైనసమయం కోసం ఎదురు చూస్తున్నారని,నీకు శాశ్వత రాజకీయ సమాధి చేయ డానికి నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు ఆకుల కుమార్, మాచర్ల గణేష్ గౌడ్, తాటికొండ సురేష్ కుమార్,కనకం గణేష్,చల్లా చందర్ రెడ్డి, గుండె మల్లేష్,ఆగారెడ్డి,చింత శ్రీనివాస్, ఆకారపు అశోక్, హీరా సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

- కేసీఆర్ పై సిబిఐ విచారణ రద్దు చేయాలి
- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి డిమాండ్

టేకుమట్ల సెప్టెంబర్ 04 (జనంసాక్షి) : రైతులకు యూరియా ఇవ్వలేని చేతకాని ప్రభుత్వం దిగి పోవాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా చేశారు. టేకుమట్ల మండలంలోని.రైతులు పడుతున్న బాధలు చూడలేని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం,రైతు బాంధవుడు తెలంగాణ రాష్ట్ర ముఖ చిత్రాన్ని తన రాజకీయ నైపుణ్యంతో అన్ని వర్గాల పేద ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తిగా, తన మార్క్ పాలనతో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందుంచిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పై, కాళేశ్వరం ప్రాజెక్ట్ పై అవినీతి ఆరోపణలు చేస్తూ సిబిఐ విచారణకు ఆదేశించిన రేవంత్ రెడ్డి కుట్రపూరిత రాజకీయ ధోరణి నిరసిస్తూ ఈ రోజు టేకుమట్ల మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సట్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి బిఆర్ఎస్ నేతలతో కలిసి రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం కేసీఆర్ పై సిబిఐ విచారణ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పోతనవేని ఐలయ్య మాజీ ఎంపీటీసీ ఆది సునీత రఘు మాజీ ఎంపీపీ బందెల స్నేహలత నరేష్ మాజీ ఎంపిటిసి పింగిలి వెంకటేశ్వర్ రెడ్డి మాజీ కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ అఫ్జల్ పిఎసిఎస్ డైరెక్టర్ దొడ్ల కోటేశ్వర్ మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి మాజీ సర్పంచులు ఉద్యమారి మహేష్ నేరెళ్ల శ్రీనివాస్ కొలిపాక రాజయ్య తోడేటి రవీందర్ పొన్నం చంద్రయ్య మండల యూత్ అధ్యక్షుడు ఎండి అక్రమ్ ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు మార్గంపై కంకర రాళ్లు తొలగింపు

- జనంసాక్షి ఎఫెక్ట్




వాహనాలు పట్టు జారితే...అంతే సంగతి

మంగపేట, సెప్టెం బర్ 04 (జనంసాక్షి) : ప్రమాద కరంగా హేమాచల క్షేత్రం రోడ్డు మార్గం ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసిం హస్వామి క్షేత్రానికి వెళ్లే రోడ్డు మార్గం ప్రమాదకరంగా దర్శనమిస్తుంది అని బుధ వారం జనంసాక్షి దినపత్రి కలో 'వాహనాలు పట్టు జారితే... అంతే సంగతి' అనే వార్తకు స్పందించిన హేమా చల క్షేత్రం ఆలయ ఈవో మహేష్ స్పందించారు. హేమాచల క్షేత్రం పైకి భక్తుల వాహనాలు వెళ్లే క్రమంలో ప్రధాన ఆర్చి దగ్గర రోడ్డు మార్గంపై కంకర రాళ్ల లతో ప్రమాదకర ఉన్న ప్రదేశాన్ని పరిశీలించి రోడ్డుపై ఉన్న కంకర రాళ్లను తొలగించారు. త్వరలోనే రోడ్డు మార్గానికి ఇరు వైపులా వరద దాటికి కోతకు గురైన ప్రాంతంలో శాశ్వత పనులను మొదలు పెట్టి రోడ్డు మార్గాన్ని పునరుద్ధరి స్తామని మహేష్ వెల్లడించారు. నిత్యం హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి వారి దర్శనానికి వచ్చేటువంటి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలకు గురికాకుండా అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తామని వారు తెలిపారు.

# వర్షాల వల్ల దెబ్బతిన్న రహదారులను మరమ్మతులు చేయాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి, సెప్టెంబర్ 4 (జనం సాక్షి): వర్షాలు, వరదల వల్ల దెబ్బతిన్న రహదారుల మరమ్మతులు తక్షణమే చేపట్టి ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. ఐడిఓసి కార్యాలయంలో మిషన్ భగీరథ, పంచాయతీ రాజ్, మున్సిపల్ అధికారులతో వర్షాలు, వరదల కారణంగా కలిగిన నష్టాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాలు, వరదల వల్ల దెబ్బతిన్న రహదారులు మరమ్మత్తులు చేయాలని ఆదేశించారు. దెబ్బతిన్న వనరుల పునరుద్ధరణకు విభాగాలవారీగా ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో వేగంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. జిల్లాలో వర్షాలు, వరదల ప్రభావం వల్ల నష్టపరిహార పనులు త్వరితగతిన పూర్తిచేసేందుకు అంచనా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, మిషన్ భగీరథ ఈఈ శ్వేత, పంచాయతీరాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

- సీపీ తో కలిసి వినాయక నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన
- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 4 (జనంసాక్షి) : ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ విద్యారంగ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం మంచిర్యాల జిల్లాలోని తాండూర్ మండలం తంగళ్ళపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో షెడ్యూల్డ్ తెగల సంక్షేమ వసతి గృహ ఏర్పాటు కొరకు మండల తహసిల్దార్ జ్యోత్స్న తో కలిసి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం విద్య వ్యవస్థ అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సారిస్తుందని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సౌకర్యార్థం అన్ని సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో తాండూర్ మండలం తంగళ్ళపల్లి గ్రామంలో ఎస్.టి. సంక్షేమ వసతి గృహాన్ని ఏర్పాటు చేసేందుకు స్థలాన్ని పరిశీలించడం జరిగిందని తెలిపారు. అనంతరం తాండూర్ మండల కేంద్రంలో వినాయక నిమజ్జనానికి పెద్ద చెరువు ప్రాంతంలో జరుగుతున్న ఏర్పాట్లను రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, డి.సి.పి. ఎ.భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, తహసిల్దార్ జ్యోత్స్న, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ లతో కలిసి పరిశీలించారు. వినాయక శోభాయాత్ర అనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. నిమజ్జనం ప్రాంతంలో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. తాండూర్ మండల కేంద్రంలోని ఐ.బి. ప్రాంతంలో ఏర్పాటు చేసిన శ్రీ గణేష్ మండలిని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. నిమజ్జన కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, నిమజ్జన ప్రాంతంలో లైట్లు, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేశామని తెలిపారు. మండలంలో ఏర్పాటు చేసిన వినాయక మండళ్లు రిజిస్ట్రేషన్ అయిన ప్రకారం ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులకు తావు లేకుండా రూట్ మ్యాప్ సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. మండళ్ల నిర్వాహకులు మార్గదర్శకాలను పాటిస్తూ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



నిర్మల్ బ్యూరో, సెప్టెంబర్ 4 (జనంసాక్షి) : దిలావర్ పూర్ మండలం సాంగ్వి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. దిలావర్ పూర్ మండల సాంగ్వి గ్రామం నుండి సొన్ మండలం సిద్ధలకుంట గ్రామం వరకు రూ. 3 కోట్ల నిధులతో బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం సాంగ్వి గ్రామంలో రూ. 20 లక్షల నిధులతో నూతన పీహెచ్‌సీ హెల్త్ సబ్ సెంటర్ ఏర్పాటుకు భూమి పూజ చేసారు. గ్రామంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో సీసీ రోడ్లు డ్రైనేజ్ లు నిర్మాణం చేసుకున్నా మని తెలిపారు. సముందరిపెల్లి, గుండంపల్లి గ్రామాల్లో ఎస్సి కాలనీల్లో సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణ పనులను ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ నిర్మల్ మండల పరిషత్ అధ్యక్షులు వి సత్యనారాయణ గౌడ్, తాజా మాజీ జడ్పీటీసీ తక్కల రమణ రెడ్డి, నాయకులు ముత్యం రెడ్డి, సత్యం చంద్రకాంత్, అచ్యుత్ రావ్, వీరేష్, మండల అధ్యక్షులు నర్సారెడ్డి, నాయకులు జమాల్, మల్లేష్,ముత్యం, అశ్వత్థామ, రాజేశ్వర్, విజయ్‌తోపాటు మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# గణేష్ నిమజ్జన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి

ఎస్పీ కాంతి లాల్ పాటిల్

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 4 ( జనం సాక్షి) : గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను అధికారులు పకడ్బందీగా చేయాలని జిల్లా పోలీసు అధికారి కాంతి లాల్ పాటిల్ అన్నారు. గురువారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో గల పెద్దవాగు వద్ద గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను పోలీస్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ నిమజ్జన కేంద్రాల్లో 6 వందల మంది పోలీస్ సిబ్బందిని నియమించినట్లు ఎస్పీ పేర్కొన్నారు. నిమజ్జన కేంద్రం వద్ద సీసీ కెమెరాలు, రో ప్ పార్టీలు, డి డి ఆర్ ఎఫ్ సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఎస్పి వెంట ఆసిఫాబాద్ పోలీస్ ఇన్స్పెక్టర్ బాలాజీ వరప్రసాద్, ఎస్సై ఉదయ్ కిరణ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని శాంతియుతంగా జరుపుకోవాలి

శోభయాత్ర రూట్ మాప్‌ను పరిశీలించిన సిపి, కలెక్టర్
జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 4 (జనంసాక్షి) : వినాయక నవరాత్రుల అనంతరం వినాయకుని నిమజ్జన శోభయాత్ర కార్యక్రమాన్ని ప్రజలందరూ సమన్వయంతో శాంతియుతంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో వినాయక నిమజ్జన కార్యక్రమంలో భాగంగా శోభయాత్ర నిర్వహించే రూట్ మాప్, ఇతర ఏర్పాట్లను రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, డిసిపి. భాస్కర్, మంచిర్యాల ఎసిపి. ప్రకాష్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..... ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గణేష్ శోభాయాత్ర కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సంబంధిత శాఖల సమన్వయంతో రూట్ మ్యాప్ రూపొందించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన గణేష్ మండళ్ల వివరాలను నమోదు చేయడం జరిగిందని, తదనగుణంగా రూపొందించిన రూట్ మ్యాప్ ను ఆయా మండళ్ల నిర్వాహకులు అనుసరించాలని తెలిపారు. నిమజ్జన ప్రదేశాలలో విద్యుత్, మత్స్యశాఖ, పోలీస్, రెవెన్యూ సంబంధిత శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా జరిగే విధంగా సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి మార్గదర్శకాలు జారీ చేయడం జరిగిందని, భద్రత దృష్ట్యా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం, నిమజ్జన ప్రదేశాలలో క్రేన్, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. అనంతరం రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్, మంచిర్యాల డిసిపి, జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు లతో కలిసి జైపూర్ మండలం ఇందారం సమీపంలోని గోదావరి వంతెన పై నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. ప్రజల రవాణాకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. వినాయక శోభయాత్ర, నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ

# పండుగలు శాంతియుతంగా జరుపుకోవాలి

మంచిర్యాల, జైపూర్ ఏసీపీలు ప్రకాష్, వెంకటేశ్వర్లు



మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 4 (జనంసాక్షి) : పండుగలను ప్రజలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని అంజనీ పుత్ర రియల్ ఎస్టేట్స్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద పోలీసు అధికారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారిని అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్ , మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి లు ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా పండుగలు ఆధ్యాత్మికంగా, శాంతియుత మార్గం లో నిర్వహించుకోవాలని అన్నారు ఐక్యత తో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా వినాయక చవితి నవరాత్రోత్సవాలను, నిమజ్జ నోత్సవాన్ని నిర్వహించుకోవాలన్నారు. అనంతరం అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్, మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి మాట్లాడుతూ... సామాజిక సేవలో ఆంజనేపుత్ర రియల్ ఎస్టేట్ సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుదన్నారు. ఈ కార్యక్రమం లో ఆంజనీ పుత్ర సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లు సూరినేని కిషన్, కాసర్ల సదానందం డైరెక్టర్ లు, స్థానిక సీఐ, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాలు



**హాలియా, సెప్టెంబర్ 4 (జనం సాక్షి) :** ఈనెల 5న జరగనున్న వినాయక నిమజ్జనానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 14వ మైలురాయి వద్ద గురువారం నిమజ్జన స్థలాన్ని కలెక్టర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిమజ్జనానికి క్రేన్ల ఏర్పాటు, గజ ఈతగాళ్లను సిద్ధం చేయాలని, లైటింగ్, తాగునీరు, బందోబస్తు వంటి సౌకర్యాలను పూర్తి స్థాయిలో కల్పించాలని తెలిపారు. అన్ని ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, డీఎస్పీ శివరాం రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మందడి రామ దుర్గారెడ్డి హాలియా సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.సతీష్ రెడ్డి , హాలియా సబ్ ఇన్స్పెక్టర్ బి. సాయి ప్రశాంత్ , అనుముల మండల ఎం.పీ.డీ.వో , ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల హక్కుల సాధనకు టిడబ్ల్యూజేఎఫ్ నిరంతర పోరాటం

- టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సైదులు
- జిల్లా 3వ మహాసభలు విజయవంతం చేయాలి
- జిల్లా మహాసభ ఆహ్వాన కమిటీ చైర్మన్ సిల్వర్ సురేష్

**తలకొండపల్లి, సెప్టెంబర్ 4 (జనంసాక్షి) :** జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసమే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నిరంతరం పనిచేస్తుందని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సైదులు అన్నారు.బుధవారం ఆమనగల్ మండల కేంద్రంలోని శ్రీ వెంకట నరసింహ ఫంక్షన్ హాల్లో ఆమనగల్ బ్లాక్ స్థాయి జర్నలిస్టుల విస్తృత స్థాయి సమావేశం బ్లాక్ అధ్యక్షులు దరువుల శంకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సైదులు,ఆహ్వాన కమిటీ చైర్మన్ సిల్వర్ సురేష్, మహాసభ ఆహ్వాన కమిటీ సహ కార్యదర్శి గణేష్,ముఖ్య అతిథులుగా హాజరైనారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సైదులు మాట్లాడుతూ.. జిల్లాలోని జర్నలిస్టులందరి సమస్యల పరిష్కారం కోసం టిడబ్ల్యూజేఎఫ్ కృషి చేస్తుందని,గతంలోని సంఘాలకు భిన్నంగా జిల్లాలో టిడబ్ల్యూజేఎఫ్ పనిచేస్తుందని ఆయన అన్నారు.మహాసభ



ఆహ్వాన కమిటీ చైర్మన్ సిల్వర్ సురేష్ మాట్లాడుతూ..ఈనెల 26న కందుకూరు మండల కేంద్రంలో రంగారెడ్డి జిల్లా స్థాయి 3,వ మహాసభలు నిర్వహిస్తున్నామని, ఈ జిల్లా మహాసభలకు జిల్లాలోని నలుమూలల్లో ఉండే జర్నలిస్టులందరూ హాజరై సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. జిల్లా మహాసభ ఆహ్వాన కమిటీ సహ కార్యదర్శి గణేష్ మాట్లాడుతూ.. జర్నలిస్టులందరూ ఒక్కటిగా ఉండి పోరాడితేనే మనకు రావల్సిన హక్కులను సాధించుకోవచ్చని ఆయన అన్నారు.టిడబ్ల్యూజేఎఫ్ ఆమనగల్ బ్లాక్ స్థాయి అధ్యక్షులు దరువుల శంకర్ మాట్లాడుతూ..జర్నలిస్టులకు అన్యాయం జరిగితే సహించేది లేదని,నిరంతరం జర్నలిస్టులకు అండగా ఉండి వారి సమస్యల కోసం పోరాటం చేస్తానని తెలిపారు.జర్నలిస్టులందరూ సంగం ఆదేశాల మేరకు క్రమశిక్షణతో ముందుకు సాగి మనకు దక్కాల్సిన ఫలాలను సాధించుకోవాలని కోరారు.ఈ మహాసభలో జిల్లాలోని జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలు,అక్రిడేషన్ కార్డ్స్,50 శాతం ప్రైవేట్ పాఠశాలలో రాయితీ తోపాటు పలు అంశాలతో కూడిన డిమాండ్స్ ను మహాసభ తీర్మానించవలసి ఉన్నందున ప్రతి ఒక్కరు పాల్గొని సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

### బ్లాక్ సాయి సమన్వయ కమిటీ నియామకం

జిల్లా మహాసభలకు విజయవంతం చేసేందుకు ఆమనగల్ బ్లాక్ స్థాయిలో నూతనంగా సమన్వయ కమిటీని ఎంపిక చేశారు. సమన్వయ కమిటీకి అధ్యక్షులుగా ఎండి.యునుస్, సభ్యులుగా డి.శంకర్, నరసింహ, చంద్రశేఖర్, చాట్ల యాదగిరి, తిరుపతి, చంద్రకుమార్, మహేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు యూనుస్, కోట్ల వెంకటేష్ బ్లాక్ ఉపాధ్యక్షులు నరసింహ, చంద్రశేఖర్, కోశాధికారి చాట్ల యాదగిరి, జర్నలిస్టులు చంద్రశేఖర్, సప్పిడి తిరుపతి, శేఖర్, తూర్పు శ్రీను, ఇమ్రాన్, తిరుపతయ్య, మహేష్, రాజు, యాదగిరి, కట్ట జంగయ్య, రాఘవేందర్ తదితరులున్నారు.

## మెరుగైన వనరుల ఏర్పాటుతో భావితరాలకు నాణ్యమైన విద్య

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**బోనకల్, సెప్టెంబర్ 4 (జనం సాక్షి) :** పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం ప్రభుత్వం చేపట్టిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం మధిర నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. బోనకల్ మండలం లక్ష్మీపురంలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ ప్రాంతాలను తిరుగుతూ పనుల నాణ్యతను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. భవనాల నమూనా మ్యాప్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మధిర నియోజకవర్గం ప్రజలకు ఎంతో మేలు చేకూర్చే విద్యా వ్యవస్థకు ప్రపంచానికి పోటీ పడే విధంగా మన విద్యార్థులను తయారు చేసుకునేందుకు అవసరమైన ప్రణాళికలు, మౌళిక వసతులు ఏర్పాటు చేసుకోవాలని, భవిష్యత్తులో ఉత్తమమైన చదువు అందించే ఉద్దేశంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లను ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. ఉమ్మడి కుటుంబంలా అందర్ని కలుపుకొని ముందుకు తీసుకెళ్లాలనే ఉద్దేశంతో సమీకృత విద్యా



సంస్థలను ఏర్పాటు చేసి అన్ని వర్గాల ప్రజలకు విద్యను అందించే సంకల్పానికి అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలు విద్యలో సమూలమైన విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వస్తాయని, పేదపిల్లల బంగారు భవిష్యత్తుకు నాణ్యమైన నిర్మాణ పనులను పూర్తి చేసి సకాలంలో అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. త్వరితగతిన వచ్చే విద్యా సంవత్సరం నాటికి పనులు పూర్తి చేసి పిల్లలకు అందుబాటులో తీసుకురావాలని నిర్మాణ సంస్థను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బోనకల్ తహసీల్దారు రమాదేవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో 10 వేల సీడ్ గణేష్‌లను పంపిణీ చేసిన కాసాగ్రాండ్

- నగరవ్యాప్తంగా ప్రచారాన్ని ప్రారంభించిన నటుడు తనికెళ్ల భరణి

**ఖైరతాబాద్, సెప్టెంబర్ 4 (జనం సాక్షి) :** గణేష్ చతుర్థి సందర్భంగా హైదరాబాద్‌లో పర్యావరణ అనుకూల పండుగ స్ఫూర్తిని తీసుకువస్తూ, భారత దేశంలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్లలో ఒకరైన కాసాగ్రాండ్ తన నగరవ్యాప్త 'సీడ్ గణేశ్' ప్రచారాన్ని ప్రముఖ నటుడు, దర్శకుడు, రచయిత తనికెళ్ల భరణి చేతుల మీదుగా ప్రారంభించినట్లు కాసాగ్రాండ్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ దీప్తకీర్తి చౌదరి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ప్రచారంలో భాగంగా, కంపెనీ నగరంలోని వివిధ హౌసింగ్ కాంప్లెక్స్‌లలో విత్తనాలను కలిగివున్న 10 వేల మట్టి గణేశ విగ్రహాలను పంపిణీ చేసిందన్నారు. ఇది హైదరాబాద్ పండుగ ఉత్సాహాన్ని హరిత, పర్యావరణ స్నేహపూర్వక వేడుకగా మార్చిందన్నారు. ఈ ప్రత్యేక విగ్రహాలు భక్తులకు అర్థవంతమైన ప్రత్యామ్నాయాన్ని అందిస్తాయన్నారు. నిమజ్జనం తర్వాత అవి చెట్లుగా పెరుగుతూ, ప్రతి గణేశ విగ్రహం నగరానికి పచ్చదనం మరియు మరింత స్థిరమైన భవిష్యత్తుకు సంకేతంగా మారుతుందన్నారు. ఫ్లాగ్-ఆఫ్ కార్యక్రమం చొరవకు ఉత్సాహభరితమైన ప్రారంభం ఇచ్చి, నివాసితుల నుండి ఉత్సాహభరితమైన భాగస్వామ్యాన్ని ఆకర్షించి, సానుకూల వాతావరణాన్ని



సృష్టించిందన్నారు. ఇది ప్రచారం ప్రధాన సందేశాన్ని బలంగా హైలైట్ చేసిందన్నారు. సుస్థిరమైన, బాధ్యతాయుతమైన వేడుకలను ప్రోత్సహించడంలో సమిష్టి ప్రయత్నాలు గణనీయమైన మార్పు తీసుకురాగలవని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి స్టాప్ వద్ద, వ్యాన్ పర్యావరణ అనుకూల విగ్రహాలను పంపిణీ చేయడమే కాకుండా, జాగ్రత్తతో కూడిన వేడుకలపై చర్చలను రేకెత్తిస్తూ, కమ్యూనిటీలను సాంస్కృతిక సంప్రదాయాలు, పర్యావరణాన్ని పరిరక్షించే విధానాలను ఆచరించమని ఈ కార్యక్రమం ప్రోత్సహించిందని అన్నారు.

## అజ్ఞానం నుంచి-విజ్ఞానాన్ని పంచేది గురువులే..




**తలకొండపల్లి, సెప్టెంబర్ 4 (జనంసాక్షి) :** స్వతంత్ర భారత తొలి ఉపరాష్ట్రపతి, రెండవ రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహించి ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించిన సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం పురస్కరించుకొని సెప్టెంబర్ 5,న ఏర్పడ్డ ఉపాధ్యాయ దినోత్సవాన్ని మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామంలోని పాఠశాలలో వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం ఉపాధ్యాయులను పూలమాల శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు,విద్యార్థులకు ఏమిరెడ్డి రంగారెడ్డి తన సొంత డబ్బుతో జ్యూట్ బ్యాగ్స్ ను అందించారు.విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శన అలరించాయి.అనంతరం విద్యాధికారి చంప్లనాయక్ మాట్లాడుతూ ఎలాంటి అవినీతికి తావు లేకుండా నిస్వార్థంతో విద్యాబుద్ధులు నేర్పి ఈ ప్రపంచానికి ఎంతోమంది మేధావులను అందిస్తున్న ఉపాధ్యాయులకు ప్రత్యేక గౌరవం ఉందని అన్నారు.గొప్ప ఉపాధ్యాయ వృత్తిలో తాను ఉన్నందుకు ఎంతగానో గర్వపడుతున్నానని అన్నారు.ఉపాధ్యాయులను గౌరవించి సన్మానించి,విద్యార్థులకు జ్యూట్ బ్యాగులను అందించిన ఏమిరెడ్డి రంగారెడ్డి,ని ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు రామనాథం,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీను నాయక్,పాండు నాయక్,ఉపాధ్యాయులు,ఏమిరెడ్డి రంగారెడ్డి,దాసరి యాదయ్య,జక్కుశ్రీనివాస్ రెడ్డి,కాడిగాచంద్రకుమార్,కిసాన్ సెల్ రాష్ట్ర నాయకులు మోహన్ రెడ్డి,ఇస్మాయిల్,రఘు,ఎండి.తహర్,కనకయ్య,లాలయ్య,సిహెచ్ మల్లేష్,విష్ణు,కానిస్టేబుల్ జాషువా,దరువుల జంగయ్య,తదితరులు ఉన్నారు.

## పొలం బాట పట్టిన విద్యార్థులు

**నంగునూరు, సెప్టెంబర్ 4 (జనం సాక్షి) :** నంగునూరు మండలం ముండ్రాయి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సిరిసిల్లలోని బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు బుధవారం విద్యా ప్రాక్టికల్ పర్యటనలో భాగంగా ముండ్రాయి గ్రామాంలోని రాగుల మోహన్ సమగ్ర వ్యవసాయ విధానం యూనిట్ను సందర్శించారు. అక్కడ వారు డెయిరీ, పశు వుల గ్రాసం పెంచే విధానం మరియు ఇతర కార్యకలాపాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం వారు రాగుల రాజు పట్టు పురుగుల పరిశ్రమను సందర్శించి వాటిని పెంచే విధానాన్ని తెలుసుకున్నారు.తదనంతరం కరుణాకర్ రెడ్డి వరి పొలాన్ని సందర్శించి విత్తన ఉత్పత్తి మరియు పంట నిర్వహణ పద్ధతులు, పురుగుమందుల వాడకం వంటి అంశాలపై అవగాహన పొందారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్లలోని బీ.జే.ఆర్. వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు మధుకర్ రావు, సాయి కుమార్, తోర్నాల వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ సి.హెచ్.పల్లవి , బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల సిరిసిల్ల విద్యార్థినీలు ద్రాక్షాయని, అర్చన,గాయత్రి, హుమా నజమ్, కాశిఫ సుమయ్య,అలేఖ్య రెడ్డి మరియుఇతర రైతులు పాల్గొన్నారు.



## ప్రధాని మోడీ, కేంద్రమంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం

**జడ్చర్ల, సెప్టెంబర్ 4 (జనంసాక్షి) :** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ వస్తువుల కొనుగోలుపై జిఎస్టి తగ్గిస్తూ ముఖ్యంగా వ్యవసాయ సంబంధిత పనిముట్లపై జిఎస్టి తగ్గించడాని స్వాగతిస్తూ గురువారం కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంబి బాలకృష్ణ ఆధ్వర్యంలో జడ్చర్ల నేతాజీ చౌరస్తాలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్రమంత్రి నిర్మల సీతారామన్, ఎంపీడీకే అరుణ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని



జీఎస్టీని తగ్గించడం హర్షించదగ్గ విషయం అన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బాలవర్ధన గౌడ్, పట్టణ అధ్యక్షులు అమర్నాథ్ గౌడ్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితీ రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్, నాయకులు నర్సింలు, కృష్ణయ్య, నడిమింటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఎప్పుడు ఇస్తారు. .?

- ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సంగారెడ్డి టౌన్, సెప్టెంబర్ 4 (జనం సాక్షి) :** కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులతో పాటు తులం బంగారం ఇవ్వాలని సంగారెడ్డి బిఆర్ఎస్ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ కొత్త కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని ప్రకటించిందని తులం బంగారం ఇవ్వాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తరువాత విడతలో వచ్చే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులతో పాటు తులం బంగారం



ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు. గత ప్రభుత్వంలో సైతం రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందన్నారు.

## కాళేశ్వరం అవినీతిని కూకటివేళ్ళతో పెకిలిస్తాం

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగష్టు 4 (జనం సాక్షి) :** కాళేశ్వరంలో జరిగిన దోపిడీ ని పూర్తిస్తాయి లో విచారణ చేసి అవినీతి ని కూకటి వేళ్ళతో పెకిలిస్తామని రాష్ట్ర పశు సంవర్ధక, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ...డీకే అరుణ కాళేశ్వరం కేసు కాంగ్రెస్ కు చేతగాక సి బీ ఐ కి ఇచ్చి చేతులు దులుపు కుందని చెప్పడం తన అవివేకం అని అన్నారు.బీజేపీ రాష్ట్ర నాయకులు ఎన్నో సార్లు కాళేశ్వరంలో ఎంతో అవినీతి జరిగిందని విచారణ కోసం కేసు ను సి బి ఐ కి అప్పజెప్పమని ప్రజా వేదికల మీద మాట్లాడటం జరిగిందని మరి ఇప్పుడు కాళేశ్వరం కేసు ను కాంగ్రెస్ ప్రభుత్వం సి బి ఐ ఎంక్వైరి కోసం కేంద్రానికి పంపితే డి కే అరుణ కు ఇబ్బంది ఏమిటో అర్థం కావడం లేదన్నారు. కాళేశ్వరం లో లక్ష కోట్ల రూపాయలు దోపిడీ జరిగింది అని అసెంబ్లీ సాక్షిగా మా ముఖ్యమంత్రి చెప్పడం జరిగింది....అసెంబ్లీలో చేసిన తీర్మానం మేరకు ఈ కేసును సి బీ ఐ కి ఇవ్వడం జరిగిందన్నారు. కేసు సి బీ ఐ కి ఇవ్వక ముందు బిజేపీ నాయకులు కాళేశ్వరం కేసు సి బీ ఐ కి ఇస్తే రెండు రోజుల్లో నివేదిక ఇస్తామని ప్రగల్బాలు పలికి తీరా సి బీ ఐ కి ఇచ్చాక తమకు చేతగాక ఇచ్చామనడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. బీ జే పి, బీ ఆర్ ఎస్ రెండు ఒకటే నని ఆ రెండు పార్టీ లు పార్లమెంట్ ఎన్నికల్లో



లోపాయి కారి ఒప్పదం చేసుకోవడం వలననే తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బీ ఆర్ ఎస్ పార్టీ కి కొన్నిచోట్లా కనీసం డిపాజిట్ కూడ రాలేదని, మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలోను ఇదే ఒప్పదం మూలంగా డి కే అరుణ గెలిచిన విషయం గుర్తు పెట్టుకోవాలని సూచించారు. ఏ కోణంలో చూసిన తెలంగాణ ప్రజల జీవితంలో మార్పు రావాలన్నదే మా తపన అన్నారు.బీ ఆర్ ఎస్ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్టు ఏడవ అద్భుతం అని చెప్పి నాడు ప్రజలకు ప్రత్యేక బస్సులు పెట్టి కాళేశ్వరం చూపడం జరిగింది.వాళ్ళు చేసిన అవినీతి వలన రెండు పిల్లర్స్ కూలితే ఆది పెద్ద విషయం కాదని వాళ్ళు చెప్పడం సిగ్గుచేటని వాకిటి మండిపడ్డారు.డ్యామ్ పగిలిపోతే కొన్ని ఊర్లకు ఊర్లే కనుమరుగయ్యే అవకాశం ఉండేది.సి బీ ఐ ఎంక్వైరి వలన పూర్తి అవినీతి బయటకు వస్తుందని ఈ విషయం డీకే అరుణ తెలుసుకో ని మాట్లాడాలని సూచించారు. బీజేపీ, బీ ఆర్ ఎస్ కు అవినాభవ సంబంధం ఉంది కాబట్టే వాళ్ళు పార్లమెంట్ ఎన్నికల్లో కలిసి పోయారని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితి లో ఈ అవినీతికి పాల్పడిన వాళ్ళను విడిచి పెట్టదు అన్నారు. కాళేశ్వరం కోసం ఖర్చు పెట్టిన డబ్బుల వలన ఇప్పుడు ఖజానా మీద భారం పడిందని రాష్ట్రం లో ఏ ప్రాజెక్టు చేపట్టాలన్న గుదిబండగ మారిందన్నారు.రాష్ట్ర అభివృద్ధి కోసం కచ్చితంగా తాము కేంద్ర ప్రభుత్వం సహకారం తీసుకుంటాము.ఆది మా హక్కు తెలంగాణ నుండి సెంట్రల్ కు ట్యాక్స్ కడుతున్నాము.. మా డబ్బులు మేము తెచ్చుకుంటాము అని, అభివృద్దే తమ నినాదంఅని అన్నారు. నాడు కేసీఆర్ ఎన్నో తప్పులు చేశాడు కాబట్టే సిబీఐని రాష్ట్రానికి రానివ్వను అన్నాడు.. మేము ప్రజల పాలకులం ఎలాంటి తప్పులు చేయలేదు అందుకే ద్యైర్యం గా రాష్ట్రానికి సి బీ ఐ ని ఆహ్వానం పలుకుతున్నామని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్ల కొత్వాల్,మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, ఎస్ వినోద్ కుమార్,ఎన్ పి వెంకటేష్, సిరాజ్ ఖాద్రి, సి జే బెనహర్ తదితరులు పాల్గొన్నారు.

## కొల్చారంలో ఘనంగా మండల స్థాయి కళా ఉత్సవ్ పోటీలు



**కొల్చారం, సెప్టెంబర్ 4 (జనంసాక్షి) :** కళా ఉత్సవ్ మండల స్థాయి కళా పోటీలను గురువారం ఎంఈఓ సత్యనారాయణరావు ఆధ్వర్యంలో కొల్చారం మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించారు. మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనల కళా ఉత్సవ్ ఆహుతులను ఆకట్టుకుంది. ఎంతోమంది విద్యార్థులు వివిధ వేషధారణలో ప్రదర్శించిన సందేశాత్మక కళా ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సత్యనారాయణ రావు మాట్లాడుతూ మండలస్థాయిలో గెలుపొందినటువంటి వారు జిల్లా స్థాయిలో పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. విద్యార్థులు జిల్లా స్థాయి కళా ఉత్సవంలో పాల్గొని మండలానికి జిల్లా స్థాయిలో గుర్తింపు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా శ్రీమతి సరిత శ్రీమతి గీత, ప్రియాంక వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ,ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.




# జీఎస్టీ జోష్..

## మరింత లాభాల్లో స్టాక్ మార్కెట్లు

**జనంసాక్షి:**సెన్సెక్స్ ఎఫ్ అండ్ ఓ కాంట్రాక్టుల గడువు ముగియడంతో భారత బెంచ్‌మార్క్ సూచీలు సెన్సెక్స్, నిఫ్టీ గురువారం ప్రారంభ లాభాలను అందుకున్నాయి. అయితే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఒక రోజు ముందు ప్రకటించిన జీఎస్టీ సంస్కరణలను ఇన్వెస్టర్లు హర్షించడంతో ఆటో, ఎఫ్ఎంసీజీ వంటి వినియోగ ఆధారిత రంగాల బలం మద్దతుతో మరింత లాభాల్లో ముగిశాయి. పన్ను వ్యవస్థను రెండు శ్లాబులుగా (5 శాతం, 18 శాతం) క్రమబద్ధీకరించాలని జీఎస్టీ కౌన్సిల్ తీసుకున్న నిర్ణయంతో నిత్యావసర వస్తువులపై రేట్లు తగ్గుతాయని, అదే సమయంలో విలాస వస్తువులపై అధిక సుంకాలు ఉంటాయని భావిస్తున్నారు.ఈ నేపథ్యంలో బీఎస్ఈ సెన్సెక్స్ 888.96 పాయింట్లు లేదా 1.03 శాతం పెరిగి 81,456.67 వద్ద ఇంట్రాడే గరిష్టాన్ని తాకింది, ఆ తర్వాత 150.30 పాయింట్లు లేదా 0.19 శాతం పెరిగి 80,718.01 వద్ద స్థిరపడింది.అలాగే నిఫ్టీ 50 1.07 శాతం లేదా 265.7 పాయింట్లు పెరిగి 24,980.75 స్థాయిల వద్ద ఇంట్రాడే గరిష్టాన్ని తాకింది, తరువాత 19.25 పాయింట్లు లేదా 0.08 శాతం పెరిగి 24,734.30 స్థాయిల వద్ద



ముగిసింది.బీఎస్ఈలో ఎంఅండ్ఎం, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్ టాప్ గెయినర్స్‌గా నిలవగా, మారుతీ సుజుకీ, బీఈఎల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు నష్టపోయాయి.ఎన్ఎస్ఈలో ఎంఅండ్ఎం, బజాజ్ ఫైనాన్స్, అపోలో హాస్పిటల్స్ టాప్ గెయినర్స్‌గా నిలవగా, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, టాటా కన్స్యూమర్, ఇండస్‌ఇండ్ బ్యాంక్ టాప్ లూజర్‌గా నిలిచాయి. విస్తృత సూచీలు ట్రెండ్ ను తారుమారు చేస్తూ పతనమయ్యాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ 100 ఇండెక్స్ 0.67 శాతం నష్టపోగా, నిఫ్టీ స్మాల్ క్యాప్ 100 ఇండెక్స్ 0.71 శాతం నష్టపోయింది. రంగాలవారీగా చూస్తే నిఫ్టీ ఆటో (0.85 శాతం), ఎఫ్ఎంసీజీ (0.24 శాతం) టాప్ గెయినర్స్‌గా నిలిచాయి. నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ 1.11 శాతం, ఐటీ 0.94 శాతం,

### అదే స్లాబులో ఎలక్ట్రిక్ వెహికల్స్..

కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ 2.0 కింద 5 శాతం, 18 శాతం జీఎస్టీ స్లాబ్స్ తీసుకురావడంతో.. చాలా వస్తువుల ధరలతో పాటు, వాహనా ధరలు కూడా తగ్గుముఖం పట్టనున్నాయి. ఇందులో చిన్న కార్లు, బైకుల ఉన్నాయి. అయితే ఎలక్ట్రిక్ కార్లు మాత్రం యధావిధిగా 5 శాతం స్లాబులోనే నిలిచాయి. రూ. 20 లక్షల కంటే తక్కువ ధర వద్ద ఉన్న కార్లు 5 శాతం స్లాబులో, రూ. 20 లక్షల కంటే ఎక్కువ ధర కలిగిన వాహనాలు 18 శాతం స్లాబులో ఉన్నాయి. దీన్నిబట్టి చూస్తే.. టాటా మోటార్స్, మహీంద్రా కార్ల ధరలలో ఎలాంటి మార్పులు ఉండకపోవచ్చు. అయితే టెస్లా, మెర్సిడెస్ బెంజ్, బీఎండబ్ల్యూ, బీవైడీ వంటి దిగుమతి చేసుకునే కార్ల ధరలు కొంత ఎక్కువగా ఉండే అవకాశం ఉంటుంది. ఎలక్ట్రిక్ కార్ల ధరలు 5 శాతం స్లాబులో ఉండటం వల్ల.. ధరలు కొంత నిర్దిష్టంగా ఉంటాయి. ఇది కొనుగోలుదారుల సంఖ్య పెంచుతుంది. దీంతో సేల్స్ పెరుగుతాయి. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరిగితే.. కాలుష్య కారకాలు తగ్గుతాయి. తద్వారా క్లిన్ మొబిలిటీ సాధ్యమవుతుంది. ఈ కారణంగానే ఈవీలను 5 శాతం స్లాబులో ఉంచాలని జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయించినట్లు తెలుస్తోంది.ఈ సంవత్సరం ఏప్రిల్ – జూలై మధ్య.. ఈవీ అమ్మకాలు 15,500 యూనిట్లను చేరుకున్నారు. ఇందులో టాటా మోటార్స్ 40% వాటాతో మార్కెట్‌లో అగ్రస్థానంలో ఉంది. తరువాత మహీంద్రా అండ్ మహీంద్రా 18% వాటాతో ఉంది. టెస్లా కూడా దేశంలో దాని మోడల్‌తో ప్రవేశించింది, అయితే డెలివరీలు ఇంకా ప్రారంభం కాలేదు.

## ఈ కార్ల ధరలు రూ. 50వేలు తగ్గే అవకాశం..

**జనంసాక్షి:**వినియోగ వస్తువులపై పన్నులను తగ్గించడానికి.. జీఎస్టీ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఈ ఆమోదం తరువాత ఆల్టో ధర రూ.40000 నుంచి రూ. 50,000 వ్యాగన్ ఆర్ ధరలు రూ.60,000 నుంచి రూ. 67,000 వరకు తగ్గే అవకాశం ఉందని మారుతి సుజుకి చైర్మన్ 'ఆర్ సీ భార్గవ' పేర్కొన్నారు.కార్లను 18 శాతం జీఎస్టీ స్లాబులో చేర్చడం వల్ల ప్యాసింజర్ కార్ల మార్కెట్ వృద్ధి చెందుతుంది. వడ్డీ రేట్లు తగ్గడం, ఆదాయపు పన్ను ప్రయోజనాలు అన్నే కూడా ప్రజలకు ఆనందాన్ని కలిగిస్తున్నాయి. కౌన్సిల్ చిన్న కార్లపై జీఎస్టీని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గిస్తున్నట్లు ప్రకటించింది.కౌన్సిల్ నిర్ణయం ఆటోమేకర్ల రవాణా ఖర్చులు.. డీలర్ మార్జిన్లపై ప్రభావం చూపదని పరిగణనలోకి తీసుకుంటే కార్ల ధరలు 9 శాతం తగ్గే అవకాశం ఉంది. చిన్న కార్ల మార్కెట్ ఈ సంవత్సరం 10 శాతానికి పైగా పెరుగుతుందని అంచనా వేస్తున్నట్లు భార్గవ తెలిపారు. కాగా రూ. 20 లక్షల కంటే తక్కువ ధర కలిగిన ఎలక్ట్రిక్ కార్లు 5 శాతం స్లాబులో ఉన్నాయి.





జియో ఫైనాన్షియల్‌కు

## భారీగా నిధులు




**జనంసాక్షి:**విస్తరణకు వీలుగా జియో ఫైనాన్షియల్ సర్వీసెస్‌కు ప్రమోటర్ గ్రూప్ కంపెనీలు తాజాగా రూ. 3,956 కోట్ల పెట్టుబడులు సమకూర్చాయి. ఒక్కో వారంట్‌కు రూ.316.5 ధరలో కంపెనీ బోర్డు 50 కోట్ల వారంట్లను జారీ చేసింది. వెరసి ప్రమోటర్ సంస్థలు సిక్కా పోర్ట్స్ అండ్ టెర్మినల్స్, జామ్‌నగర్ యుటిలిటీస్ అండ్ పవర్‌కు 25 కోట్లు చొప్పున వారంట్లను అందుకున్నాయి. తద్వారా రిలయన్స్ ఇండస్ట్రీస్ గ్రూప్ ఎన్‌బీఎఫ్‌సీ.. జియో ఫైనాన్షియల్ రూ. 3,956 కోట్లు అందుకుంది. ఈ ఏడాది జూలైలో ప్రిఫరెన్షియల్ ఇష్యూ ద్వారా ప్రమోటర్ గ్రూప్ సంస్థలకు మార్పిడికివీలయ్యే వారంట్ల జారీకి కంపెనీ బోర్డు అంగీకరించిన సంగతి తెలిసిందే. తద్వారా రూ. 15,825 కోట్లు సమీకరించేందుకు ప్రణాళికలు వేసింది.ప్రమోటర్లుగా ముకేశ్ అంబానీ కుటుంబంతోపాటు.. ఇతర సంస్థలు ప్రస్తుతం కంపెనీలో ఉమ్మడిగా 47.12 శాతం వాటా కలిగి ఉన్నాయి. కాగా.. ఈ ఏడాది (2025–26) తొలి త్రైమాసికం(ఏప్రిల్–జూన్)లో కంపెనీ కన్సాలిడేటెడ్ నికర లాభం 4 శాతం పుంజుకుని రూ. 325 కోట్లను తాకింది. మొత్తం ఆదాయం మరింత అధికంగా రూ. 418 కోట్ల నుంచి రూ. 619 కోట్లకు జంప్ చేసింది.

## ఢిల్లీలో రూ.1100 కోట్ల డీల్..

### జవహర్‌లాల్ నెహ్రూ బంగ్లా సేల్

**జనంసాక్షి:**భారతదేశపు మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నివసించిన ఢిల్లీలోని అత్యంత ఐకానిక్ హెరిటేజ్ ప్రాపర్టీలలో ఒకటైన బంగ్లా అమ్ముడుపోయింది. భారతదేశ చరిత్రలో దీన్ని అత్యంత ఖరీదైన రియల్ ఎస్టేట్ డీల్‌గా భావిస్తున్నారు. లుటియన్స్ ఢిల్లీ నడిబొడ్డున ఉన్న 17 మోతీలాల్ నెహ్రూ మార్గ్ (గతంలో యార్క్ రోడ్)లో ఉన్న ఈ విశాలమైన బంగ్లాను ఒక ప్రముఖ భారతీయ వ్యాపారవేత్త సుమారు రూ.1,100 కోట్లకు కొనుగోలు చేశారు. ఈ బంగ్లా కేవలం రియల్ ఎస్టేట్ మాత్రమే కాదు. జవహర్ లాల్ నెహ్రూ ప్రధానమంత్రిగా ఉన్న తొలినాళ్లలో ఇది ఆయన అధికారిక నివాసంగా ఉండేది. కాలక్రమేణా, ఇది భారతదేశ రాజకీయ, నిర్మాణ వారసత్వానికి శాశ్వత చిహ్నంగా మారింది.

## మరో అడుగు ముందుకేసిన స్టార్‌లింక్..

భారతదేశంలో ట్రయల్ శాటిలైట్ బ్రాడ్‌బ్యాండ్ సేవలను ప్రారంభించడానికి, ఎలాన్ మస్క్‌కు చెందిన 'స్టార్‌లింక్'.. టెలికమ్యూనికేషన్స్ విభాగం నుంచి తాత్కాలిక స్పెక్ట్రమ్ క్లియరెన్స్‌ను పొందిందని.దీంతో కంపెనీ తన కార్యకలాపాలను త్వరలోనే ప్రారంభించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.స్పెక్ట్రమ్ క్లియరెన్స్ పొందటంతో.. స్టార్‌లింక్ ఇప్పుడు దాని గ్రౌండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను నిర్మించి, భద్రతా సమ్మతి పరీక్షలను నిర్వహిస్తుంది. దీనికోసం కంపెనీ ముంబై కేంద్రంగా 10 ప్రదేశాలలో బేస్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని యోచిస్తోంది.భారతదేశంలో తన గ్రౌండ్ స్టేషన్‌ను ఏర్పాటు చేయడానికి ల్యాండింగ్ స్టేషన్ హార్డ్‌వేర్‌తో సహా పరికరాలను తీసుకురావడానికి స్టార్‌లింక్ దిగుమతి లైసెన్స్ కోసం దరఖాస్తు చేసింది. అంతే కాకుండా.. స్టార్‌లింక్ ఇటీవలే తన లెటర్ ఆఫ్ ఇంటెంట్ కింద అన్ని భద్రతా అవసరాలను తీర్చిన తర్వాత గ్లోబల్ మొబైల్ పర్సనల్ కమ్యూనికేషన్ బై శాటిలైట్ లైసెన్స్‌ను పొందిన తాజా ఆపరేటర్‌గా అవతరించింది. ఇప్పటికే 100 కంటే దేశాల్లో స్టార్‌లింక్ సేవలు అందుబాటులో ఉన్నట్లు తెలుస్తోంది. స్టార్‌లింక్ శాటిలైట్ కమ్యూనికేషన్స్.. ఈ–కేవైసీ వెరిఫికేషన్ కోసం ఆధార్‌ను ఉపయోగించడానికి యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియాతో ఇప్పటికే భాగస్వామ్యం కుదుర్చుకుంది. స్టార్‌లింక్ ఇంటర్నెట్ కోసం ఈకేవైసీ చేసుకున్న యూజర్లు హైస్పీడ్ ఇంటర్నెట్ ఆస్వాదించవచ్చు.

రాష్ట్రపతి కోసం రూ.3.66 కోట్ల కారు!..

## జీఎస్టీ వర్తిస్తుందా?

**జనంసాక్షి:**ఇండియాలో తయారైన కార్లతో పోలిస్తే.. దిగుమతి చేసుకునే కార్ల ధరలు ఎక్కువగానే ఉంటాయి. వీటికి కస్టమైజేషన్ చేయడం వంటివి చేస్తే.. రేటు మరింత ఎక్కువగా ఉంటుంది.అయితే భారత రాష్ట్రపతి కోసం సరికొత్త 'బీఎండబ్ల్యూ' కారును కొనుగోలు చేయనున్నారు. దీని ధర రూ. 3.66 కోట్లు అని తెలుస్తోంది. మరి ఇంత ఖరీదైన కారుకు జీఎస్టీ వర్తిస్తుందా?, లేదా?.. అనే విషయం ఇక్కడ తెలుసుకుందాం.ప్రస్తుతం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము.. కోసం 'మెర్సిడెస్ బెంజ్ ఎస్600 పుల్‌మాన్ గార్డ్' ఉపయోగిస్తున్నారు. ఈ కారు స్థానంలో సరికొత్త బీఎండబ్ల్యూ కారు చేరనుంది. రాష్ట్రపతి భద్రతను దృష్టిలో ఉంచుకుని ఎప్పటికప్పుడు కార్లను మారుస్తూ ఉంటారు. ఈ కార్లు కస్టమ్స్ బుల్లెట్ ప్రూఫ్.సాధారణంగా హై ఎండ్ కార్లను దిగుమతి చేసుకుంటే.. చాలా రకాల పన్నులు చెల్లించాల్సి ఉంటుంది. అంతే కాకుండా జీఎస్టీ, ఐజీఎస్టీ, బేసిక్ కస్టమ్స్ డ్యూటీ, అదనపు సెస్సు వంటివి ఉంటాయి. కానీ రాష్ట్రపతి కోసం దిగుమతి చేసుకునే కారు కాబట్టి.. జీఎస్టీ నుంచి మాత్రమే కాకుండా సెస్సు నుంచి కూడా జీఎస్టీ కౌన్సిల్ మినహాయింపు కల్పించింది. ఇలాంటి మినహాయింపులు చాలా అరుదుగా ఉంటాయి. ఇప్పుడు రాష్ట్రపతి కోసం ఈ వెసులుబాటు కల్పించారు. కాగా ప్రస్తుతం లగ్జరీ కార్లు 40 శాతం జీఎస్టీ స్లాబులో ఉన్నాయి.

### గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
| --- | --- |
| ₹ 5.35 | ₹ 5.37 |

### బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్


| ₹ 97,950 | ₹ 1,06,860 |
| --- | --- |
| (22 క్యారెట్లు) | (24 క్యారెట్లు) |

### వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹ 1,37,000

# సాధారణ భేటినే..



### మోదీతో కారులో ముచ్చట్లపై స్పందించిన పుతిన్

**జనంసాక్షి:**చైనా టియాంజిన్ వేదికగా జరిగిన షాంగై సదస్సుతర్వాత.. భారత ప్రధాని మోదీ, రష్యా అధ్యక్షుడు పుతిన్‌లు ద్వైపాక్షికంగా భేటీ అయిన సంగతి తెలిసిందే. అయితే హొటల్‌లో భేటీ జరిగింది కేవలం 15 నిమిషాలుకాగా, మరో 45 నిమిషాల ఇద్దరూ కారులోనే ప్రయాణించారు. ఈ ప్రయాణంలో వాళ్లేం మాట్లాడుకున్నారనే ఆసక్తి సర్వత్రా వ్యక్తమైంది. షాంగై సదస్సు కోసం మోదీ రెండ్రోజులపాటు చైనాలో పర్యటించిన సంగతి తెలిసిందే. సదస్సు వేదికగా.. పహల్గాం ఉగ్రదాడిపై సభ్యదేశాల మద్దతును తీర్మానం రూపంలో కూడగట్టారాయన. అయితే సోమవారం సదస్సు తర్వాత.. మోదీ కోసం పుతిన్ 10 నిమిషాలు ఎదురు చూశారు. ఆపై మోదీతో కలిసి తన ప్రత్యేకమైన ఆరుస్ లిమోసిన్‌కారులో మాట్లాడుకుంటూ ప్రయాణించారు.అమెరికాతో భారత్‌కు టారిఫ్ ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ.. ఈ ఇద్దరూ భేటీ కావడం, పైగా ఆ కారు చాలా ప్రత్యేకమైన భద్రతా వ్యవస్థతో కూడుకున్నది కావడంతో ఆటోమేటిక్‌గా ఏం మాట్లాడుకున్నారనే ప్రశ్న ఎదురైంది. అయితే అందులో పెద్ద రహస్యం ఏం లేదని చైనా పర్యటనలోనే ఉన్న పుతిన్ చెప్పుకొచ్చారు. "అందులో సీక్రెట్ ఏం లేదు. అలస్కా సదస్సులో జరిగిన పరిణామాలను ఆయనకు వివరించా" అని ప్రెస్‌మీట్‌లో పుతిన్ చెప్పారు. అంతేకాదు.. అలస్కా భేటీ సమయంలోనూ ఆయన ట్రంప్‌తో కారులో ప్రయాణించిన విషయంపైనా క్లారిటీ ఇచ్చారు. అలస్కా యాంకరేజ్ ఎయిర్‌పోర్టులో దిగిన తర్వాత పుతిన్, ట్రంప్‌కు చెందిన లిమోసిన్ 'ది బీస్ట్'లో భేటీ జరగాల్సిన ప్రాంతం వద్దకు ప్రయాణించారు. అయితే.. ఎయిర్‌పోర్ట్ నుంచి వేదిక చాలా దగ్గర. అందుకే తమ మధ్య కేవలం 30 సెకన్లపాటే మాటలు జరిగాయని.. అదీ కూడా బ్రోకెన్ ఇంగ్లీష్‌లోనే సాగిందని అన్నారు. ఆ సమయంలో.. ట్రంప్ పూర్తి ఆరోగ్యవంతంగా కనిపించడంతో తాను సంతోషం వ్యక్తం చేశానని పుతిన్ అన్నారు. మరోవైపు.. రష్యా నేషనల్ రేడియో స్టేషన్ 'వెస్టిఎఫ్ఎమ్' కూడా ఇదే విషయాన్ని ధృవీకరించింది. మోదీ–పుతిన్‌లు తమ బృందాలతో చైనాలోని ఓ హొటల్‌లో భేటీ అయ్యారు. అంతకంటే ముందు.. ఆ వేదికకు చేరే క్రమంలో కారులో సుదీర్ఘంగా సంభాషించుకున్నారు అని తెలిపింది. మరోవైపు.. క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ స్పందిస్తూ.. పుతిన్–మోదీ ముఖాముఖి మాట్లాడుకున్నారు. ఆయన(పుతిన్) తమ సంభాషణ మధ్యలో ఎలాంటి అంతరాయం కలగకూడదని భావించే కారులో ప్రయాణించారు" అని తెలిపారు. ఇదిలా ఉంటే.. రష్యాతో చమురు, ఆయుధాల కొనుగోళ్లు నేపథ్యంతో ట్రంప్ భారత్‌పై సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. అంతేకాదు.. భారత్ తమ దేశంపై అధిక సుంకాలు విధిస్తోందంటూ సంచలన ఆరోపణలకు దిగారాయన. ఈ పరిణామంపై పుతిన్ తీవ్రంగా స్పందించారు. ఇండియా, చైనాలాంటి దేశాలతో ఆ తీరున వ్యవహరించడం సరికాదని, భాగస్వామ్య దేశాలతో మాట్లాడేటప్పుడు శ్రద్ధగా వ్యవహరించాలి అని ట్రంప్ వైఖరిని తప్పుబట్టారు. మరోవైపు పుతిన్ డిసెంబర్‌లో భారత్ పర్యటనకు రానున్నారు,ఉక్రెయిన్ శాంతి చర్చలు.. కాల్పుల విరమణ ఒప్పందం కోసం ఆగస్టు 15న తటస్థ వేదికగా అలస్కాలో ట్రంప్–పుతిన్‌ల భేటీ జరిగింది. అయితే ఈ భేటీ ఫలవంతంగా జరగలేదని తెలుస్తోంది. మరోవైపు జెలెన్‌స్కీ–యూరప్ దేశాధినేతలతో వైట్‌హౌజ్‌లో జరిగిన చర్చలు మాత్రం సవ్యంగా సాగినట్లు సంకేతాలు అందాయి. దీంతో.. తదుపరి దశలో జరగబోయే అమెరికా–ఉక్రెయిన్–రష్యా త్రైపాక్షిక చర్చలపై ఉత్కంఠ నెలకొంది.



## బంగారం @ రూ. 1,25,000

### బెంబేలెత్తిస్తున్న ప్రముఖ బ్యాంక్ రిపోర్ట్

**జనంసాక్షి:**ఆకాశమే హద్దుగా పెరుగుతున్న బంగారం ధరలు ఇప్పట్లో ఆగేలా లేవు. ఐసీఐసీఐ చివరి నాటికి భారతదేశంలో బంగారం ధరలు రూ.1,25,000 వరకు పెరగవచ్చని చెబుతోంది.2025లో ఇక మిగిలిన ఏడాది పది గ్రాముల బంగారం ధర రూ.99,500 నుంచి రూ.1,10,000 మధ్య ట్రేడవుతుందని, 2026 ప్రథమార్థంలో ఇది రూ.1,10,000 నుంచి రూ.1,25,000 వరకు పెరుగుతుందని ఐసీఐసీఐ బ్యాంక్ ఎకనామిక్ రీసెర్చ్ గ్రూప్ రీసెర్చ్ నోట్ తెలిపింది.'మా అంచనాల కంటే అమెరికా డాలర్ తో పోలిస్తే భారత రూపాయి చాలా క్షీణించిన స్థాయిలో ట్రేడ్ అయితే ఈ అంచనాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. ఈ కాలానికి డాలర్‌తో రూపాయి మారక విలువ సగటున 87.00 – 89.00 మధ్య ఉంటుందని అంచనా వేశాం' అని నివేదిక పేర్కొంది.

## 'నన్ను చంపేస్తారేమో'..

### ఎమ్మెల్యే వీడియో కలకలం

హర్యానా: యాంటీ గ్యాంగ్‌స్టర్ టాస్క్‌ఫోర్స్ (ఏజీటీఎఫ్)తనని ఎన్‌కౌంటర్ చేస్తోందని ప్రాణ భయంతో పోలీసుల నుంచి తప్పించుకు తిరగానంటూ ఓ పార్టీ ఎమ్మెల్యే రహస్య ప్రాంతం నుంచి వీడియోను విడుదల చేశారు.ఆ వీడియోలో తనని అరెస్ట్ చేసేందుకు వచ్చిన పోలీసులపై దాడులకు పాల్పడినట్లు వస్తున్న ఆరోపణల్లో నిజం లేదని తెలిపారు.ఇంతకీ పోలీసుల్ని తప్పించుకున్న ఎమ్మెల్యే ఎవరు?. పోలీసులు తనని ఎన్‌కౌంటర్ చేస్తారేమోనని ఎందుకు భయపడ్డాడు.పంజాబ్‌లోని అధికార ఆప్‌కు చెందిన హర్మీత్ సింగ్ పఠాన్‌మజ్రా తొలిసారి ఎమ్మెల్యే అయ్యారు. అయితే హర్‌ప్రీత్‌పై జిరాక్‌పూర్‌కు చెందిన ఓ మహిళ సంచలన ఆరోపణలు చేసింది. భార్య నుంచి విడాకులు, 2011లో తనని వివాహం చేసుకోవడం, తర్వాత ప్రైవేట్ వీడియోలు తీసి బెదిరించారంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు హర్యానాలోని కర్నాల్ జిల్లా దబ్రి గ్రామంలోని నివాసంలో ఉన్న హర్మీత్ సింగ్‌ను అదుపులోకి తీసుకునేందుకు పటియాలా పోలీసు బృందం అక్కడికి చేరుకుంది.పోలీసుల రాకపై సమాచారం అందుకున్న ఎమ్మెల్యే హర్‌ప్రీత్ అజ్ఞాతంలోకి వెళ్లారు. వెళ్లే సమయంలో హరీప్రత్ గ్రామస్థులు, అతని అనుచరులు పోలీసులపైకి దాడికి పాల్పడ్డారనే ఆరోపణలొచ్చాయి. ఈ క్రమంలో అజ్ఞతం నుంచి ఎమ్మెల్యే హర్‌ప్రీత్.. ఓ వీడియోను విడుదల చేశారు. ఆ వీడియోలో పోలీసులు నన్ను ఎన్‌కౌంటర్ చేసేందుకు ప్లాన్ చేశారనే సమాచారం అందింది. నన్ను ఒక్కడిని ఎన్‌కౌంటర్ చేసేందుకు ఎనిమిదిమంది ఎస్పీలు, ఎనిమిది మంది డీఎస్పీలు, ఐదుగురు ఎస్‌హెచ్‌ఓలు,ఎన్‌కౌంటర్ స్పెషలిస్టు బిక్రమ్ బ్రార్‌లు పట్టుకునేందుకు వచ్చారు.

## భారత్‌తో రష్యాకు భారీ దెబ్బ

### – ట్రంప్ మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు


రష్యా నుంచి చమురు కొనుగోలు నేపథ్యంతోనే భారత్‌పై ద్వితీయశ్రేణి ఆంక్షలు విధించాల్సి(పెనాల్టీ సుంకాలు) వచ్చిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి నొక్కి చెప్పారు. అయితే ఇది ఇక్కడితోనే అయిపోలేదని అంటున్నారాయన. భారత్ వల్లే రష్యాకు భారీ డ్యామేజ్ కూడా జరిగిందంటూ ఆసక్తికర వ్యాఖ్య చేశారు.బుధవారం పోలాండ్ అధ్యక్షుడు కరోల్ నావ్రోకితో వైట్‌హౌజ్‌లోని తన ఓవల్ ఆఫీస్ ఆఫీస్‌లో జరిగిన జాయింట్ ప్రెస్‌మీట్‌లో ట్రంప్ మాట్లాడారు. ఈ సందర్భంగా.. రష్యాపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ఓ పోలాండ్‌కు చెందిన విలేకరి ప్రశ్నించారు. ఇండియాపై ద్వితీయ శ్రేణి సుంకాలు విధించాను. చైనా తర్వాత రష్యా చమురు కొనుగోలు చేసే పెద్ద దేశం ఇండియానే. ఇది రష్యాకు వందల బిలియన్ల డాలర్ల నష్టం కలిగించింది. మీరు దీన్ని చర్య కాదు అంటారా?..ఇంకా ఫేజ్ 2, ఫేజ్ 3 సుంకాలు మిగిలే ఉన్నాయి. మీరేమో చర్య లేదు అంటున్నారు. బహుశా.. మీకు కొత్త ఉద్యోగం అవసరం అంటూ రిపోర్టర్‌ను ఉద్దేశించి ట్రంప్ అసహనంతో కూడిన వ్యాఖ్యలు చేశారు. మరోవైపు.. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తే ఇండియాకు పెద్ద సమస్యలు వస్తాయి అని రెండు వారాల క్రితమే హెచ్చరించినట్లు ట్రంప్ తెలిపారు. ఇప్పుడు అదే జరిగిందని గుర్తు చేశారు.భారత్ తమకు మిత్రదేశమంటూ జులై 30వ తేదీన ట్రంప్ తొలుత 25 శాతం సుంకాలు(ప్రతీకార సుంకాలు) ప్రకటించారు. ఆ సమయంలో రష్యాతో వాణిజ్య సంబంధాలపై తీవ్రంగా ఆక్షేపించారు. ఇక ఆగస్టు 6వ తేదీన రష్యా నుంచి చమురు కొనుగోళ్లు జరుపుతున్న భారత్‌పై పెనాల్టీగా మరో 25 శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించారు. తద్వారా ఉక్రెయిన్ యుద్ధానికి భారత్ ప్రత్యక్షంగా ఫండింగ్ చేస్తోందని ఆరోపించారాయన. దీంతో ఆగస్టు 27వ తేదీ నుంచి 50 శాతం సుంకాలు అమల్లోకి వచ్చాయి. అదే సమయంలో.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై విధించిన సుంకాలపై ఇటీవల చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చకు దారితీశాయి. ఆయన భారత్‌ను అత్యధిక సుంకాలు విధించే దేశంగా పేర్కొంటూ.. ఇండియా కిల్స్ అస్ విత్ టారిఫ్స్ అంటూ విమర్శలు గుప్పించారు. అమెరికా వస్తువులపై ఆ దేశం అత్యధికంగా సుంకాలు విధిస్తోందని.. అందువల్లే అమెరికన్ కంపెనీలు ఇండియన్ మార్కెట్‌లో పోటీ పడలేకపోతున్నాయని వ్యాఖ్యానించారు. అయితే..ఇండియా ఇప్పుడు నో టారిఫ్ ఒప్పందానికి దిగి



వచ్చిందన్న ఆయన.. అది ఆలస్యంగా జరిగిందంటూ వ్యాఖ్యానించారు. అలాగే ఇండియా రష్యా నుంచి చమురు, ఆయుధాలు కొనుగోలు చేస్తోందని, అమెరికా నుంచి చాలా తక్కువగా కొనుగోలు చేస్తోందని ఆరోపించారు. తన సుంకాల వల్లే భారత్ ఇప్పుడు టారిఫ్‌లు తగ్గించేందుకు సిద్ధమైంది అని అన్నారు. ఇదిలా ఉంటే.. తన సుంకాల వల్లే భారత్ దిగొచ్చిందని, రష్యా నుంచి చమురు కొనుగోలు ఆపేసిందంటూ ట్రంప్ వ్యాఖ్యానిస్తుండడం తెలిసిందే. అయితే దీనిపై ఇంకా స్పష్టత రావాల్సింది. రష్యా ఈ విషయంపై అధికారికంగా ఏం స్పందించలేదు. జాతి ప్రయోజనాల దృష్ట్యా ముందుకు వెళ్తామని, ఆర్థిక లాభదాయకత ఆధారంగా తమ వ్యూహం ఉంటుందని ఇటు భారత్ చెబుతూ వస్తోంది.ఇప్పటికే ప్రధాని మోదీ.. రైతులు, చిన్న పరిశ్రమల ప్రయోజనాలపై రాజీ పడం. ఒత్తిడి పెరిగినా తట్టుకుంటాం అని సుంకాలపై స్పందించారు. మరోవైపు.. చమురు ఎక్కడ తక్కువ ధరకు దొరుకుతుందో అక్కడి నుంచే కొనుగోలు చేస్తాం అంటూ ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. కానీ,ప్రస్తుత సమాచారం ప్రకారం.. భారత్ రష్యా నుంచి చమురు కొనుగోలు పూర్తిగా ఆపలేదు. కానీ కొంతమేర తగ్గించిన సూచనలు కనిపిస్తున్నాయి. ట్రంప్ విధించిన 50% సుంకాలు ప్రభావంతో జూలై, ఆగస్టు నెలల్లో రష్యా చమురు దిగుమతులు తగ్గినట్లు పరిశ్రమ వర్గాలు పేర్కొంటున్నాయి. ట్రంప్ సుంకాల ప్రభావం తక్షణమే పూర్తిగా కనిపించక పోవచ్చని.. ఎందుకంటే చమురు కొనుగోలు ఒప్పందాలు వారాల ముందే కుదురుతాయని విశ్లేషకులు చెబుతున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై విధించిన సుంకాలపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తీవ్రంగా స్పందించారు. చైనా పర్యటన ఈ అంశంపై ఆయన మాట్లాడుతూ.. ఇండియా, చైనాలాంటి దేశాలతో అలా వ్యవహరించడం సరికాదని అమెరికా వైఖరిని తప్పుబట్టారు. అమెరికా భారత్‌పై 50% సుంకాలు విధించడం.. ఆర్థిక శిక్షగా అభివర్ణిస్తూనే ఇది అంతర్జాతీయ సమతుల్యతను దెబ్బతీసే ప్రయత్నంగా పేర్కొన్నారు.ఇండియా, చైనా వంటి దేశాలు శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థలు కలిగి ఉన్నాయి. ఇండియా 1.5 బిలియన్ జనాభా కలిగిన దేశం. వీరి చరిత్ర, రాజకీయ వ్యవస్థలు గౌరవించాల్సినవి. వీటి నాయకత్వాన్ని బలహీనపరచాలనుకోవడం పొరపాటు. శిక్షించేందుకు ప్రయత్నించడం, సుంకాలు విధించడం అనేవి ఆర్థిక బలప్రయోగం. ఇది కాలనీల యుగం కాదు. భాగస్వామ్య దేశాలతో మాట్లాడేటప్పుడు శ్రద్ధగా వ్యవహరించాలి అని అమెరికా వైఖరిని పరోక్షంగా విమర్శించారు.

## 60 మంది జలసమాధి

### నైజీరియాలో ఘోర పడవ ప్రమాదం..



అబుజా(జనంసాక్షి):ఉత్తర–మధ్య నైజీరియాలో ఘోర పడవ ప్రమాదం చోటుచేసుకుంది. వంద మందితో ప్రయాణిస్తున్న పడవ నీట మునగడంతో 60 మంది మృతి చెందారు. మలాలే జిల్లాలోని తుంగన్ సులే నుండి బయలుదేరిన ఈ పడవ గౌసావా కమ్యూనిటీ సమీపంలో ఒక చెట్టు మొద్దును ఢీకొనడంతో బోల్తా పడింది.స్థానిక ప్రభుత్వ ప్రాంత చైర్మన్ అబ్దుల్లాహి బాబా అరా మీడియాతో మాట్లాడుతూ ఈ ఘటనలో మృతుల సంఖ్య పెరుగుతున్నదన్నారు. పడవ ప్రమాదంలో మృతుల సంఖ్య 60 కి చేరిందని తెలిపారు. పది మంది పరిస్థితి విషమంగా ఉందని, గల్లంతైన వారి కోసం వెదుకులాట జరుగుతున్నదన్నారు.షాగుమి జిల్లా అధికారి సాదు ఇనువా మొహమ్మద్ మీడియాతో మాట్లాడుతూ ప్రమాదం జరిగిన కొద్దిసేపటికే తాను సంఘటన స్థలానికి చేరుకున్నానని తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో పడవలో వందమంది ప్రయాణిస్తున్నారన్నారు. తొలుత 31 మృతదేహాలను వెలికితీశారన్నారు. గల్లంతైనవారి కోసం అత్యవసర సిబ్బంది వెదుకుతున్నారని నైజర్ స్టేట్ ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ తెలిపింది. ఇప్పటివరకు 50 మందిని రక్షించారని తెలిపింది. పడవ ఓవర్‌లోడ్ అయి చెట్టు మొద్దును ఢీకొట్టిందని, దీంతో అది బోల్తా పడి, ప్రమాదం జరిగిందని ఏజెన్సీ తెలిపింది. నైజీరియాలో, ముఖ్యంగా వర్షాకాలంలో భద్రతా లోపాలు, సరైన నిర్వహణలేని ఓడల వాడకం కారణంగా పడవ ప్రమాదాలు చోటుచేసుకోవడం పరిపాటిగా మారింది.

# సెప్టెంబర్ 100 శాతం ఎఫ్ఆర్ఎస్ ద్వారా హాజరు నమోదు

- ప్రతి పాఠశాలలో కనీసం 80% విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందాలి
- విద్యా శాఖపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,సెప్టెంబర్ 4(జనంసాక్షి) :** సెప్టెంబర్ 10 నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో 100 శాతం ఎఫ్ఆర్ఎస్ ద్వారా విద్యార్థులు, టీచర్ల హాజరు శాతం నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో విద్యాశాఖపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్లు, విద్యార్థులు అందరూ తప్పనిసరిగా ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా హాజరు నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల హాజరు కేవలం 60 నుంచి 65 మధ్యలో మాత్రమే ఉంటుందని, ఏదైనా సాంకేతిక సమస్యలు ఉంటే వెంటనే క్లియర్ చేసుకోవాలని అన్నారు.సెప్టెంబర్ 10 నుంచి విద్యార్థులు ఉపాధ్యా యుల హాజరు 100 శాతం ఎఫ్ఆర్ఎస్ ద్వారా జరగాలని దీనిని తాను స్వయంగా పర్యవేక్షిస్తానని కలెక్టర్ స్పష్టం చేశారు. పాఠశాలకు సంబంధించిన వివరాలను యూడిఐసి నందు ఎప్పటిక ప్పుడు అప్డేట్ చేయాలని అన్నారు. పాఠశాలలకు కేటాయించిన స్కావెంజర్‌ను సమర్థవంతంగా వినియోగించుకుంటూ పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, స్కావెంజర్ సంబంధించిన మూడు నెలలు జీవిత భత్యాల చెల్లించామని, పండగ ముందుగానే మరో 3 నెలల జీతం అందిస్తామని కలెక్టర్ తెలిపారు. భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో ప్రస్తుతం అంటూ వ్యాధులు, సీజనల్ వ్యాధులు అధికంగా వ్యాప్తి చెందే అవకాశం ఉందని, పిల్లలకు అందించే ఆహారం పాఠశాల పారిశుధ్య నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. రాబోయే 5 సంవత్సరాలలో ఎటు వంటి అవసరం రాకుండా ప్రభుత్వ పాఠశా లలో అవసరమైన వసతుల కల్పనకు ప్రతిపాద నలు ఇంజనీరింగ్ అధికా రులతో సమయం చేసుకుంటూ తయారు చేయాలని అన్నారు. విద్యార్థులకు నిర్వహించి న బేస్ లైన్ పరీక్షల్లో వచ్చిన ఫలితాలను పరిశీలించి విద్యా ప్రమా ణాలు పెరిగేందుకు కృషి చేయాలని అన్నారు. ప్రస్తుత సంవత్సరం నిర్దేశించుకున్న అకాడమిక్ లక్ష్యాలను ఏ విధంగా పూర్తి చేయాలో స్పష్టమైన ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు.ప్రస్తుత విద్యా సంవత్సరంలో ప్రతి ప్రభుత్వ పాఠశాలలో కనీసం 80% విద్యార్థులకు విద్యా ప్రమాణాలు ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. పాఠ్యాంశాల బోధనలో బెస్ట్ టిఎల్ఎం ఫాలో చేయాలని అన్నారు.పిల్లలు చదవడం తో పాటు చదివింది అర్థం చేసుకునేలా చూడాలని, పిల్లల గ్రహణ శక్తి పెంచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, పిల్లల పదజాలం పెరిగేలా చూడాలని అన్నారు. కాంప్లెక్స్ సమావేశాల్లో వచ్చే సూచనలు సలహాలను క్రోడీకరిస్తూ రాబోయే 2 నెలల కాలంలో సాధించాల్సిన లక్ష్యాలను నిర్దేశించు కోవాలని కలెక్టర్ సూచించారు. మన పాఠశాలల్లో అందే విద్యా ప్రమాణాల పురోగతి రెగ్యులర్‌గా పరీక్షించాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్ఓ షేక్, మండల విద్యాశాఖ అధికారులు, హెడ్మాస్టర్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీ కెనాల్ భద్రతకు ముప్పు

## పక్కనే అడ్డగోలుగా మట్టి తవ్వకాలు



- అనుమతులు లేకుండానే రాత్రింబవళ్ళూ దందా
- తీవ్ర ఆందోళనలో గ్రామస్తులు







**రాయికల్, 3 సెప్టెంబర్ (జనంసాక్షి) :** రాయికల్ మండలంలోని అల్లీపూర్ గ్రామంలో ఎస్సారెస్పీ కెనాల్ ఎడమ, కుడివైపున అక్రమ మట్టి తవ్వకాలు ఊపందుకున్నాయి. రాత్రివేళల్లో జెసిబి లు, ట్రాక్టర్లతో జరుగుతున్న ఈ పనులు కెనాల్ భద్రతకు ముప్పు తెచ్చిపె డుతున్నాయి. ఇప్పటికే సుమారు 90 శాతం మట్టి తవ్వేయడంతో గ్రామ ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొంది.

రెండు సంవత్సరాల క్రితం కెనాల్ పైనుండి నీరు లీకై స్థానికులు పెద్ద ఎత్తున భయాందోళనకు గురైన ఘటన మరువకముందే మళ్లీ ఇలాంటి పరిస్థితులు నెలకొనడం ఆందోళన కలిగిస్తోంది. "ఇక మరోసారి కెనాల్ తెగిపోతే ఎవరు బాధ్యత వహిస్తారు? ప్రమాదం జరిగితే మట్టి ఎక్కడి నుంచి తెస్తారు?" అని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండానే మట్టి మాఫియా రాత్రింబవళ్ళు దందా కొనసాగిస్తోంది. ఒక్క ట్రాక్టర్ మట్టి కోసం 600–800 రూపాయల వరకు వసూలు చేస్తూ లక్షల రూపాయలు అక్రమంగా సంపాదిస్తున్నారు. దీనివల్ల ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం నష్టపోతోంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మట్టి అవసరమైతే తహసీల్దార్‌కు డిమాండ్ డ్రాఫ్ట్ చెల్లించి, ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మాత్రమే తరలించాలి. కానీ వల్ల కెనాల్ కూలిపోయే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

**అక్రమ మట్టి రవాణా చేస్తే కేసులు : ఎస్సారెస్పీ ఏఈ హరీష్**

ఎస్సారెస్పీ కెనాల్ మట్టి అక్రమ రవాణాపై ఏఈ హరీష్ ను వివరణ కోరగా.. ఎస్సారెస్పీ కెనాల్ మట్టిని అక్రమంగా తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, గతంలో కేసులు నమోదు చేసిన సందర్భాలు ఉన్నాయని అన్నారు. రాత్రి సమయంలో అక్రమ రవాణా చేయడం వల్ల తనిఖీలు చేయడానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయని, పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు.



# ఇస్సాపల్లిలో న్యాయ చైతన్య సదస్సు

- హైకోర్టు ఉత్తర్వులు అమలు కావడం లేదు
- జిల్లా సీనియర్ సివిల్ జడ్జి ఉదయ్ భాస్కర్ రావు




**ఆర్మూర్, సెప్టెంబర్ 4 (జనంసాక్షి):** గ్రామాల్లో బడుగు,బలహీన వర్గాల వారి భూములను దౌర్జన్యంగా విడిసి వారు తీసుకుంటున్నారని, ఎప్పటికైనా అట్టి స్థలాలు పట్టాదారునికి చెందుతాయని జిల్లా సీనియర్ సివిల్ న్యాయమూర్తి, న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి ఉదయ్ భాస్కర్ రావు అన్నారు. ఆర్మూర్ మండలం ఇస్సాపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గురువారం న్యాయ చైతన్య సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు.ఆర్మూర్ మండలం ఇస్సాపల్లి గ్రామంలో వ్యవసాయ భూమిలో వెళ్లడానికి దారి కోసం సాయిలు హైకోర్టును ఆశ్రయించగా హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు అమలు కాకపోవడంలో ఆంతర్యం ఏమిటన్నారు.గ్రామాలలో గ్రామాభివృద్ధి కమిటీ వారు అరాచకాలు చేస్తున్నారని చెప్పారు. రామన్నపేటలో విడిసి వారు 300 కుటుంబాలను గతంలో వెలి వేశారని చెప్పారు.వివిధ సమస్యలపై పోలీసులను ఆశ్రయిస్తే కేసు చేయని యెడల కేసు వేస్తే కోర్టు ఆదేశాల మేరకు పోలీసులు కేసు చేయాల్సి ఉంటుందన్నారు.పేద బడుగు బలహీన వర్గాల వారికి న్యాయ సహాయం అందించడానికి న్యాయ సేవ అధికార సంస్థ అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ప్రమోద్,బాలాజీ,ఆర్మూర్ మండల న్యాయ సేవా అధికార సంస్థ కమిటీ న్యాయవాది మామిడి రాజేశ్వర్,ఎంపీడీవో శివాజీ, ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ వి ప్రభాకర్, జేఏసీ కన్వీనర్ సావెల్ గంగాధర్,కామారెడ్డి ప్రజాపంథా జిల్లా కార్యదర్శి రామకృష్ణ,నాయకులు బి దేవరాం, జంగం అశోక్, పెద్ద భోజన్న, గ్రామ కార్యదర్శి ప్రియాంక, మురళి కాంత్, భరత్ కుమార్, దొండి శ్రీధర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నల్గొండలో పటిష్ట బందోబస్తు

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

**నల్గొండ బ్యూరో (జనంసాక్షి) :** జిల్లావ్యాప్తంగా వినాయకుల నిమజ్జనాలు జరగనున్న నేపథ్యంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సుమారు 950 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. గణేష్ శోభాయాత్ర సందర్భంగా 1 టౌన్ పట్టణ కేంద్రంలో స్టార్ ఫంక్షన్ హాల్ లో సిబ్బందికి ఏర్పాటు బ్రీఫింగ్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రేపు శోభ యాత్ర సమయంలో భక్తులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్దేశించిన ప్రదేశంలో ఉంటూ విధులు నిర్వర్తించాలని తెలిపారు. శోభ యాత్ర వెళ్ళే మార్గంలో ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా ట్రాఫిక్ డైవర్షన్ చేస్తూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. శోభ యాత్ర సమయంలో మజీద్లు,దర్గాలలు, చర్చీల వద్ద ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందిగా విధులు నిర్వర్తించాలని తెలిపారు.

# గని ప్రమాద వారసులకు డిగ్రీతో గ్రేడ్-3 క్లర్క్ ఉద్యోగ అవకాశం



**గోదావరిఖని, సెప్టెంబరు 04 (జనం సాక్షి):** గని ప్రమాదాల్లో మరణించిన ఉద్యోగుల వారసులకు కారుణ్య నియామకాల్లో డిగ్రీ విద్యార్హత కలిగిన వారికి క్లరికల్ గ్రేడ్-3 పోస్టులు కల్పించేందుకు సింగరేణి యాజమాన్యం నిర్ణయించింది. గుర్తింపు పొందిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్‌తో జరిగిన 51వ నిర్మాణాత్మక సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. సంస్థ సీఎండీ ఎన్. బలరామ్ ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. త్వరలో యాజమాన్యం, కార్మిక సంఘంతో ద్వైపాక్షిక ఒప్పందం, డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో త్రైపాక్షిక ఒప్పందం చేసుకున్న అనంతరం ఉత్తర్వులు విడుదల కానున్నాయి.

గతంలో డిగ్రీ అర్హత ఉన్నవారికి జనరల్ అసిస్టెంట్ పోస్టులు మాత్రమే లభించేవి. 2009 సర్క్యులర్ ప్రకారం, టెక్నికల్ డిగ్రీలు (మైనింగ్, మెకానికల్, ఎలక్ట్రికల్, సివిల్ ఇంజనీరింగ్), డిప్లొమా (మైనింగ్, మెకానికల్, ఎలక్ట్రికల్), ఐటీఐ (ఎలక్ట్రికల్, ఫిట్టర్, వెల్డర్) కోర్సులు పూర్తి చేసిన వారికి వారి అర్హతలకు తగిన ఉద్యోగాలు కల్పించేందుకు అంగీకరించారు. తాజాగా, డిగ్రీ అర్హతను కూడా చేర్చి, గ్రేడ్-3 క్లర్క్ పోస్టులు ఇవ్వాలని నిర్ణయించారు. అయితే, మరణించిన ఉద్యోగి కుటుంబంలో టెక్నికల్ డిగ్రీ అర్హత ఉన్న వారసులు లేనప్పుడు మాత్రమే డిగ్రీ ఉన్నవారిని గ్రేడ్-3 క్లర్క్ పోస్టులకు పరిశీలిస్తారు. ఈ ఏడాది జూన్ 27న డైరెక్టర్ (పర్సనల్) స్థాయి సమావేశంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రతిపాదనపై యాజమాన్యం స్పందించి, అధ్యయన కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ లోతైన చర్చల అనంతరం నివేదిక సమర్పించింది. దీనిపై సీఎండీ ఎన్. బలరామ్ సానుకూలంగా స్పందిస్తూ, గని ప్రమాదాల్లో మరణించిన కార్మికుల వారసులకు డిగ్రీ అర్హత ఉంటే గ్రేడ్-3 క్లర్క్ పోస్టులకు అర్హత కల్పించే నిర్ణయం తీసుకున్నారు.

గ్రేడ్-3 క్లర్క్ పోస్టుల కోసం కంపెనీ నిర్వహించే ప్రత్యేక పరీక్షలో డిగ్రీ అర్హత ఉన్న వారసులు పాల్గొనాలి. పరీక్షలో ఉత్తీర్ణులైన వారు మాత్రమే ఈ పోస్టులకు అర్హులవుతారు. పరీక్షలో ఉత్తీర్ణులు కాని వారసులను కేటగిరీ-1 జనరల్ అసిస్టెంట్‌గా నియమించే అవకాశం కల్పిస్తారు.

# నేర నియంత్రణలో సీసీటీవీ కెమెరాల పాత్ర కీలకం

- మిర్యాలగూడ డీఎస్పీ కార్యాలయాన్ని సందర్శించి తనిఖీ చేసినఎస్పీ



**నల్గొండ బ్యూరో (జనంసాక్షి) :** నేర నియంత్రణ,అసాంఘిక కార్యకలపాల అడ్డుకట్ట వేయుటకు సిసిటీవీ కెమెరాలు ఎంతగానో దోహదపడతాయని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ అన్నారు. మిర్యాలగూడ పట్టణంలో ఏర్పాటు చేసిన దాదాపు 100 కెమెరాలు పోలీస్ స్టేషన్ కి కమాండ్ కంట్రోల్‌కి అనుసంధానం చేస్తూ ప్రారంభించి మాట్లాడుతూ.. అన్ని ప్రధాన కూడలిలో, కాలనీలలో ఏర్పాటు చేసిన ఈ సిసిటీవీ కెమెరాలను పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ కి అనుసంధానం చేసి నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందనీ తెలిపారు. ప్రజా రక్షణే ధ్యేయంగా పోలీస్ శాఖ నేర నియంత్రణ, మెరుగైన సమాజ నిర్మాణంకు సిసి కెమెరాల ఎంతో దోహదపడతాయని తెలిపారు. పట్టణ వ్యాపార సముదాయాల యజమానులు మరిన్ని నూతన సిసిటివి కెమరాలను ఏర్పాటుకు 10 లక్షల రూపాయలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పోలీసు శాఖ తరపున కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మిర్యాలగూడ డీఎస్పీ కార్యాలయాన్ని సందర్శించి పరిశీలించి పలు రికార్డులు తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు, 2 టౌన్ సీఐ రామనర్సయ్య, 1 టౌన్ సీఐ నాగభూషణ్, రూరల్ సీఐ పి.యన్. డి ప్రసాద్, యస్ఐలు, సిబ్బంది, స్థానిక వ్యాపారులు, ప్రజలు పాల్గొన్నారు.

# కన్న తండ్రే కాలయముడు

- ముగ్గురు పిల్లలపై పెట్రోల్‌పోసి నిప్పంటించి.. తాను ఆత్మహత్య చేసుకున్న తండ్రి
- కల్వకుర్తి ఐస్ క్రీమ్ పార్లర్ సమీపంలో మూడో మృతదేహం



**ఉప్పునుంతల జనం సాక్షి :** తెలంగాణలో మిస్సయిన ఏపీ చిన్నారుల మిస్టరీ చివరకు విషాదాంతంగా మిగిలింది ముగ్గురు పిల్లల మృతదేహాలు ఇవాళ పోలీసులకు లభ్యమయ్యాయి ఏపీలోని ప్రకాశం జిల్లా ఎర్రగొండ పాలెం పెద్ద బోయనపాలెం గ్రామానికి చెందిన ఎరువుల వ్యాపారి గుత్త వెంకటేశ్వర్లు కుటుంబ కలహాలతో ముగ్గురు పిల్లల తీసుకొని గత నెల 30న ద్విచక్ర వాహనంపై ఇంటి నుంచి వెళ్లిపోయాడు భర్త తిరిగి రాకపోవడంతో భార్యా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు ఈ క్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం హాజీపూర్ స్టేజి వద్ద ఓ హొటల్ సిసి ఫుటేజ్ ఆధారంగా అతని ఆచూకీ తెలుసుకున్నారు నిన్న వెల్దండ మండలం పెద్దాపూర్ రెవిన్యూ శివారులో మృతుడు వెంకటేశ్వర్లు మృతదేహం పోలీసులకు లభ్యమయింది ఇవాళ ఉప్పు నుంతల మండలం సూర్య తండ గ్రామం సమీపంలోని ఇద్దరు పిల్లలు రఘువర్షిని (6) శివ ధర్మ (4) మృతదేహాలు లభించాయి కుమార్తె కుమారుని తండ్రి చంపేసినట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చారు వారి మృతదేహాలు వివిధ భాగాలుగా అక్కడక్కడ పడిపోయి కనిపించాయి అనంతరం పోలీసులు గాలింపు చర్యలు తీవ్రతరం చేసి పెద్ద కుమార్తె మోక్షిత (8) కల్వకుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని తాండ్ర గ్రామం వద్ద ఐస్ క్రీమ్ పార్లర్ సమీపంలో గుర్తించారు ఈ ఘటనతో ఏపీకి చెందిన వ్యక్తి తన ఇద్దరి కూతుర్లు కుమారుని చంపి తాను వెల్దండ వద్ద ఆత్మహత్య చేసుకోవడం వెనుక కుటుంబ కలహాలే కారణం కావచ్చు అని స్థానికులు చర్చించుకుంటున్నారు



# జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ఇన్చార్జి ప్రిన్సిపల్

**జాతీయస్థాయి కళా ఉత్సవ్ 2025 పోటీలకు నవోదయ విద్యార్థుల ఎంపిక**

**చొప్పదండి, సెప్టెంబర్ 4( జనం సాక్షి):** ఢిల్లీలో నిర్వహించే జవహర్ నవోదయ విద్యాలయాల జాతీయస్థాయి కళా ఉత్సవ్ 2025 పోటీలకు చొప్పదండి జవహర్ నవోదయ విద్యార్థులు ఎంపిక అయినట్లు విద్యాలయ ఇన్చార్జి ప్రిన్సిపల్ బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. నవోదయ విద్యాలయ సమితి హైదరాబాద్ రీజన్ ఆధ్వర్యంలో జవహర్ నవోదయ విద్యాలయ ఒంగోలు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లో ఈనెల 2 3 తేదీలలో జరిగిన రీజనల్ లెవెల్ కళా ఉత్సవ్ 2025 పోటీలకు విద్యాలయ నుండి ఇద్దరు విద్యార్థులు మాస్టారు గురునాథం వంశీ పదవ తరగతి, ఎం కార్తికేయ తొమ్మిదవ తరగతి విద్యార్థులు ఇండిజెనియస్ టాయ్స్ మేకింగ్ పోటీలలో పాల్గొనగా రీజినల్ కళా ఉత్సవ్ 2025 పోటీలలో మొదటి స్థానంలో నిలిచి జాతీయ స్థాయిలో ఢిల్లీలో జరుగు కళా ఉత్సవ్ 2025 పోటీలకు ఎన్నికయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా జాతీయస్థాయి పోటీలకు సెలెక్ట్ అయిన విద్యార్థులను, వారికి శిక్షణ ఇచ్చిన గోక నాగేశ్వరరావు ఆర్ట్ టీచర్‌లను ఇన్చార్జి ప్రిన్సిపాల్ కె .బ్రహ్మానంద రెడ్డి, ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందించారు.

# రాజేందర్ రావును వెంటనే పార్టీ నుంచి బహిష్కరించాలి

- వెలిచాల రాజేందర్ రావు తీరుపై కరీంనగర్లో దళితుల భారీ నిరసన
- పిసిసి, డిసిసి అధ్యక్షుల ఫోటోలు లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం క్రమశిక్షణ ఉల్లంఘనే
- రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్, కవ్వంపల్లి చిత్రపటానికి పాలాభిషేకం



**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 4 (జనంసాక్షి):** బిసి బిడ్డ మహేష్ కుమార్ గౌడ్, దళిత బిడ్డ కవ్వంపల్లి సత్యనారాయణల విషయంలో ప్రోటోకాల్ పాటించకుండా అవమానపరుస్తున్న రాజేందర్ రావును వెంటనే పార్టీ నుంచి బహిష్కరించాలి. దళితుల ఆత్మగౌరవాన్ని అవహేళన చేస్తూ కనీస ప్రోటోకాల్ పాటించకుండా పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, డిసిసి అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణల ఫోటోలు లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడానికి కరీంనగర్ జిల్లా దళిత బిసి నాయకులు తీవ్రంగా తప్పుపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్, అంబేడ్కర్ సంఘం అధ్యక్షులు కాదాసి ప్రభాకర్, మాదిగ విద్యార్థి నాయకుడు మాతంగి రమేష్ లు మాట్లాడుతూ... దళిత బిడ్డగా ఉన్నత విద్యావంతునిగా, పార్టీ అధికారంలో లేని సమయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించి పార్టీని జిల్లాలో ముందుండి నడిపించిన డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఫోటో లేకుండా అదేవిధంగా రాష్ట్ర పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఫోటో లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన వెలిచాల రాజేందర్ రావు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను గందరగోళానికి గురి చేస్తున్నారని, దళిత బీసీలను అవమాన పరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం దళితుడైనందుకు మాత్రమే డిసిసి అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ ఫోటోలు లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశాడని ఇది ముమ్మాటికి దళితులను అవమానపరచడమే అని వారు అన్నారు. ఇదే విషయమై రాజేందర్రావును కొంతమంది నాయకులు ప్రశ్నించగా అది నాకు సంబంధం లేదని దాటవేసే ప్రయత్నం చేశారని, కానీ రాజేందర్ రావు కార్యాలయం నుండే ఫ్లెక్సీలు గాని పోస్టర్లు గాని బయటకు వచ్చినట్లు మా దగ్గర పూర్తి సమాచారం ఉన్నట్టుగా వారు తెలిపారు. దీనికి రాజేందర్ రావు సమాధానం చెప్పాలని లేకపోతే రాబోయే రోజులలో జరగబోయే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఒకవైపు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడి, 30 సంవత్సరాలుగా పరిష్కారం కాని దళిత వర్గీకరణ అంశాన్ని పరిష్కరించి దళితులకు సమన్యాయం చేసే దిశగా పనిచేస్తూ, మరొకవైపు బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించి బీసీల అభ్యుదయానికి కృషి చేస్తుంటే, కరీంనగర్ లో మాత్రం ఫ్యూడల్ రాజకీయాలతో, వెలమ దొరల రాజ్యాన్ని తీసుకురావడానికి రాజేందర్ రావు ప్రయత్నిస్తున్నారని, దీన్ని దళితులందరూ ఏకమై కచ్చితంగా ఎదుర్కొంటామన్నారు. రాజేందర్ రావు వ్యవహరిస్తున్న తీరు పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించేలా ఉందని ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే కి, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, పార్టీ క్రమశిక్షణ సంఘం చైర్మన్ మల్లు రవి కి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. రాజేందర్ రావు తన వైఖరి మార్చుకోకపోతే ఏ కార్యాలయం నుంచి అయితే దళిత వ్యతిరేక కార్యకలాపాలు చేస్తున్నారో ఆ కార్యాలయాన్ని, ఆయన ఇంటిని వేల మంది దళితులతో ముట్టడిస్తామని హెచ్చరించారు.

# రాయికల్‌లో వీధికుక్కల బెడద!

## మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం



**రాయికల్ సెప్టెంబర్ 4 (జనం సాక్షి):** రాయికల్ పట్టణంలో వీధికుక్కల బెడద తీవ్రంగా పెరుగుతోంది. ఈ సమస్యపై ఆందోళన చెందిన పట్టణ ప్రజలు మున్సిపల్ కమిషనర్‌కు గురువారం వినతిపత్రం సమర్పించారు. పట్టణంలోని వీధుల్లో సంచరించే కుక్కలు తరచూ ప్రజలపై దాడులు చేసి గాయపరుస్తున్నాయి.ఇటీవల పదుల సంఖ్యలో పిల్లలు, పెద్దలు కుక్కల దాడులకు గురై ఆస్పత్రి పాలైన ఘటనలు చోటుచేసుకున్నాయి. చర్మవ్యాధులతో బాధపడుతున్న కుక్కలు కూడా వీధుల్లో తిరుగుతూ వాహనదారులపై దూకడం, వెంటపడడం వంటి ఘటనలు భయాందోళన కలిగిస్తున్నాయని వినతిపత్రంలో పేర్కొన్నారు.ప్రజలు తమ భద్రత కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను కోరుతూ,పట్టణాన్ని వీధికుక్కల బెడద నుండి విముక్తి కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సామల్ల సతీష్, లింగ శ్రీనివాస్, అందె శంకర్, అల్లె నర్సయ్య,శ్రీ గద్దె సుమన్, కడకుంట్ల మనోహర్, గట్ల కిషన్, వాసం గంగాధర్, నవీన్ తదితరులు వినతి పత్రం అందజేశారు.

**హైదరాబాద్ :** గణేశ్ నిమజ్జన ప్రక్రియ నేపథ్యంలో పోలీసు శాఖ కీలక నిర్ణయం తీసుకున్నది. హైదరాబాద్, రాచకొండ పోలీసు కమిషనరేట్ల పరిధిలో మద్యం దుకాణాలు మూసివేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 6వ తేదీన ఉదయం 6 గంటల నుంచి 7వ తేదీ ఆదివారం సాయంత్రం 6 గంటల వరకు మద్యం దుకాణాలు మూసి ఉండనున్నాయి.

## సింగరేణిలోని నాలుగు గనులకు
# జాతీయస్థాయిలో ఫైవ్‌స్టార్ రేటింగ్ అవార్డులు

- కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చేతుల మీదుగా స్వీకరించిన సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్..




**గోదావరిఖని, జనంసాక్షి :** పర్యావరణ హిత చర్యలు, సంక్షేమం, సౌకర్యాల కల్పనలో ఉత్తమ కంపెనీగా ఉన్న సింగరేణి సంస్థ గత ఆర్థిక సంవత్సరానికి జాతీయస్థాయిలో 4 బొగ్గు గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్ ను సాధించి తన ప్రతిభను మరోసారి చాటుకుంది. గురువారం ముంబయిలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చేతుల మీదుగా సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ ఈ అవార్డులను అందుకున్నారు. ప్రతిష్టాత్మక ఫైవ్‌స్టార్ రేటింగ్ అవార్డులను అందుకున్న గనులలో రామగుండం-3 ఏరియాకి చెందిన ఆర్‌జిఓసి-1 ఎక్స్ టెన్షన్, ఇల్లందు ఏరియాకి చెందిన జేకే-5 ఓసి, భూగర్భగనుల్లో శ్రీరాంపూర్ ఏరియాకి చెందిన ఆర్కే-6 గని, ఆర్కే న్యూటెక్ గనులు ఉన్నా యి. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారు ప్రతీ ఏడాది దేశంలో అత్యుత్తమ గనులకు స్టార్ రేటింగ్ ను ఇస్తూ అత్యుత్తమ స్టార్ రేటు సాధించిన గనుల యాజమాన్యాలను అభినందిస్తూ అవార్డులను అందిస్తూ ఉంటారు. ఈ ప్రక్రియను స్టార్ రేటింగ్ అంటారు. ఇలా స్టార్ రేటింగ్ ఇవ్వడం కోసం బొగ్గు గని పనితీరు, రక్షణ చర్యలు, నిర్వహణ, అక్కడ గల సౌకర్యాలు, పర్యావరణహిత చర్యలు, కార్మిక సంక్షేమం వంటి 84 అంశాలను పరిగణన లోనికి తీసుకుని మార్కులను కేటాయించడం జరుగుతుంది. జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రమాణాలు నెలకొల్పి ఉన్న గనులలో పై 84 అంశాలను కేంద్ర బొగ్గు శాఖ నుండి వచ్చిన పరిశీలక బృందం వారు ప్రత్యక్షంగా పరిశీలించి మూల్యాంకనం జరుపుతారు. ప్రాథమిక మూల్యాంకనం తర్వాత వీటి నుండి అత్యుత్తమ గనులను ఎంపిక చేస్తారు. ఇలా ఎంపిక చేసిన వాటిలో ఇంకా అత్యుత్తమమైన వాటిని మరో కమిటీ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుంది. మొత్తం 100 మార్కుల్లో 91 కన్నా ఎక్కువ మార్కులు సాధించిన గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్ ఇస్తారు. ఈ విధంగా సింగరేణి సంస్థలో ఈసారి నాలుగు గనులు ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించడం అభినందనీయం. ఈ గనుల నిర్వహణ, పర్యావరణ చర్యలు, సంక్షేమ కార్యక్రమాలు, ఉత్పత్తి సాంకేతికత వంటి అంశాలలో ఉత్తమ ప్రమాణాలు పాటిస్తున్నందు వల్లే ఈ అవార్డులు సాధించుకోవడం జరిగింది. దీనిపై ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ తన హర్షం ప్రకటిస్తూ గనుల యాజమాన్యాలకు, కార్మికులకు తన అభినందనలు తెలియజేశారు. ఈ ఏడాది గతంలో ఎప్పుడూ లేని విధంగా నాలుగు గనులకు 5 స్టార్ రేటింగ్ లభించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఇవే కాకుండా 14 గనులు 100 కు 80 నుండి 90 మార్కులు సాధించి 4 స్టార్ రేటింగు ను అందుకోవటం విశేషం. 20 గనులకు 3 స్టార్ రేటింగ్ లభించడం విశేషం. గతంలో కొన్ని గనులకు 2 స్టార్ రేటింగ్లు కూడా లభించగా.. ఈ సారి అన్ని గనులు కూడా తమ పనితీరును మెరుగుపరచు కుని 3 స్టార్ రేటింగ్ సాధించారు.

# గణపతి బొప్పా మోరియా...
## గణనాథునికి వీడ్కోలు...







**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 4 (జనంసాక్షి) :** ఏ పుణ్యకార్యం చేపట్టిన తొలి పూజలు అందుకునే గణనాథుడికి తొమ్మిది రోజులు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి గురువారము ఆ గణనాథులను గంగమ్మ ఓడీకి చేర్చారు. వేములవాడ మున్సిపల్ పరిధిలో సుమారు 500 పైగా విగ్రహాలను యువకులు,పలు కుల సంఘాల నాయకులు ప్రతిష్టించి నవరాత్రులలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రతి విధిలో గణనాథుని వద్ద భక్తులు అభిషేకాలు, మహిళలు కుంకుమ పూజలు, అన్నదానాలు,గణపతి హెూమం, అయ్యప్ప పడి పూజలు తదితర కార్యక్రమాలు తొమ్మిది రోజుల పాటు నిర్వహించారు.

వేములవాడ మున్సిపల్ పరిధిలో సుమారు 100 పైగా అతిపెద్ద వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు.ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గణనాథులు ముందు తన అనుచరులతో కలిసి గణపతి బోప్పా మోరియా అంటూ నృత్యాలు చేశారు. భాజపా రాష్ట్ర నాయకుడు ప్రతాప రామకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని ఊరేగింపులో ఒగ్గు కళాకారుల నృత్యాలు, శిశు మందిర్ విద్యార్థుల కోలాటాలు, యువతుల కోలాటాలు యువకుల నృత్యాల ద్వారా ఊరేగింపు నిర్వహించారు. వేములవాడ ఏఎస్పీ శేషాద్రి రెడ్డి ఆధ్వర్యంలో 200 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. గణేష్ ఉత్సవ ఊరేగింపులు శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని పోలీసుల సూచనల మేరకు తరలిరావాలని ఎఎస్పీ శేషాద్రిన్ రెడ్డి తెలిపారు.మున్సిపల్ శాఖ పరిధిలో రూ 11 లక్షలతో రాజన్న ఆలయ చెరువు ప్రాంగణంలో విద్యుత్ దీపాల అలంకరణ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.నిమజ్జన ప్రాంగణంలో ఆర్డీఓ రాధా బాయ్, తాసిల్దార్ విజయ్ ప్రకాష్ రావు, మున్సిపల్ కమిషనర్ అన్వేష్,మేనేజర్ సంపత్‌రెడ్డి పర్యవేక్షణలో నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించారు. నిమజ్జనం జరిగే ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంతో మున్సిపల్ సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు. వైద్యశాఖ, మత్స్యశాఖ ఫైర్ ఇంజన్ అధికారులు పర్యవేక్షణ చేస్తున్నారు. గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచారు.

# భారత స్టార్‌ను ఊరిస్తున్న కలల ట్రోఫీ..!



భారత టెన్నిస్ స్టార్ యుకీ బాంబ్రీ తన కలల ట్రోఫీకి మరింత చేరువయ్యాడు. గ్రాండ్‌స్లామ్ టైటిల్ వేటలో ప్రతిసారి తడబడే అతడు ఆద్యంతం అదరగొడుతూ సెమీఫైనల్‌కు దూసుకెళ్లాడు. యూఎస్ ఓపెన్‌లో సంచలన ఆటతో దర్జాగా సెమీస్‌లో అడుగుపెట్టాడు బాంబ్రీ. గురువారం జరిగిన పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో బాంబ్రీ - మైఖేల్ వీనస్ (న్యూజిలాండ్) ద్వయం పదకొండో సీడ్‌కు చెక్ పెట్టింది. తొలి సెట్ కోల్పోయినా అద్భుతంగా పుంజుకున్న ఈ జోడీ నికొలా మెక్టిక్ - రాజీవ్ రామ్ జంటను చిత్తు చేసింది. యూఎస్ ఓపెన్‌లో భారత డబుల్స్ ఆటగాడు యుకీ బాంబ్రీ జోడీ సంచలన విజయాలతో దూసుకుపోతోంది. హెూరాహెూరీగా జరిగిన క్వార్టర్ ఫైనల్లో బాంబ్రీ - వీనస్ ద్వయం అసమాన పోరాటం కనబరిచింది. నికొలా- రజీవ్ జంట తొలి సెట్‌ను 6-3తో కైవసం చేసుకొని షాకిచ్చింది. అయినా సరే ఒత్తిడికి లోనవ్వలేదు బాంబ్రీ జంట. రెండో సెట్‌లో టాప్‌గేర్ ఆటతో ప్రత్యర్థికి షాకిస్తూ 7-6తో సెట్ గెలుచుకుంది. నిర్ణయాత్మక మూడో సెట్‌లోనూ బాంబ్రీ - వీనస్ రెచ్చిపోయారు. పదకొండో సీడ్ జోడీని నిలువరిస్తూ 6-3తో విజయం సాధించారు. దాంతో.. తొలిసారి గ్రాండ్ స్లామ్ సెమీఫైనల్లో అడుగుపెట్టాడు బాంబ్రీ. ఫైనల్ బెర్తు కోసం జరిగే పోరు లో బ్రిట్స్ నీల్ స్కుప్‌స్కీ, జో సలిస్‌బరీ జోడీని బాంబ్రీ - వీనస్ జంట ఢీకొననుంది.

# కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై లంబాడి గిరిజన సంఘాల ఆగ్రహం

### ఆ ఎమ్మెల్యేల సస్పెన్షన్ డిమాండ్

**దోమ, (జనంసాక్షి) :** కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, సోయం బాబురావు లంబాడిలను గిరిజన జాబితా నుంచి తొలగించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయడంపై లంబాడి గిరిజన సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలో పరిగి నియోజకవర్గంలో పూలే చౌరస్తా నుంచి బస్టాండ్ వరకు లంబాడి హక్కుల పోరాట సమితి, బంజారా సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గోర్ బంజారా హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వినోద్ జాదవ్ మాట్లాడుతూ, "1931లో నిజాం ప్రభుత్వం లంబాడిలను గిరిజనులుగా గుర్తించింది. 1956లో భారత పార్లమెంట్ ఆమోదంతో ఆంధ్ర ప్రాంతంలోని లంబాడిలు గిరిజన జాబితాలో చేరారు. కానీ, తెలంగాణలో 25 ఏళ్లపాటు కాంగ్రెస్ పార్టీ లంబాడిలను గిరిజన జాబితాలో చేర్చలేదు. 1976లో ఇందిరా గాంధీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం లంబాడిలను గిరిజన జాబితాలో సక్రమ సంఖ్య 29 కింద చేర్చింది. ఇప్పుడు అదే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మమ్మల్ని జాబితా నుంచి తొలగించాలని పిటిషన్ వేయడం లంబాడి సమాజంపై దాడి," అని విమర్శించారు. ఆయన హెచ్చరిస్తూ, "తెల్లం వెంకట్రావు, సోయం బాబురావు సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను వెంటనే రద్దు చేయాలి. లేకపోతే, గోర్ బంజారా సమాజం, విద్యార్థులు, యువకులు రాజ్యాధికారమే మా అభివృద్ధి అన్న దిశగా ఉద్యమిస్తారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఒక్క తండా, పొలిమేరలోనూ అడుగుపెట్టనివ్వం. మా ఓటు మేమే వేసుకుంటాము, మా రాజ్యాన్ని మేమే ఏలుకుంటాము," అని రాష్ట్రవ్యాప్తంగా బలమైన సందేశం ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లంబాడి సమాజానికి తక్షణ సమాధానం చెప్పాలని, ఈ ఇద్దరు ఎమ్మెల్యేలపై సస్పెన్షన్ చర్యలు తీసుకోవాలని వినోద్ జాదవ్ డిమాండ్ చేశారు. అలాగే, బీఆర్ఎస్, బీజేపీలు తమ వైఖరిని స్పష్టంగా వెల్లడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్, బంజారా హక్కుల సాధన సమితి ఉపాధ్యక్షుడు వీరేందర్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు జరుపల్లా శీను నాయక్, బీహెచ్‌పీఎస్ దోమ మండల అధ్యక్షుడు చందు నాయక్, లంబాడి ఐక్య వేదిక జిల్లా కార్యదర్శి రమేష్ నాయక్, వివిధ గ్రామాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 4400 గజాల పార్కును కాపాడిన హైడ్రా

### వెనువెంటనే ఫెన్సింగ్ వేయడంతో స్థానికుల హర్షం




**హైదరాబాద్, సెప్టెంబరు 04 (జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లా, బండ్లగూడ జాగీర్‌లో 4400 గజాల పార్కు స్థలాన్ని హైడ్రా గురువారం కాపాడింది. 962, 963 సర్వే నంబర్లలో 125 ఎకరాల మేర 582 ప్లాట్లతో పీ అండ్ టీ కాలనీ పేరిట 1989లో లే ఔట్ వేశారు. ఇందులోని 1200 గజాల పార్కు ఒకటి.. 3200 గజాలతో మరో పార్కు స్థలం ఉంది. ఈ రెండింటినీ అభివృద్ధి చేయడానికి వీలు లేకుండా కబ్జా చేసిన వారు అడ్డుకుంటున్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపాలిటీ అధికారులు పార్కు చుట్టూ ప్రహరీని నిర్మించి కాపాడేందుకు ప్రయత్నించగా కబ్జాదారులు అడ్డుకున్నారు. దశాబ్దాలుగా ఈ వివాదం కొనసాగుతోంది. దీనిపై హైడ్రా ప్రజావాణికి స్థానికులు ఫిర్యాదు చేశారు. దీంతో హైడ్రా రంగంలోకి దిగి.. లే ఔట్ ఆధారంగా రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో కలిసి పూర్తి స్థాయి విచారణ చేపట్టింది. పార్కు స్థలాలుగానే నిర్ధారించుకున్న హైడ్రా అధికారులు కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారి ఆదేశాల మేరకు గురువారం కబ్జాలను తొలగించారు. వెనువెంటనే పార్కు స్థలాల చుట్టూ ఫెన్సింగ్ వేశారు. పార్కులను కాపాడినట్టు బోర్డులు కూడా పెట్టారు. దశాబ్దాల సమస్యకు హైడ్రా తెరదించిందంటూ స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్‌గారితో పాటు అధికారులకు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

# అల్ఫోర్స్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

### అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి



**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 04 (జనంసాక్షి):** ఉపాధ్యాయ వృత్తి చాలా విశిష్టమైనదని ఈ వృత్తి ద్వారానే సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి స్థానిక కరీంనగర్ లోని వివిధ అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో వేడుకగా నిర్వహించినటువంటి ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణాలలో ఏర్పాటు చేసినటువంటి శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి వారు చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సర్వేపల్లి రాధాకృష్ణన్ సంకల్పానికి మారుపేరని నిస్వార్థతకు వారు గొప్ప నిర్వచనమని చెప్పారు. తనదైన శైలిలో నిర్వాహణ కొనసాగించి దేశ ప్రజల హృదయాలలో జరిగిన చెరగని ముద్ర వేసుకున్నటువంటి మహనీయుడని గుర్తు చేశారు. వారి జయంతిని పరిష్కరించుకొని ప్రతి సంవత్సరం ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించుకోవడం ఒక గొప్ప అనుభూతినిస్తుందని, ప్రతి విద్యార్థి సర్వేపల్లి మార్గదర్శకాలను పాటిస్తూ వారు బోధించినటువంటి విషయాలను అమలు పరచడంతో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తానని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని వారు చెప్పారు. వేడుకల సందర్భంగా పలు ఉపాధ్యాయులు ప్రదర్శించినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఆలోచింపచేసాయి. ప్రధానంగా ఉపాధ్యాయులు చేసినటువంటి ఉపాధ్యాయుడా జీవితానికి మార్గదర్శకుడా నాటిక మంత్ర ముగ్ధులను చేసింది. ఈ కార్యక్రమంలో వివిధ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెస్తూ విద్యార్థుల భవిష్యత్తు లక్ష్యంగా పయనిస్తున్నటువంటి ఉపాధ్యాయులు అందరికీ ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయు లు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పార్టిలైజర్ షాప్ తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్

**మల్లాపూర్ సెప్టెంబర్ 4 (జనం సాక్షి) :** మండలంలోని ముత్యంపేట చిట్టాపూర్ సిర్పూర్ మల్లాపూర్ గ్రామాలలో ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్ స్టాక్ బోర్డు ఈ పాస్ మిషన్ పరిశీలిం చారు. జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ మాట్లాడుతూ ఎరువుల డీలర్స్ ఈపాస్ మిషన్ ద్వారానే ఎరువుల అమ్మకాలు చేయాలని తెలిపారు. యూరియా కోసం రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని తెలిపారు. మల్లాపూర్ గ్రామం లో డిజిటల్ పంట నమోదును పరిశీలించారు. ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు .అతని వెంట వ్యవసాయ అధికారి లావణ్య వ్యవసాయ విస్తరణ అధికారి. గజానంద్ వంశీ రైతులు లింబారెడ్డి ఆదిరెడ్డి కొప్పుల రవీందర్ మల్లారెడ్డి ఉన్నారు.

# దళారీల చేతిలో మోసపోవద్దు

- నేరుగా తమను సంప్రదించాలన్న హైడ్రా కమిషనర్
- ప్రజావాణిలో ఫిర్యాదు చేయాలంటూ వినతి
- మోసానికి పాల్పడిన వారిపై కేసు పెట్టిన హైడ్రా




**హైదరాబాద్, సెప్టెంబర్ 04 (జనంసాక్షి) :** ప్రజలకు ఏవైనా ఫిర్యాదులుంటే నేరుగా హైడ్రాను సంప్రదించాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఒక ప్రకటనలో కోరారు. ప్రతి సోమవారం హైడ్రా కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిలో ఫిర్యాదు చేయాలని సూచించారు. హైడ్రా అధికారులు మాకు బంధువులు, మిత్రులు, బాగా తెలుసంటూ ఎవరైనా నమ్మబలికితే వారి చేతుల్లో మోసపోవద్దని హెచ్చరించారు. ఎంతో నిబద్ధత, నిజాయితీతో హైడ్రా ఉద్యోగులంతా పని చేస్తున్నారని.. హైడ్రాకు సంబంధించి ఏవైనా ఫిర్యాదులన్నా.. సమస్యలున్నా నేరుగా తమను సంప్రదించాలని కోరారు. గతంలో కూడా హైడ్రా అధికారులమంటూ మోసాలకు పాల్పడితే వారిపై కేసులు నమోదు చేశామన్నారు. తాజాగా మరో ముఠా.. ఒకరు వార్త ప్రసారం చేయడం.. మరొకరు హైడ్రా అధికారులు తెలుసంటూ మాట్లాడుతాను అని చెప్పడం.. ఇంకొకరు డబ్బులు దండుకోవడంతో హైడ్రా కమిషనర్ మరోసారి ప్రజలను అప్రమత్తం చేశారు. మోసపోవద్దని హెచ్చరించారు.

**వెలుగులోకి వచ్చిన తాజా దందా..**

ఇటీవల హైడ్రా అధికారులతో మాట్లాడుతానంటూ.. అందరి జీవితాల్లో వెలుగులు నింపుతామని ప్రచారం చేసుకునే ఓ డిజిటల్ మీడియా రిపోర్టర్‌తో పాటు.. ఒకటి రెండు ఇంటర్వ్యూలు చేసి డిజిటల్ మీడియా ప్రతినిధిగా హడావిడి చేసే వ్యక్తి తోడై చేసిన మోసం వెలుగులోకి వచ్చింది. వీరికి ఫేక్ సర్టిఫికేట్లతో న్యాయవాదిగా చెలామణి అవుతూ ఇటీవలే హైకోర్టు బార్ కౌన్సిల్ తొలగించిన వ్యక్తి కూడా తోడయ్యాడు. నువ్వు వార్త ప్రసారం చేయు.. నువ్వు హైడ్రా అధికారులతో మాట్లాడు.. నేను డబ్బులు తీసుకు వస్తాను అని న్యాయవాది ఈ కథంతా నడిపి రూ. 50 లక్షలు వసూలు చేసినట్టు హైడ్రాకు ఫిర్యాదు వచ్చింది. వారి చేతిలో మోసపోయిన వ్యక్తినే హైడ్రాను ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో కమిషనర్ మరోసారి ప్రజలను హెచ్చరించారు. ఫిర్యాదుదారులు నేరుగా హైడ్రా ఉన్నతాధికారులను సంప్రదించాలని.. సమస్య ఉంటే ప్రజావాణిలో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఇరు పక్షాల సమక్ష్యంలోనే విచారణ చేపట్టి న్యాయబద్ధంగా హైడ్రా వ్యవహరిస్తుందని స్పష్టం చేశారు.

**కేసు బుక్ చేసిన హైడ్రా..**

తుక్కుగూడ మున్సిపాలిటీ మంఖాల్ విలేజ్‌లో వర్టెక్స్ రియల్ ఎస్టేట్ సంస్థ లేఔట్ వేసింది. అక్కడి సూరం చెరువును ఆక్రమించడంతో పాటు కొత్తకుంటలో మట్టి పోసి.. బాక్స్ డ్రైన్ నిర్మించిందనే ఫిర్యాదు హైడ్రాకు అందింది. ఈ విషయంలో హైడ్రా విచారణ చేపట్టింది. వర్టెక్స్‌పై రెండు కేసులు కూడా హైడ్రా పెట్టింది. ఇదే తరుణంలో తమ స్థలాన్ని ఆక్రమించి వర్టెక్స్ సంస్థ రోడ్డు వేసిందంటూ చైతన్య రెడ్డి హైడ్రాను ఆశ్రయించారు. రోడ్డును తొలగించాలనే ఫిర్యాదుతో ఇరు పక్షాలతో హైడ్రా విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా వెల్లడైన అంశాల మేరకు.. చైతన్య రెడ్డి ఓ వ్యక్తికి రూ. 50 లక్షలు అందజేసినట్టు తేలింది. హైడ్రా పేరు చెప్పి.. మోసాలకు పాల్పడినట్టు ఫిర్యాదులో పేర్కొంది. హైడ్రా పేరు చెప్పి డబ్బులు వసూలు చేయడాన్ని తీవ్రంగా పరిగణించింది. చైతన్య రెడ్డి ఫిర్యాదు మేరకు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టింది. పహాడీషరీఫ్ పోలీసు స్టేషన్లో హైడ్రా కేసు పెట్టింది. మోసాలకు పాల్పడితే ఎవరినీ ఉపేక్షించేది లేదని.. వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ ఈ సందర్భంగా మరోసారి హెచ్చరించారు.

**మోసం బయటపడిందిలా..!**

వర్టెక్స్ సంస్థకు సంబంధించిన ఫిర్యాదులపై ఇరు పక్షాల సమక్షంలో విచారణ చేపట్టింది హైడ్రా. నిష్పక్షపాతంగా జరుగుతున్న విచారణను చూసిన చైతన్య రెడ్డి తాను ఎలా మోసపోయానో వివరంగా హైడ్రా కమిషనర్ ముందు వాపోయింది. ఇద్దరు డిజిటల్ మీడియా ప్రతినిధులతో పాటు.. హైకోర్టు బార్ కౌన్సిల్ నుంచి తొలగించిన న్యాయవాది భాగోతం బయట పడింది. న్యాయవాది ప్రధాన పాత్రధారిగా ఇద్దరు మీడియా ప్రతినిధులు సాగించిన దందా వెలుగు చూసింది. సదరు న్యాయవాది రూ. 50 లక్షలు తీసుకోవడం.. వర్టెక్స్‌పై హైడ్రా ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని డిజిటల్ మీడియా ప్రతినిధి ప్రసారం చేయడం వెల్లడైంది. ఇదే సమయంలో హైడ్రా అధికారులు తెలుసంటూ మరో డిజిటల్ మీడియా ప్రతినిధి ఆడిన నాటకం కూడా తెలిసి వచ్చింది. ఇదే విషయమై చైతన్య రెడ్డిని, సదరు మీడియా ప్రతినిధిని ఎదురెదురుగా కూర్చోబెట్టి విచారించగా.. మోసం బయట పడింది. దీంతో ఆ ప్రతినిధి తెల్లముఖం వేయడం జరిగింది. హైడ్రా నిష్పక్షపాత విచారణను అన్ని దశల్లో చూసిన చైతన్య రెడ్డి.. తాను దళారుల చేతిలో మోసపోయానని గ్రహించి.. పూర్తి విషయాలను హైడ్రా ముందు వెల్లడించింది.

వర్టెక్స్‌నుంచి హైడ్రా అధికారులు లబ్ధి పొంది చైతన్య రెడ్డికి న్యాయం చేయడం లేదంటూ ఆరోపణలు చేస్తూ వెలుగులోకి తెద్దామని తెగ తాపత్రయం పడిన మీడియా ప్రతినిధి బండారం కూడా బయట పడింది. పై విషయాల్లో కీలక పాత్ర పోషించిన న్యాయవాది దగ్గరుండి.. సదరు మీడియా ప్రతినిధిని వర్టెక్స్‌కు తీసుకెళ్లి హైడ్రాపై లేని పోని ఆరోపణలు చేస్తూ వార్తను ప్రసారం చేసినట్టు వీడియో సాక్ష్యంగా వెల్లడైంది.

# దసరాలోపు కొత్త సీవరేజి ట్రీట్మెంట్ ప్లాంట్లు



**హైదరాబాద్, సెప్టెంబర్ 04 (జనంసాక్షి) :** దసరాలోపు కొత్త సీవరేజి ట్రీట్మెంట్ ప్లాంట్ల(ఎస్టీపీల) నిర్మాణ పనులు ప్రారంభించాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి పేర్కొన్నారు. నూతనంగా అమృత్- 2.0 పథకంలో భాగం గా నిర్మించే 39 ఎస్టీపీల నిర్మాణంపై గురువారం ఖైరతాబాద్ లోని జల మండలి ప్రధాన కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఓఆర్ఆర్ పరిధిలోని మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతాల్లో ప్రభుత్వం అమృత్- 2.0 పథకంలో భాగంగా రూ.3,849.10 కోట్ల వ్యయంతో మురుగు శుద్ధి కేంద్రాల నిర్మాణానికి పరిపాలన అనుమతి ఇచ్చింది. రెండు ప్యాకేజీ - 2 కింద నిర్మించనున్న 39 ఎస్టీపీల పురోగతిని ఆయన అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. భూవివాదాలు లేకుండా భూమి అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో ఎస్టీపీల నిర్మాణానికి ప్లాన్లను వెంటనే ఖరారు చేయాలని ఆయన ఆదేశించారు. భూవివాదాలు ఉన్న ప్రాం త స్థానిక కలెక్టర్‌లతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయమని ఎస్టేట్ ఆఫీసర్‌కు సూచించారు. భూవివాదాలు ఉన్న ప్రాంత ఎస్టీపీల నిర్మాణానికి ప్రత్యామ్నాయ ప్రాంతంలో భూమిని గుర్తించాలని ఎండీ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అలాగే స్థలాభావం వద్ద తక్కువ స్థలంలో ఎక్కు వ సామర్థ్యం నిర్మించే అవకాశాలను అవకాశాలను అధ్యయనం చేసి దానికి సంబంధించిన టెక్నాలజీని అన్వేషించాలని అధికారులను ఎండీ కోరారు.

పనులు మొదలు పెట్టిన మొదలు తుదివరకు ఎస్టీపీ ప్రాజెక్టు నిర్మాణం సంబంధించిన టైం లైన్లను నమోదు చేసి సమర్పించమని అధికారులను ఆదేశించారు. అలాగే వీలైనంత త్వరగా సాయిల్ టెస్టులను కూడా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ సుదర్శన్, సీజీఎంలు పద్మజ, సుజాత, వాస సత్య నారాయణ, ఈవో విజయ కుమారి, జీఎంలు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఐటీ కారిడార్‌లో ప్రజా రవాణా సేవల విస్తరణ

- త్వరలోనే 275 ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి
- ఐటీ సంస్థలకు అద్దెకు ఆర్టీసీ బస్సులు
- టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్
- ఐటీ సంస్థల ప్రతినిధులతో సమావేశం



**హైదరాబాద్, సెప్టెంబర్ 04 (జనంసాక్షి) :** హైదరాబాద్ ఐటీ కారిడార్ లో ప్రజా రవాణా సేవలను మరింతగా విస్తరిస్తున్నామని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ అన్నారు. ఐటీ కారిడార్ లో ప్రస్తుతం 200 ఎలక్ట్రిక్ బస్సులు సేవలందిస్తుండగా.. త్వరలోనే మరో 275 ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీజీఎస్ఆర్టీసీ), అసోసియేటేడ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా(అసోచామ్), తెలంగాణ ఫెసిలిటీ మేనేజ్ మెంట్ కౌన్సిల్(టీఎఫ్ఎంసీ) సంయుక్తంగా ఐటీ కారిడార్ లో మెరుగైన రవాణా సౌకర్యాల కల్పనపై సాఫ్ట్వేర్ కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాయి.

హైదరాబాద్ హైటెక్ సిటీలోని టెక్ మహీంద్ర క్యాంపస్‌లో సోమవారం సాయంత్రం జరిగిన ఈ సమావేశంలో టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ మాట్లాడుతూ.. ఐటీ కారిడార్‌లో సాఫ్ట్ వేర్ ఉద్యోగుల రవాణా అవసరాలకు అనుగుణంగా బస్సులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఉద్యోగులకు క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు ఐటీ కంపెనీలకు అద్దెకు బస్సులను ఇచ్చే సదుపాయాన్ని కల్పించామని వెల్లడించారు. ఎలక్ట్రిక్ బస్సులతో పాటు మెట్రో డీలక్స్ బస్సులను అద్దెకు ఇస్తున్నామని, ఐటీ సంస్థలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. ప్రైవేట్ వాహనాల వినియోగం వల్ల ఐటీ కారిడార్ ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. ప్రజా రవాణా వ్యవస్థను వినియోగించుకోవడం ఒక్కటే ట్రాఫిక్ నివారణకు ప్రత్యామ్నాయమని పేర్కొన్నారు. ప్రజా రవాణాను ఉపయోగించడం వల్ల పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని వివరించారు.

ప్రతి ఐటీ సంస్థ కూడా ప్రజా రవాణా వ్యవస్థను ప్రోత్సహించాలని, ఉద్యోగులకు ఆ దిశగా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజా రవాణా వ్యవస్థను వినియోగించుకునే ఉద్యోగులకు ప్రోత్సహకాలు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని కోరారు. ఈ సమావేశంలో ఐటీ కారిడార్ లో అందిస్తోన్న రవాణా సేవలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆర్టీసీ ఉన్నతాధికారులు వివరించారు. ఐటీ కారిడార్ లో మెరుగైన రవాణా సేవల కోసం పలు ఐటీ సంస్థల ప్రతినిధులు సలహాలు, సూచనలు ఇవ్వగా.. వాటిని పరిగణలోకి తీసుకుంటామని ఆర్టీసీ ఉన్నతాధికారులు వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోచామ్ సౌతర్న్ సెక్టార్ కో ఛైర్మన్, వర్చుసా వైస్ ప్రెసిడెంట్ కృష్ణ ఎదుల, టీఎఫ్ఎంసీ ప్రెసిడెంట్ సత్యనారాయణ మదాల, హెచ్ఆర్ హెడ్, టెక్ మహీంద్రా వినయ్ అగర్వాల్, ఆర్టీసీ ఈడీలు ముని శేఖర్, రాజశేఖర్, సిటీఎం శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# పంజాబ్ వరదల్లో 37మంది మృతి



ఛండీగఢ్, సెప్టెంబరు 4 (జనంసాక్షి) : పంజాబ్‌లో వరద బీభత్సం సృష్టించింది. భారీ వర్షాలు కురవడంతో నదులు, కాలువలు ప్రమాదస్థాయిని దాటి ప్రవహించాయి. వరదలో కొట్టుకొనిపోయి ఇప్పటివరకు 37 మంది మృతి చెందారు. పంజాబ్ పలు గ్రామాలు నీళ్లలో మునిగిపోయాయి. రహదారులన్నీ జలమయంగా మారాయి. పశువులు వరదలలో కొట్టు-కొనిపోయి వందల సంఖ్యలో చనిపోయి ఉంటాయని స్థానిక మీడియా వెల్లడించింది. పంజాబ్‌లో 37 ఏళ్ల తర్వాత భారీ వర్షపాతం నమోదైంది. 23 జిల్లాల్లో 1.75 లక్షల హెక్టార్ల పంట నష్టం జరిగింది. పంజాబ్ ప్రభుత్వం రూ.71 కోట్ల తక్షణ సాయం ప్రకటించింది. ఈ నెల 7 వరకు పంజాబ్‌లో విద్యాసంస్థలకు సెలవు ప్రకటించింది. కేంద్రం నుంచి తక్షణమే సహాయం కావాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతోంది.

# మంత్రి పెమ్మసానితో తుమ్మల భేటీ

**రఘునాథపాలెం డ్రైనేజీకి నిధులకు విజ్ఞప్తి**

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4 (జనంసాక్షి) : న్యూఢిల్లీ పర్యటనలో ఉన్న మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పెమ్మసానితో భేటీ అయ్యారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలంలోని తండాలకు డ్రైనేజ్ నిర్మాణం కోసం 110 కోట్లు- మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. డిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర గ్రామీణాభివృది శాఖ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో గురువారం భేటీ అయ్యారు. రఘునాథపాలెం మండలం తండాల్లో డ్రైనేజ్ వ్యవస్థ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశాను. నిధులు మంజూరులో చొరవ తీసుకోవాలని పెమ్మసాని ని కోరాను 110 కోట్ల రూపాయలు డ్రైనేజ్ నిర్మాణం కోసం మంజూరు చేయాలని కేంద్ర మంత్రి కి విజ్ఞప్తి చేయడం జరిగింది. దీనికి కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు. తగిన సాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

# కాల్పుల విరమణ ప్రకటించి శాంతి చర్చలు జరపాలి

- తెలంగాణ పౌర సమాజం నుంచి పూర్వ విప్లవ విద్యార్థి వేదిక సంతకాల సేకరణ
- ఈ కాపీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చేరుస్తాం : ప్రొఫెసర్ హరగోపాల్




హైదరాబాద్, సెప్టెంబర్ 4 (జనంసాక్షి) : వచ్చే మార్చ్ నాటికి నక్సలిజాన్ని నిర్మూలిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పదేపదే ప్రకటన చేస్తున్నారని, ఇలా తేదీలు ప్రకటించి ప్రభుత్వం హత్యాకాండకు పాల్పడటం భారత సమాజాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని పౌరహక్కుల నేత ప్రొఫెసర్ హరగోపాల్ ఆందోళన వ్యక్తం చేశారు. సర్కారే మూకుమ్మడిగా హింసకు పాల్పడటం వల్ల ప్రజాస్వామ్యం సంక్షోభంలో చిక్కుకుందని, రాజ్యాంగ విలువలు, ఆదర్శాలు ప్రశ్నార్థకమయ్యాయని అన్నారు. సాధారణ ప్రజల ప్రాణాలకు నష్టం జరగొద్దని మావోయిస్టులు కాల్పుల విరమణకు సిద్ధమని ప్రకటించినప్పటికీ.. కేంద్ర ప్రభుత్వం ముందుకు రాకుండా మారణహోమం సృష్టిస్తోందని చెప్పారు. తెలంగాణలో కాల్పుల విరమణ ప్రకటించి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ పూర్వ విప్లవ విద్యార్థి వేదిక ఆధ్వర్యంలో గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విప్లవ విద్యార్థులు, కవులు, రచయితలు, పాత్రికేయులు హాజరయ్యారు. సమావేశంలో ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ.. బీజేపీ కూటమి మినహా మిగతా రాజకీయ పార్టీలు కూడా మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కోరుతున్నట్లు గుర్తుచేశారు. మావోయిస్టు ఉద్యమం శాంతి భద్రతల సమస్య కాదని, అదొక సామాజిక రాజకీయ సమస్య అని వివరించారు. మావోయిస్టులు లేవదీసిన సామాజిక సమస్యలను పరిష్కరించాలేగానీ.. అణిచివేత పరిష్కారం కాదన్నారు. కాల్పుల విరమణపై గత రెండు నెలలుగా పూర్వ విప్లవ విద్యార్థి వేదిక సంతకాల సేకరణ చేపట్టిందని, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హింసలేని తెలంగాణను కోరుకుంటున్నారని తెలిపారు. ఆపరేషన్ కగార్‌ను నిర్వహిస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని, బీజేపీయేతర ఇతర రాష్ట్ర ప్రభుత్వాలను కూడా హింస జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ సంతకాల కాపీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చేరుస్తామని ప్రొఫెసర్ హరగోపాల్ తెలిపారు. ఈ సమావేశంలో సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత మెర్సి మార్గరెట్, రచయిత ఏకె ప్రభాకర్, జర్నలిస్టులు భరద్వాజ, ఎంఎం రహమాన్, విరహత్ అలీ, కవులు, రచయితలు పాల్గొన్నారు.



## యూరియా కొరతపై ఆందోళన

- మంత్రి క్యాంపు కార్యాలయం ముట్టడి

సిద్దిపేట, సెప్టెంబర్ 4 (జనంసాక్షి) : రైతులకు ఎరువుల కష్టాలు తప్పడం లేదు. ఒక్క బస్తా యూరియా కోసం రైతులు పంపిణీ కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. సరఫరాపై ప్రభుత్వం చేతులెత్తేయడంతో యూరియా కోసం క్యూలో చెప్పులు.. కుస్తీలు పడుతున్నారు. అయినా యూరియ లభించకపోవడంతో ఆందోళనలకు దిగుతున్నారు. ప్రజా ప్రతినిధులను ఎక్కడికక్కడ నిలదీస్తున్నారు. తాజాగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో యూరియా కొరత తీర్చాలని మంత్రి పొన్నం ప్రభాకర్ క్యాంపు కార్యాలయాన్ని రైతులు ముట్టడించారు. రైతులను పోలీసులు అడ్డుకున్నారు. రైతులకు మధ్య తోపులాట చోటు చేసుకుంది. క్యాంపు కార్యాలయం ముందు బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# కవిత సస్పెన్షన్ సరైనదే..

- కెసిఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నా
- హరీష్ రావుపై విమర్శలు అనుచితం: పద్మాదేవేందర్



మెదక్, సెప్టెంబర్4 (జనంసాక్షి) : ఎమ్మెల్సీ కవిత విషయంలో పార్టీ అధినేత కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు- మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీపై విమర్శలు చేసి కవిత తనకు తానే గొయ్యి తవ్వుకున్నారు అని పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. గత రెండు, మూడు రోజులుగా కవిత మాట్లాడుతున్న మాటలు చూస్తున్నాం. పార్టీ అధినేత కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. కవిత తన తీరుతో పార్టీ కి ఎంతో నష్టం చేశారు. బీఆర్ఎస్‌కు సంపద లాంటి వ్యక్తి హరీష్ రావు.. ఆయనను బలహీనపరిచేలా వ్యాఖ్యలు చేస్తే తెలంగాణకు నష్టం కాదా..? అని ఆమె ప్రశ్నించారు. కార్యకర్తగా, నేతగా, మంత్రిగా, ఎమ్మెల్యేగా అందరికీ అందుబాటులో ఉండి పనులు చేసిన వ్యక్తి హరీష్ రావు. నాడు హరీష్ రావు పనితీరును పొగిడిన వారే నేడు ఆరోపణలు చేస్తున్నారు. వారికి ఎలా మనసు ఒప్పుతుందో అర్థం కావడం లేదు. ఈ-టె-ల రాజేందర్ పార్టీ నుండి వెళ్లిపోవడంలో హరీష్ రావు పాత్ర లేదు. కాళేశ్వరం ఎత్తిపోతల మీద శాసనసభలో హరీష్ రావు కాంగ్రెస్ డొల్లతనాన్ని ఎండగట్టారు. కవిత హరీష్ రావును టార్గెట్ చేసి మాట్లాడడం విడ్డూరంగా ఉందని పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. పేగు బంధం కన్నా తనను నమ్ముకున్న కోట్లాది ప్రజలే, పార్టీ శ్రేణులు ముఖ్యమని కేసీఆర్ నిరూపించారు. పార్టీ తర్వాతే ఎవరైనా అని కేసీఆర్ సందేశం ఇచ్చారు. పార్టీ నుండి సస్పెండ్ అయినా కవిత మాటలు అర్థ రహితం.. తీవ్రంగా ఖండిస్తున్నాం. కవిత వ్యాఖ్యలను తన విజ్ఞతకు వదిలేస్తున్నాం. ఇంకోసారి హరీష్ రావు గురించి అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు. సీఎం రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లో కవిత పని చేస్తున్నారు. పార్టీ ఉంటే- ఎంత పోతే ఎంత అని కవిత మాట్లాడొచ్చా..? కవితనే కేసీఆర్‌కు మచ్చ తెచ్చిందని ప్రజలు భావించారు. కేసీఆర్ తీసుకున్న నిర్ణయం గొప్పది అని పద్మా దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. శాసనసభలో కాళేశ్వరంపై కాంగ్రెస్ డొల్లతనాన్ని హరీశ్‌రావు ఎండగట్టారని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కాళ్లను ఆయన మొక్కారంటూ కవిత ఆరోపించడం బాధ కలిగించిందని తెలిపారు. హరీశ్‌రావుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు. కవిత గతంలో రౌండ్ టేబుల్ సమావేశం పెట్టినా పార్టీ నేతలకు సమాచారం ఇవ్వలేదు. సీఎం రేవంత్‌రెడ్డి డైరెక్షన్‌లో ఆమె వెళ్తున్నారు. కేసీఆర్ కుమార్తెగా గౌరవాన్ని నిలుపుకోలేకపోయారు. కవిత తన గొయ్యి తానే తవ్వుకున్నారు' అని పద్మా దేవేందర్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

# సుప్రీంలో పిన్నెల్లి సోదరులకు ఊరట

- అరెస్ట్ చేయకుండా మధ్యంతర రక్షణ



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4 (జనంసాక్షి) : వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామి రెడ్డిలకు సుప్రీంకోర్టులో ఊరట దక్కింది. తెలుగుదేశం పార్టీ నేతల హత్య కేసులో వారిని అరెస్ట్ చేయకుండా న్యాయస్థానం మధ్యంతర రక్షణ కల్పించింది. టీడీపీ నేతలు వేంకటేశ్వరావు, కోటేశ్వరావుల హత్య కేసులో పిన్నెల్లి సోదరులకు ముందస్తు బెయిల్‌ను ఏపీ హైకోర్టు నిరాకరించింది. ఏపీ హైకోర్టు తీర్పును సుప్రీంలో సవాలు చేశారు పిన్నెల్లి సోదరులు. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాల నేతృత్వంలోని ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వానికి, ప్రతివాదులకు నోటీసులు జారీచేసింది సుప్రీం ధర్మాసనం. తదుపరి విచారణను మూడు వారాలకు న్యాయస్థానం వాయిదా వేసింది. అంతవరకూ వారిని అరెస్ట్ చేయొద్దంటూ సుప్రీంకోర్టు మధ్యంతర రక్షణ కల్పించింది.

## వేసవి సెలవుల్లో టీచర్లకు శిక్షణ

హైదరాబాద్, సెప్టెంబరు4 (జనంసాక్షి) : నాణ్యమైన బోధనకు వీలుగా రాష్ట్రవ్యాప్తంగా 1,13,942 ఉపాధ్యాయులు, 5,605 రిసోర్స్ పర్సన్లకు వేసవి సెలవుల్లో శిక్షణ తరగతులను ప్రభుత్వం నిర్వహించింది. ఉపాధ్యాయుల నియామకం... హేతుబద్ధమైన బదిలీల విధానంతో ఈ ఏడాది 41 నూతన పాఠశాలలను ప్రారంభించింది. ఈ పాఠశాలల్లో 1565 మంది విద్యార్థులు చేరారు. ఉపాధ్యాయుల నియామకానికి సంబంధించిన డిఎస్‌సి రాయాలంటే తొలుత ఉపాధ్యాయ అర్హత పరీక్షలో అర్హత సాధించాల్సి ఉంటుంది. ఉమ్మడి రాష్ట్రంలో 2011 నుంచి 2014 వరకు నాలుగుసార్లు టెట్ నిర్వహించగా, గత బిఆర్ఎస్ ప్రభత్వ పదేళ్ల కాలంలో కేవలం నాలుగు సార్లు మాత్రమే టెట్ నిర్వహించింది. 2018 నుంచి 2021వరకు వరుసగా నాలుగేళ్లు టెట్‌ను గత ప్రభుత్వం నిర్వహించలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తర్వాత డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదలైంది. ఆ సమయంలో టెట్ విషయంలో గత ప్రభుత్వ నిర్లక్ష్యం ముఖ్యమంత్రి దృష్టికి వెళ్లడంతో వెంటనే టెట్ నిర్వహించాలని ఆదేశించారు. 2024 మే, జూన్ నెలల్లో టెట్ నిర్వహించగా రెండు పేపర్లకు కలిపి 2,36,487 మంది రాశారు. 2024 డిసెంబరు, 2025 జూన్ నెలలోనూ టెట్ ను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించింది. ఇది ఉపాధ్యాయ బోధన విద్య పూర్తి చేసిన వారికి ఎంతో ఊరట కలిగించింది.

# గణేశ నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు

- 6న ఉదయమే ఖైరతాబాద్ గణేశుడి తరలింపు
- అమిత్‌షా పర్యటన రద్దు



హైదరాబాద్, సెప్టెంబర్4 (జనంసాక్షి) : గణేశ్ మహానిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. తొలుత ఖైరతాబాద్ వినాయకుడిని ఉదయమే ట్రాలీ ఎక్కించి సాగనంపుతారు. శనివారం దర్శనాలకు అనుమతి లేదు. శనివారం జరిగే మహానిమజ్జనం ప్రశాంతంగా, ఇబ్బందులు లేకుండా జరిగేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఇప్పటికే తెలిపారు. నిమజ్జన శోభాయాత్ర జరిగే మార్గాన్ని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబు, హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌లతో కలిసి బుధవారం వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అంతకుముందు బాలాపూర్ గణనాథుడిని వారు దర్శించుకున్నారు. బాలాపూర్ నుంచి మొదలయ్యే శోభాయాత్ర చార్మినార్ సర్కిల్, మొజంజాహి మార్కెట్, తెలుగు తల్లి వంతెన మీదుగా ప్రధాన నిమజ్జన కేంద్రమైన హుస్సేన్ సాగర్‌కు చేరుకోనుంది. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిస్థితులు చేయాల్సిన ఏర్పాట్లు-, పారిశుధ్య నిర్వహణ, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ మళ్లింపు, భద్రతా చర్యలపై అధికారులు చర్చించారు. నిమజ్జన పర్వం ప్రశాంతంగా జరిగేలా భారీ స్థాయిలో భద్రతా ఏర్పాట్లు- చేస్తున్నామని సీవీ ఆనంద్ తెలిపారు. 30 వేల మంది పోలీసులు బందోబస్తులో ఉంటారని పేర్కొన్నారు. కాగా, సెప్టెంబరు 2వ తేదీ వరకు గ్రేటర్ పరిధిలో 1,21,905 విగ్రహాల నిమజ్జనం జరిగిందని బుధవారం విడుదల చేసిన ప్రకటనలో జీహెచ్ఎంసీ పేర్కొంది. అత్యధికంగా కూకట్‌పల్లి జోన్‌లో 41 వేలకుపైగా, శేరిలింగంపల్లిలో 21 వేలకుపైగా విగ్రహాల నిమజ్జనం జరిగింది. అత్యల్పంగా చార్మినార్‌లో 6,254 విగ్రహాలు గంగ ఒడికి చేరాయి. మహా నిమజ్జనం నేపథ్యంలో రవాణా శాఖ వాహనాలను అందుబాటులోకి తీసుకు వచ్చింది. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సిఫారసు మేరకు స్థానిక రవాణా శాఖ కార్యాలయాల్లో నిర్వాహకులకు వాహనాలు సమకూరుస్తారు. నేరుగా ఆర్‌టీఏ అధికారులకు దరఖాస్తు చేసుకున్నా అందుబాటులో ఉన్న వాహనాలను పంపుతామని ఓ అధికారి తెలిపారు. ఇప్పటి వరకు 1500లకుపైగా అభ్యర్థనలు వచ్చాయని తెలిపారు. భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో బుధవారం రాత్రి ప్రభుత్వ శాఖల అధికారులతో సీపీలు సమీక్ష నిర్వహించారు. సమావేశంలో భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ రావినూతల శశిధర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం సామూహిక వినాయక నిమజ్జనోత్సవానికి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రానున్నారని తెలిపారు. రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు మాట్లాడుతూ గతేడాది 13,250 విగ్రహాల నిమజ్జనం జరగగా ఈ సంవత్సరం ఇప్పటికే 11,700 జరిగాయని తెలిపారు. సామూహిక వినాయక నిమజ్జనోత్సవాన్ని శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి సూచించారు.

**అమిత్ షా పర్యటన రద్దు**

కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా హైదరాబాద్ పర్యటన రద్దు అయ్యింది. ఇప్పటికే అమిత్ షా హైదరాబాద్ టూర్ షెడ్యూల్ ఫిక్స్ కాగా చివర్లో పర్యటన క్యాన్సిల్ అయ్యింది. ఉప రాష్ట్రపతి ఎన్నిక, ఎంపీలతో భేటీ- కారణంగా అమిత్ షా హైదరాబాద్ టూర్ క్యాన్సిల్ చేసుకున్నట్లు- సమాచారం. షెడ్యూల్ ప్రకారం 6న ఖైరతాబాద్ బడా గణపతి శోభాయాత్రలో అమిత్ షా పాల్గొనాల్సి ఉంది. అమిత్ షా రాక నేపథ్యంలో ఇప్పటికే పోలీసులు, అధికారులు, బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు- కూడా చేశారు. కానీ, సెప్టెంబర్ 9న జరగనున్న రాష్ట్రపతి ఎన్నిక సన్నాహాలు, ఎంపీలతో భేటీ- కారణంగా అమిత్ షా హైదరాబాద్ పర్యటనను రద్దు చేసుకున్నట్లు తెలుస్తోంది. అయితే, అమిత్ షా పర్యటన రద్దు వెనక కారణం ఇదేనా లేక మరేదైనా ఉందా తెలియాల్సి ఉంది.

# సుగాలి ప్రీతి కేసు సిబిఐకి అప్పగింత

- కేబినేట్‌లో వెల్లడించిన సిఎం చంద్రబాబు



అమరావతి, సెప్టెంబరు 4 (జనంసాక్షి) : సుగాలి ప్రీతి కేసును సీబీఐకి అప్పగించామని కేబినేట్‌లో సిఎం చంద్రబాబు నాయుడు మంత్రులకు తెలిపారు. సుగాలి ప్రీతి కుటుంబానికి అండగా ఉన్నందుకు తనను టార్గెట్ చేస్తున్నారన్నారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. స్వార్థ రాజకీయాల కోసం చేసే విషప్రచారాన్ని ధీటుగా తిప్పికొడదామని పవన్ అన్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే.. యూరియాపై జరుగుతున్న దుష్ప్రచారంపైనా కేబినెట్‌లో మంత్రులతో చర్చించారు సీఎం చంద్రబాబు నాయుడు . ఎరువులకు ఇబ్బంది లేకున్నా.. వైసీపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సరైన సమయంలో వైసీపీ నేతల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టలేదని సీఎం చంద్రబాబు.. మంత్రలపై అసహనం వ్యక్తం చేశారు. ఇకనుంచి ఇలాంటి దుష్ప్రచారాలపై అప్రమత్తంగా ఉండాలని ఆయన మంత్రులను హెచ్చరించారు. సోషల్ మీడియా పోస్టులకు ఆధార్ అకౌంటబిలిటీ ఉండేలా చట్టం ఉండాలనే అంశంపై సీఎం చంద్రబాబు నాయుడు చర్చించారు.

# మరోమారు పెరిగిన బంగారం ధరలు

హైదరాబాద్, సెప్టెంబర్ 4 (జనంసాక్షి) : దేశీయంగా బంగారం ధర ఆల్‌టైమ్ గరిష్టానికి చేరింది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో బంగారానికి డిమాండ్ పెరుగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి క్షీణిస్తుండడం కూడా బంగారం పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ రోజు (సెప్టెంబర్ 4) 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1, 06, 980కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 98, 060కి చేరింది. ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు- 10 గ్రాములకు రూ. 1, 07, 130కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 98, 210కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 06, 980కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు- రూ. 98, 060కి చేరింది. వెండి ధరలు నిన్నటితో పోల్చుకుంటే వంద రూపాయల మేర పెరిగాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లు స్వల్పంగా అటుఇటుగా ఉన్నాయి.

# ప్రయివేటీకరణపై ఆందోళనలు సరికాదు

- విశాఖ ఉక్కు ప్లాంట్‌ను లాభాల బాట పట్టిస్తాం
- కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ



ఏలూరు, సెప్టెంబరు 4 (జనంసాక్షి) : విశాఖ స్టీల్ ప్లాంట్‌ను నష్టాల బారి నుంచి లాభాల బాట పట్టించేందుకు కొన్ని కఠిన నిర్ణయాలు అమలు చేస్తున్నామని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ తెలిపారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంటూ అనవసర ఆందోళనకు దిగడం సరికాదన్నారు. అలా అయితే నిధులు ఇచ్చి ఎందుకు కాపాడుతామని ప్రశ్నించారు. ప్రైవేటీకరణ చేస్తారంటూ పార్టీల నాయకులు అర్థంలేని ఆరోపణలు మానుకోవాలన్నారు. కేంద్రం రూ.11,500 కోట్లు- ఇచ్చింది నష్టాల్లో ఉన్న ప్లాంట్‌ను కాపాడేందుకే. స్టీల్ ప్లాంట్ భవిష్యత్ ప్రయోజనాలు కాపాడేందుకు ప్రభుత్వం తీసుకునే చర్యలకు అందరూ సహకరించాలి. ఉక్కు పరిశ్రమ భవిష్యత్తుకు ఎలాంటి ఢోకా లేదు. కార్మికులు, ట్రేడ్ యూనియన్ నాయకుల సహకారంతో ప్లాంట్‌ను లాభాల బాట పట్టిస్తాం అని అన్నారు. పరిశ్రమ ప్రయోజనాల కోసం కొన్ని కఠిన నిర్ణయాలు తప్పవు. జీఎస్టీ తగ్గిస్తూ తీసుకున్న సాహసోపేత నిర్ణయంతో విప్లవాత్మక మార్పులు వస్తాయి. సాధారణ ప్రజల జీవన స్థితిగతుల్లో సమూల మార్పులు రానున్నాయి. రెండు స్లాబ్‌లతో రానున్న రోజుల్లో మరింత వెసులుబాటు కలగనుంది. నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గంలో రైల్వేలు, జాతీయరహదారులపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు.

## ఎసిబి వలలో మహిళా అధికారి

**20వేలు లంచం తీసుకుంటుండగా పట్టివేత**



నల్లగొండ, సెప్టెంబరు 4 (జనంసాక్షి) : రూ.20 వేలు లంచం తీసుకుంటూ నల్గొండ జిల్లా మత్స్యశాఖ అధికారి చరితారెడ్డి అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కారు. ఫిషరీస్ కో-ఆపరేటివ్ సొసైటీలో నూతన సభ్యులను చేర్చుకునేందుకు వీలుగా అనుమతిచ్చేందుకు ఆమె లంచం డిమాండ్ చేశారు. ఈ క్రమంలో లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా చిక్కారు. నగదును రికవరీ చేసుకున్న పోలీసులు, ఆమెపై కేసు నమోదు చేశారు. హైదరాబాద్ వనస్థలిపురంలోని ఆమె నివాసంలో కూడా సోదాలు చేపట్టారు. శుక్రవారం నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరుపర్చనున్నారు. అయితే వేలకు వేలు జీతాలు తీసుకుంటున్నా అడ్డదారుల్లో లంచాలు తీసుకుంటున్న అవినీతి అధికారుల భరతం పడుతున్నారు. ఈ క్రమంలోనే ఏసీబీ అధికారులకు మరో అవినీతి అధికారి చిక్కారు. పనికోసం వచ్చిన ఓ వ్యక్తి నుంచి లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు ఏసీబీ అధికారులు. నల్లగొండ కలెక్టర్ కార్యాలయంలో లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు జిల్లా మత్స్య శాఖ అధికారి. ఫిషరీస్ కో ఆపరేటివ్ సొసైటీలో కొత్త సభ్యుల పేర్ల నమోదుకు అవకాశం కల్పించడం కోసం ఓ వ్యక్తి దగ్గర లంచం డిమాండ్ చేశారు చరిత రెడ్డి. ఈ క్రమంలో గురువారం బాధితుడి నుంచి రూ.20 వేలు లంచం తీసుకుంటుండగా చరిత రెడ్డిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం ఆమెను అదుపులోకి తీసుకుని విచారించారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370